
www.andhrajyothy.com vizianagaram
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 విజయనగరం
ఆదివారం 6 ఆగస్టు 2017



చెల్లెళ్లకు అన్నీ తానై..

కాయకష్టం చేసి చదివిస్తున్న మల్లీశ్వరి

ఇంటికి పెద్ద దిక్కుగా మారిన వైనం



చెల్లెళ్లను పాఠశాలకు తీసుకెళ్తున్న మల్లీశ్వరి

ఆటపాటలతో కేరింతలు కొట్టాల్సిన ఆమె చిరు ప్రాయంలోనే బండెడు బరువు, బాధ్యతలను మోస్తోంది. అమ్మానాన్నల మరణంతో వీధిన పడిన కుటుంబాన్ని తాను పెంచి పోషిస్తోంది. ఉన్నత ఆశయంతో అప్పటివరకు చదువుకున్న ఆమె చెల్లెళ్ల కోసం చదువును విడిచిపెట్టేసింది. తాను సాధించదలిచిన విజయాలను చెల్లెళ్ల ద్వారా సాకారం చేసుకోవాలని, తల్లిదండ్రుల కోరికను వారి ద్వారా నెరవేర్చాలని సంకల్పం చేబూనింది. అమ్మానాన్నలు లేరన్న బాధను దిగమింగుతూ చెల్లెళ్లకు అన్నీతానై సాకుతోంది. వారితో పాటు నాన్నమ్మ, తాతయ్యను కూడా తానే పెంచుతోంది. ఉదయం లేచింది మొదలు వంట చేసి చెల్లెళ్లను పాఠశాలకు పంపి తాను కాయకష్టం చేస్తోంది. ఇదీ గజపతినగరం మండలం గంగ చోళ్లపెంటకు చెందిన మల్లీశ్వరి ఆదర్శ పయనం. కూలి పనులు చేస్తూ చెల్లెళ్లు లక్ష్మీ, మంగలను చదివిస్తోంది.

సిస్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం మధ్యపేజీల్లో

విజయనగరం(ఆంధ్రజ్యోతి)

విద్యుత్‌కే షాక్!

- **కరెంట్ షాక్‌కు గురైనా చాకచక్యంతో వ్యవహరించిన యువకుడు**
- **తనంతటతానుగా ప్రమాదం నుంచి బయటకు**
- **నివ్వెరపోయిన ప్రజలు**

(సాలూరు)

పట్టణ ప్రధాన రహదారిలోని చినబజార్ జంక్షన్ వద్ద విద్యుత్ వైర్ల మార్పిడి పనులు జరుగుతున్నాయి. శనివారం యథావిధిగా కాంట్రాక్టు సిబ్బంది పనులు ప్రారంభించారు. సమీప ప్రాంతంలో ఎవరూ ఇన్‌వర్టర్లు, జనరేటర్లు ఆన్‌చేయవద్దని ముందుగా సమాచారం ఇచ్చారు. పనులు- మిగతా 14లో



విద్యుత్ స్తంభంపై యువకుడు

అది ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం. ఓ యువకుడు కరెంటు వైర్లను సరిచేస్తూ ఉన్నఫళంగా వణుకుతూ ఉన్నాడు. కాపాడాలంటూ హాహా కారాలూ చేస్తున్నాడు. అటుగా వెళ్తున్న జనం ఈ దృశ్యాన్ని చూసినా ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందుతున్నారు. ఇంతలో ఆ యువకుడే చాకచక్యంగా ఆలోచించాడు. విద్యుత్ ఏ వైరు నుంచి సరఫరా అవుతోందో గుర్తించి వెంటనే ఆ వైరును కట్ చేశాడు. ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటనను గమనిస్తున్న చుట్టుపక్కల వారు నివ్వెరపోయారు. అతని సమయస్ఫూర్తిని అభినందించారు. సాలూరు ప్రధాన రహదారిలోని చిన్నబజార్ జంక్షన్ వద్ద ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. సహజంగా విద్యుత్ అందరికీ షాక్ కొడుతుంది. ఈ సంఘటనలో యువకుడే విద్యుత్‌కు షాక్ ఇచ్చాడు.



యువకుని కిందకు దించుతూ..

స్నేహమేవ జయతే..

ఉరుకుల పరుగుల జీవితంలో పనిచేసే చోట ఒకరిద్దరి సాన్నిహిత్యానికే పరిమితమవుతున్న వారు కొందరైతే.. స్నేహమే జీవితమని, స్నేహమే శాశ్వతమనే సత్యాన్ని ఎరిగి ప్రతి ఒక్కరితో కలివిడిగా వ్యవహరిస్తూ జీవనయానాన్ని ఆనందమయం చేసుకుంటున్నారు మరికొందరు. నలుగురి ఉన్నతికి మార్గం చూపుతూ.. ఎల్లవేళలా నేనున్నాననే భరోసా ఇస్తూ జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటున్నవారూ ఉన్నారు. అనుసరించే మార్గం ఏదైనా అన్నింటా కనిపించే మధురానుబంధం స్నేహమే. అటువంటి ఆత్మీయ బంధం గురించి స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఒక్కసారి చదువుకుందాం.

మధ్య పేజీల్లో



ఉడాకు ఝలక్!



విజయనగరంలో మాన్సాస్ స్థలం అమ్మకం కోసం పెట్టిన బోర్డు

- **'మాన్సాస్' భూముల విక్రయాన్ని అడ్డుకున్న అశోక్**
- **అక్రమాలను గుర్తించి వేలం రద్దుకు ఆదేశం**
- **231 ఎకరాలకు పైగా అమ్మకానికి ప్రయత్నించిన వైనం**

(విజయనగరనం-ఆంధ్రజ్యోతి)

విశాఖ-విజయనగరం జిల్లాల్లో విస్తరించి ఉన్న మాన్సాస్ ట్రస్టు భూముల అమ్మకాల్లో భారీగా అక్రమాలు జరిగినట్లు తెలుసుకున్న కేంద్ర మంత్రి అశోక్ ఉడాకు ఝలక్ ఇచ్చారు. భూముల వేలాన్ని రద్దు చేయించారు. వాస్తవానికి ఉడా అధికారులు, విశాఖ నగరంలో ఒక కీలక నేతతో కుమ్మక్కై ఆ నేత అనుచరులకు భూములు దక్కేలా పథకం ప్రకారం వ్యవహారాన్ని నడిపించినట్లు సమాచారం. ఉడా వారికి తక్కువ ధరకే భూములు కట్టబెట్టడానికి ప్రయత్నించినట్టు తెలుస్తోంది. దీనిని గుర్తించిన ప్రస్తుత మాన్సాస్ చైర్మన్, కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు వేలం ప్రకటనలను రద్దు చేయించారు. భూముల వేలం వ్యవహారంలో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఎకరా రూ.4 కోట్లు విలువ చేసే - మిగతా 14లో

కరువు మండలాలకు ప్రోత్సాహం!

10లో

- **పెట్టుబడి రాయితీ ప్రకటించిన ప్రభుత్వం**
- **జిల్లాకు రూ.3.26 కోట్లు విడుదల**

మొబైల్‌ఫోన్‌తో మంటకలుస్తున్న... మానవ సంబంధాలు

ADVT. SPECIAL

బంధాలకు.. సెల్ చీటీ

- మొబైల్ ఫోన్లలో నిమగ్నం
- పక్కనే ఉన్నా పట్టించుకోని వైనం
- అనుబంధాలకు బీటలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న మేధావులు

(విజయనగరం టౌన్)

ఒకప్పుడు ఖాళీ సమయాల్లో బంధువులు ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకుని వారితో మనసారా మాట్లాడి వచ్చేవారు. అలాగే అవతలి వారు కూడా వీరి ఇంటికి వచ్చి కొంత సమయం గడిపేవారు. ఈ ప్రక్రియ క్రమేపీ కనుమరుగువుతోంది. స్మార్ట్‌ఫోన్‌లు వచ్చిన తర్వాత ఈ ధోరణి విపరీత పోకడలకు పోయింది. రానున్న రోజుల్లో ఈ ప్రభావం మరింతగా ఉంటుందనే అభిప్రాయం మేధావుల నుంచి కూడా వినిపిస్తోంది.



మారుతున్న కాలానికి అణుగుణంగా సెల్‌ఫోన్ టెక్నాలజీలోనూ అనుహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి.. ఇంట్లో నుంచి కదలకుండానే.. పనులన్నీ సెల్‌ఫోన్‌తోనే చేసుకునే అవకాశం కలిగింది. సినిమా టిక్కెట్లు, కరెంటు బిల్లు, ఫోన్ బిల్లు, ఇలా ప్రతిదీ సెల్‌ఫోన్ సహాయంతో చెల్లించుకునే సదుపాయం కలుగుతుంది. ఈ టెక్నాలజీపరంగా వచ్చిన మార్పుతో సమయం, డబ్బు ఆదా అవుతుంది. అదే సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకూ స్మార్ట్‌సెల్‌ఫోన్‌తో గడపడడం, వాట్సాఫ్, ఫేస్‌బుక్‌లకు హత్తుకుపోవడంతో మరే ప్రపంచం లేనట్టుగా వ్యవహారించడం, బంధాలు, బంధుత్వాలను దూరం చేసుకోవడం ఈ టెక్నాలజీని దుర్వినియోగం చేసుకోవడమే అవుతుంది. ప్రపంచంలో జరిగే వింతలు, విడ్డూరాలు నేడు క్షణాల్లో సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. జ్ఞానం, విజానం పెంపొందితే ఫర్వాలేదు కాని వాటిని అస్వాదిస్తే యువత పెడర్థం తీసి పక్కదోవ పట్టే అవకాశం లేకపోలేదు. దీంతో మనిషి మానసిక పరిస్థితిలో మార్పు వచ్చి మానవ సంబంధాల్లో కూడా పెను మార్పులొస్తున్నాయి. జల్సాలు, ఖర్చులు పెరిగి తలకు మించిన భారంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ఇదే నిస్సహాయుడిని చేసి అనర్థాలకు దారితీసే పరిస్థితి కన్పిస్తోంది. మంచిని అస్వాదించడం గొప్ప

టెక్నాలజీని మంచి పనులకు వినియోగిస్తే ఏ సమస్యా ఉండదు. టెక్నాలజీ మనిషి జీవితాన్ని సన్మార్గంలో నడిపించేలా ఉండాలే కాని కాలం వృథా చేసుకుని జీవితం మొత్తాన్ని టెక్నాలజీకి ముడిపెట్టడం సరికాదు.. అనవసరమైన వెబ్‌సైట్లు తెరచి యువత పెడతోవ పడుతున్నారు. ఈ విధంగా టెక్నాలజీని మంచి కోసం వినియోగిస్తే ప్రయోజనం కలగనుంది.. ఇదే టెక్నాలజీని చెడుకు ఉపయోగిస్తే.. జీవతమే నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదీ టెక్నాలజీ కథ

ఉపాధి వేతనదారులకు ఆధార్,బ్యాంకు ఖాతా తప్పనిసరి

విజయనగరం (ఆంధ్రజ్యోతి): జాతీయా ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పనిచేస్తున్న వేతనదారులు తప్పనిసరిగా ఆధార్, బ్యాంకు ఖాతాలు ఉండాలని జిల్లా లీడ్ మేనజర్ టి.గురవయ్య తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు ఈ నెల ఒకటి నుంచి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ క్యాంపుల్లో గ్రామీణా ప్రాంతాల్లోనిని ఉపాధి వేతనదారులు తమ ఆధార్ నెంబర్లు, బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. దీంతో వేతనాలు కూడా నేరుగా బ్యాంకు ఖాతాలోనే చెల్లించబడతాయని చెప్పారు. ఈ క్యాంపులో అధార్ లేనివారికి ఆధార్ నెంబరు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. దీంతో పాటు బ్యాంకు ఖాతాలు లేనివారికి ఖాతాలు కూడా ప్రారంభిస్తామని చెప్పారు. ఖాతాలో జమ చేసిన డబ్బుల వివరాలు తమ సెల్‌ఫోన్‌కు మెసైజ్ ద్వారా వస్తుందన్నారు.

మోడల్ స్కూల్‌లో కంప్యూటర్లు మాయం

● తాళాలు వేసిన గదినుంచి మూడు చోరీ
● గతంలో వంట సామగ్రి..

మరుపల్లి (గజపతినగరం రూరల్): మండలంలోని మరుపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్లో శనివారం మధ్యాహ్నం మూడు కంప్యూటర్లు మాయమైన సంఘటన వెలుగుచూసింది. గదులకు తాళాలు వేసి ఉండగా కంప్యూటర్లు పోవడం విశేషం. ఉపాధ్యాయ సిబ్బంది అందించిన వివరాలిలా ఉన్నాయి. స్కూలుకు మే 4న 42 కంప్యూటర్లు మంజూరయ్యారు. వీటిలో 29 ఒకేషనల్ ఉపాధ్యాయురాలు టి. సునీత ఆధీనంలో ఉంచారు. మిగిలిన 13 కంప్యూటర్లు స్కూలు ప్రత్యేక అధికారిని ఎం. ప్రసన్నలక్ష్మివద్ద భద్రపరిచారు. కంప్యూటర్లు ఉన్న గదుల తాళాలు వారి ఇద్దరి వద్దే ఉన్నాయి. శనివారం ఒకేషనల్ ఉపాధ్యాయురాలు శ్రీకాకుళం బదిలీకావడంతో తన వద్ద ఉన్న కంప్యూటర్లను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వై.అప్పనలాయుడును తీసుకువోవాలని కోరారు. ఆయన ప్రత్యేక అధికారినికే వాటిని అప్పగించాలని ఆయన సూచించారు. ప్రత్యేక అధికారి విధులకు రాలేదు. ఆమె తన ఆధీనంలో ఉన్న కంప్యూటర్ల గదికి తాళం వేసి వెళ్లి పోయారు. శనివారం మధ్యాహ్నం తొమ్మిదో తరగతి విద్యార్థులు యు. వినేష్, సుమంత్ తమ తరగతుల గదిలోఉన్న చెత్తను బుట్టలో వేయడానికి వెళ్లగా అందులో ఒక కంప్యూటర్‌తోపాటు ఖాళీ బ్యాగులుఉండటం గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు తెలిపారు. దీంతో వారు ఒకేషనల్ ఉపాధ్యాయురాలు టి. సునీతకు సమాచారమందజేశారు. ఆమె స్కూలుకు వచ్చి తమ గదిలో మూడు కంప్యూట ర్లు కనిపిచంలేదని గుర్తించారు. ప్రత్యేక అధికారిని అడిగితే, ఆమె తనకు సంబంధంలేదని సమాధానం వచ్చింది. దీంతో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.


చెత్తబుట్టలో లభ్యమైన కంప్యూటర్ , బ్యాగ్‌లను చూపుతున్న ఉపాధ్యాయురాలు సునీత

ప్రత్యేక అధికారి తీరుపై ఉపాధ్యాయుల ధ్వజం

స్కూలు ప్రత్యేక అధికారి తీరుపై ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆమె విధులకు రానప్పుడు తనకు బాధ్యతలు అప్పగించాల్సి ఉందని, కానీ, ఆమె ఆపని చేయడంలేదని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అప్పలనాయుడు ఆరోపిస్తున్నారు. స్కూలులో గతంలో రూ.40వేల విలువైన వంట సామగ్రి మాయమైంది. వాచ్‌మన్, అటెండర్లు ఉన్నా, చోరీలు ఎలా జరుగుతున్నాయోనని ఉపాధ్యాయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పదో తరగతి మార్కులిస్టులు చోరీకి గురయ్యాయంటూ ప్రిన్సిపాల్ తమపై నింద మోపారన్నారు. దీంతో తాము పో లీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామనడంతో మరుసటి రోజు స్కూలులోనే మార్కుల లిస్టు ఉన్నట్లు ఆమె తెలిపారని ఉపాధ్యాయులు అంటు న్నారు. తమను మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూలుకు సంబంధించి అన్ని ప్రత్యేక అధికారిని ఆధీనంలోనే అన్నీ ఉంటాయని తెలిపారు. అయినా ఆమె తమపై నిందలు వేయడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. ఇదే విధానం కొనసాగితే, తాముఉద్యోగాలు చేయలేమని నిరసనవ్యక్తం చేస్తున్నారు.

సెలవులో ఉన్నా..

- ఎం. ప్రసన్నలక్ష్మి, పాఠశాల ప్రత్యేక అధికారి

ఆరోగ్యం బాగోలేక 2వతేదీనుంచి సెలవులో ఉన్నాను. ఈ విషయం డీఈవోకు సమాచారమిచ్చాను. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వై. అప్పారావుకు మెసెజ్ పెట్టాను. కంప్యూటర్లు ఎలా చోరీకి గురయ్యాయో తెలియదు.

భార్యను చంపిన కేసులో యావజ్జీవం

పార్వతీపురం టౌన్: మద్యం మత్తులో కిరోసిన్ పోసి భార్యను చంపిన భర్తకు స్థానిక కోర్టులో యావజ్జీవ కారాగార శిక్ష పడింది. స్థానిక ఏఎస్‌ఐ ఎస్.షణ్ముఖరావు అందించిన వివరాలివి.. పట్టణంలోని కోసూరువారివీధికి చెందిన సాలీల శివతో పార్వతికి 2002లో వివాహమైంది. 13 ఏళ్ల వీరి వైవాహిక జీవితంలో నిత్యం మద్యం మత్తులో వచ్చి భార్యను చిత్రహింసలకు గురిచేయడం శివకు నిత్యకృత్యంగా మారింది. ఈక్రమంలో 2015 మార్చి 29న మద్యం తాగి వచ్చిన శివ పార్వతిపై కిరోసిన్ పోసి నిప్పు అంటించాడు. ఆమె తీవ్రంగా గాయాలు కావడంతో స్థానిక ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. పార్వతి చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో శివపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు. స్థానిక కోర్టులో న్యాయ విచారణ జరిగింది. శనివారం స్థానిక కోర్టులో రెండవ అదనపు జిల్లా జడ్జి హెచ్ చంద్రశేఖర్ వాదోపవాదాలు విన్న తర్వాత శివకుయావజ్జీవకారాగారంతోపాటు రూ. 2 వేలు జరిమానా విధించినట్లు తీర్పునిచ్చినట్లు ఏఎస్‌ఐ చెప్పారు. పోలీసుశాఖ తరపున లాయర్ రఘురామ్ వాదించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి పంచాయతీ సీతంపేటకు చెందిన అడారి కృష్ణకు సంబంధించిన నాలుగున్నర గ్రాముల బంగారాన్ని అపహరించిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్టు ఎస్‌ఐ నీలకంఠం తెలిపారు. గతనెలలో అడారి కృష్ణ బంగారు ఆభరణాన్ని వెనుక జేబు పర్సులో పెట్టుకున్నాడు. గమనించి విశాఖకు చెందిన ఇంటి గోపి తస్కరించాడు. కేసు నమోదైంది. గోపీనుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయనను కోర్టులో హాజరు పర్చగా 14 రోజులపాటు జ్యుడిషియల్ కస్టడీలో ఉంచాలసిందిగా మెజిస్ట్రేట్ ఆదేశించారు.

తల్లి మందలించిందని...

● తాడేపల్లిగూడెం నుంచి వచ్చేసిన బాలుడు
● తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగింత

దాసన్నపేట : తల్లి మందలించిందని ఇంటినుంచి పారిపోయి వచ్చిన బాలుడిని శనివారం తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ జి.కె.దుర్గ తెలిపారు. విజయనగరం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలో శుక్రవారం రాత్రి 10.30 గంటలకు 13 ఏళ్ల బాలుడు రోడ్డుపై తిరుగుతుండటంతో వన్‌టౌన్ హెచ్‌సీ భాస్కరరావు గుర్తించి తమకు సమాచారం అందించినట్లు చెప్పారు. సిబ్బంది వెంటనే వెళ్లి బాలుడిని తమ కార్యాలయానికి తీసుకు వచ్చి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. బాలుడు తనది పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని పల్లీలవీధి అని చెప్పాడన్నారు. తన పేరు పేరు శ్యామ్ అని, తండ్రి రాజు (లేట్), తల్లి జానకి అని వివరాలందించినట్లు పేర్కొన్నారు. దీంతో శ్యామ్ తల్లికి, బంధువులకు సమాచారం ఇచ్చామన్నారు. తల్లి మందలించిందని ఇంటి నుంచి రైలు బండి ఎక్కి విజయనగరం వచ్చేశానని చెప్పాడని తెలిపారు. శనివారం ఉదయం బాబు తల్లి , బంధువులు రావడంతో సీడబ్ల్యూసీ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు జి. హైమవతి వద్ద హాజరు పర్చి వారి ఆదేశాల మేరకు బాలుడిని వారి నాన్నమ్మకు అప్పగించినట్లు దుర్గ తెలిపారు. చైల్డ్ లైన్ ప్రతినిధులు రంజిత , వరలక్ష్మి, జి.ఎస్.వి. కృష్ణ, కోటి, రమణమ్మ పాల్గొన్నారు.


బాలుడిని నానమ్మకు అప్పగిస్తున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు

రాఖీ పండగ సందడి

పార్వతీపురం టౌన్ : అన్నా, చెల్లెలు, అక్కా, తమ్ముడు అనుబంధానికి చక్కని ప్రతీక రాఖీ పౌర్ణమి. ఒక్కరోజు ముందుగానే రాఖీ పండుగ పట్టణానికి వచ్చిందనిపించే విధంగా ఉంది. దీంతో రాఖీలకు భలే డిమాండ్ ఏర్పడింది. శనివారం సాయంత్రం నుంచి పట్టణంలోని పలు కూడళ్లతో పాటు ప్రధాన రహదారిలోని షాపుల వద్ద రాఖీలను కొనుగోలు సందడి కనిపించింది. రాఖీ పండుగను ఘనంగా జరుపుకోవడానికి రక్త సంబంధీకులు సిద్ధమవుతున్నారు.


రాఖీలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

విద్యార్థుల సేవలో పోలీస్

కురుపాం రూరల్ : కురుపాం పోలీసులు కురుపాంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నారు. తమకు తోచిన విధంగా విద్యార్థులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా స్కూల్‌లో నెలకొని ఉన్న సమస్యలను శనివారం ఎస్‌ఐ వి.బాలాజీరావు వాకబు చేయగా స్కూల్‌కు వస్తున్న దారిలో ఆటోలు నిలుపుదల చేయడంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు ఎస్‌ఐ దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన పోలీసులు వెనువెంటనే ఆటోలను ఖాళీ చేయిస్తూ ఆటోలను స్కూల్‌కు వెళ్లే దారిలో పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ర్యాగింగ్ వల్ల వచ్చే దుష్పరిణామాలు, మంచి జీవన అలవాట్ల, చదువు ఆవశ్యత గూర్చి ఎస్‌ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు జయరాజు, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు


ఉల్లిభద్ర ప్రాంతంలో హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఉల్లిభద్ర (గరుగుబిల్లి) : రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్‌ఐ ఎస్.హరిబాబునాయుడు అన్నారు. శనివారం ఉల్లిభద్ర సమీపంలోని ఎర్రన్నగుడి ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన అనంతరం వాహనదారులకు సౌకర్యార్థం తెలుపు పెయింటింగ్‌తో గుర్తులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు విధిగా రక్షణకు హెల్మెట్లును ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవన్నారు. నిబంధనలు పాటించని వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డి.రాజరత్నం, గోవిందరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపురం మండలం, పట్టణ వినియోగదారులకు ఈ నెల 7న గ్యాస్ సరఫరా చేయబడును. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంబర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాలు కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ ------------------- నక్షత్రం
సౌందర్య ------------- గౌతమ్‌నంద

15 రహదారులకు రూ.16.73 కోట్లు మంజూరు

● **ఎమ్మెల్యే చిరంజీవులు**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పార్వతీపురం/టౌన్ : నియోజకవర్గంలోని 15 రహ దారులకు రూ. 16.73 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బలిజిపేట మండలం పెదమాయవలస రోడ్డు నుంచి పి.రావివలసకు రూ. 60 లక్షలు, బలిజిపేట మండలం వంతరాం రోడ్డు నుంచి నూకలాడకు రూ. 2 కోట్లు, ఎన్ఎన్ వలస నుంచి శ్రీరం గరాయపురం రహదారికి రూ. 1.30 కోట్లు, వంతరాం నుంచి కొత్తవంతరాం రోడ్డు కు రూ. 1.30 కోట్లు, గళావల్లి నుంచి కె.గళావల్లి రహ దారికి రూ. 3.40 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. పార్వ తీపురం మండలంలోని తాళ్ల బురిడి గ్రామం నుంచి డి.ములగకు రూ. 33 లక్షలు, అడారు నుంచి జిల్లేడు వలస రహదారికి రూ. 1.51 కోట్లు, డోకిశీల నుంచి లిడికి వలస రహదారికి రూ. 1.8 కోట్లు, గోచెక్క ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి బొడ్డవలస వరకు రూ. 60 లక్షలు, సీతానగరం మండలం బూర్జ నుంచి చిలకాంకు రూ. 1.10 కోట్లు, అం టిపేట, నారసింహు నిపేట రహదారి నుం చి గుమ్మిడివరం రహదారికి రూ. 75 లక్ష లు, అంటిపేట నుంచి కోమటిపల్లి వయా వెంకటాపురం రహదారికి రూ. 1.76 కోట్లు, అప్రోచ్ రోడ్డు నుంచి వెన్నెలబుచ్చింపేట రహదారికి రూ. 15.50 లక్షలు, సీతారాంపురం అజ్జాడ రోడ్డు నుంచిచల్లంనాయుడువలస రహదారికి రూ. 47 లక్షలు, సీతానగరం మండలం అజ్జాడ రోడ్డు నుంచి కృష్ణరాయపురం రహదారికి రూ. 38 లక్షలు నిధులు చొప్పున మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని రోడ్లు మంజూరు కావడంతో గ్రామాలకు రహదారి సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించండి


ధర్నా చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు

పార్వతీపురం : గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని, గిరిజనుల పట్ల, గిరిజన సంఘాల పట్ల ఐటీడీఏ పీవో తన వైఖరి మార్చుకోవాలని కోరుతూ శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం వద్ద గిరిజన సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ ధర్నాకు గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాలక రంజిత్‌కుమార్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పీవో ఆలోచన ధోరణిలో గిరిజన, గిరిజన సంఘాల పట్ల వైఖరి మార్పు వచ్చేలా గిరిజన తల్లి బోధన చేయాలని కోరారు. గిరిజన సంఘాలు గత అనేక దశాబ్దాల నుంచి గిరిజన సమస్యలు పరిష్కారానికి, గిరిజన ప్రాంత అభివృద్ధికి అనేక పోరాటాలు నిర్వహించి ప్రాణ త్యాగం చేశారన్నారు. వాటి ఫలితంగా ఐటీడీఏలు వచ్చాయని, ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధికి, ప్రాంత అభివృద్ధికి కృషి జరిగిందని, దీనిని గమనించి ఐటీడీఏ పీవో గిరిజనుల పట్ల, సంఘాల పట్ల వ్యతిరేక వైఖరి మానుకోవాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ఆవరణలోని అడవి తల్లి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శ్రీరామ్మూర్తి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్, గిరిజన సంఘం నాయకులు అవినాష్, గిరిజన సమాఖ్య నాయకులు అప్పలరాజుదొర, అర్జున్‌దొర, సీతారాం, మన్యం గిరిజన సేవా సంఘం నాయకులు ఈవ్వరరావు, ఆదివాసీ సంఘాల సమాఖ్య తమ్మయ్య, గిరిజన సంక్షేమస ంఘం నాయకులు గంగరాజు, జనార్ధన్, నాగార్జున, మైదాన ప్రాంతం గిరిజన సంఘం నాయకులు లక్ష్మణ, చిన్నారావు, శశిభూషణరావు, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బ్లాక్ లిస్టులోని సంస్థకు బాధ్యతలు ఎలా ఇచ్చారు.?

కొమరాడ : జిల్లా కలెక్టర్ బ్లాక్ లిస్టులో ఉంచిన వైడీవో నెట్‌వర్క్ సంస్థకు మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యతలను ఎలా అప్పగించారని సీపీఎం పార్టీ నాయకులు కె.సాంబమూర్తి ప్రశ్నించారు. శనివారం ఆయన ఇన్‌చార్జి తహసీల్దార్ ఆవాల సూర్యనారాయణకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చెరువుల్లో మట్టి తవ్వకాలను చేపట్టిన పనుల్లో భారీస్థాయిలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు అప్పటి జేసీ , డ్వామా పీడీలను దర్యాప్తు చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. పీడీ దర్యాప్తులో వైడీవో నెట్‌వర్క్ సంస్థ అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో కలెక్టర్ రామ్‌నారాయణరెడ్డి వైడీవో నెట్‌వర్క్ సంస్థను బ్లాక్ లిస్టులో ఉంచడం జరిగిందన్నారు. వైడీవో నెట్‌వర్క్‌కు అప్ప గించిన మరుగుదొడ్లు మండలంలో తొడుము గ్రామంలో నిర్మాణం జరపకుండా నిధులు స్వాహా చేసిన వైడీవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బ్లాక్ లిస్టులో సంస్థకు మరుగుదొడ్ల నిర్మాణం అప్పగించిన వారిపై చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని సంబమూర్తి చెప్పారు.

చిన్న అజాగ్రత్తతో పెద్ద ప్రమాదానికి బాటలు


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు

పార్వతీపురం టౌన్ : అగ్ని ప్రమాదాల పట్ల చిన్న అజాగ్రత్తే.. పెద్ద ప్రమాదాలకు బాటలు వేస్తుందని స్థానిక అగ్నిమాపక అధికారి బి.సోమేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని 14వ వార్డు గొల్లవీధిలో గ్యాస్ వాడకం, అగ్ని ప్రమాదాలపై ఎలా అప్రమత్తంగా ఉండాలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటగది విశాలంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. మండే వస్తువులు వంటగదిలో ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్యాస్ లీకైనప్పుడు చుట్టు పక్కల వారి సాయంతో పాటు అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలన్నారు. గ్యాస్ వినియోగం పట్ల మహిళలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్షరాస్యులైన మహిళలు, నిరక్షరాస్యులైన మహిళలకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, ఇతర అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆయన ప్రజలకు వివరించారు.

ఈఫైల్ విధానాన్ని పరిశీలించిన పీవో


ఈఫైల్ విధానంపై సూచనలిస్తున్న పీవో లక్ష్మీశ

పార్వతీపురం/టౌన్ : ఐటీడీఏ కార్యాలయంలో అన్ని విభాగాలను శనివారం పీవో డాక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా విభాగాల్లో ఈఫైల్ విధానం ఏ విధంగా నిర్వహిస్తున్నారని అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాల గదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వర్షాకాలంలో ఆయా గదుల్లో ఉన్న బాత్ రూములు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. పీవో వెంట ఏపీవో వీఎస్ ప్రభాకరరావు, మేనేజర్ హేమలత, ఏఈ తిరుపతిరావు, గిరి జన సంక్షేమశాఖ పర్యవేక్షకులు టి.చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

పార్వతీపురం టౌన్ : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పార్వతీపురం కంచరవీధి సత్యసాయి సేవా సమితి సభ్యులు శనివారం ఉదయం నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా సమితి కన్వీనర్ డొంకాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల్లో సత్యసాయి కీర్తనలను ఆలపిస్తూ నగర సంకీర్తన నిర్వహించారు.

హత్యా రాజకీయాలు వైసీపీకి తెలియదు

● **వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రసన్నకుమార్**

పార్వతీపురం టౌన్ : హత్యా రాజకీయాలు చేయడం వైసీపీకి తెలియదని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్‌పై టీడీపీ ప్రజాప్రతినిధులు, మంత్రులు బురద జల్లే మాటలను విడనాడాలన్నారు. వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన జిల్లా మంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికలో ఓడిపోతామనే భయంతో హేయమైన రాజకీయాలకు తెరతీయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గర్భాపు ఉదయభాను, నాయకులు అలజంగి భాస్కర రావు, కె.రాఘవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

పార్వతీపురం టౌన్ : నడకతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. శనివారం నడక ప్రయోజనాలపై నోబుల్ వాకర్స్ చేపట్టిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించాలంటే నడక తప్పనిసరి అన్నారు. ఉదయం గంట, సాయంత్రం గంట నడిస్తే రోగాలు దరిచేరవన్నారు. ఆరోగ్యానికి చిరునామా నడక అని మరువరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోబుల్ వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు పసుమర్తి వెంకట ప్రసాద్ (బుజ్జి), శ్రీనివాసరావు, సభ్యులు ఐ.గున్నేష్, వరదా సత్యానారాయణ, పి.శివప్రసాద్, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

పథకాన్ని సక్రమంగా అమలు చేయండి

● **ఎంపీడీవో పార్వతి**

గరుగుబిల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలుచేయకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో జి.పార్వతి హెచ్చరించారు. శనివారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నిర్వహణతో పాటు భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. నిర్వాహకులపై విమర్శలు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల ప్రాంగణంలో విధిగా మొక్కలు పెంచాలన్నారు. అధికంగా స్థలం ఉన్నట్లయితే పోషక విలువలతో కూడిన కూరగాయలను పండించేలా దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులు మెరుగైన బోధన అందించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది పాఠశాలలకు గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.

రేపు అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

పార్వతీపురం టౌన్ : అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం ఈనెల 7న స్థానిక రైతుబజారు వెనుకన గల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్వతీపురం బ్రాంచి అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 16న జరగబోయే బాధితుల చైతన్య బస్సు యాత్రపై చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాధిత సంఘం జిల్లా గౌరవధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు, పార్వతీపురం నియోజకవర్గ కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈవీ నాయుడు, బాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నూరప్పడు పాల్గొంటారని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

● **ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు**



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు, చైర్‌పర్సన్ శ్రీదేవి

పార్వతీపురం టౌన్ : పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. శనివారం పట్టణంలోని బెలగాం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని, అందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. నేడు అడవులు అంతరించపోవడం వల్ల పర్యావరణ సమతుల్యం బాగా దెబ్బతిందన్నారు. అడవులు మనకు ప్రకృతి ఇచ్చిన విలువైన సంపదన్నారు. వాతావరణంలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు చెట్లు ఎంతో సహకరిస్తాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సంకల్పించారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ఉన్న విద్యావంతులు, యువజన సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు మొక్కలను నాటేందుకు ముందుకు రావాలన్నారు. మొక్కలను నాటి భావితరాలకు మంచి వాతావరణ కల్పించే విధంగా ఇప్పటి నుంచి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపు రెడ్డి శ్రీదేవి, కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, నోబుల్ వాకర్స్ అధ్యక్షుడు, పసుమర్తి బుజ్జి, కార్యదర్శి శ్రీనివాసరావు, సభ్యులు ఐ.గున్నేష్, వరదా సత్యనారాయణ, ఏపీ ఎన్జీవో నాయకులు కిశోర్, కౌన్సిలర్లు బార్నాల సీతారాం, రెడ్డి రవికుమార్, కోమటి వెంకటరావు, , తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మొక్కల పెంపకం చేపట్టండి

గాదెలవలస (సీతానగరం) : ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కల పెంపకం చేపట్టాలని ఎంపీపీ బొన్నాడ రామలక్ష్మి తెలిపారు. శనివారం గాదెలవలస జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్క నాటడమే కాకుండా వాటి సంరక్షించాలన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటడం వల్ల పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించవచ్చన్నారు. సెలవు దినాల్లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింహాచలం, మండల టీడీపీ నాయకుడు శ్రీరాములనాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వామికి మంగళ హారతి ఇస్తున్న అర్చకులు

గోవింద.. గోవిందా...

పార్వతీపురం టౌన్ : పట్టణంలోని శివాలయం వీధిలోని శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం పట్టణ గ్రూపు దేవాలయాల ఈవో జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గిరి ఆచార్యులు వేదమంత్రోశ్చరణల నడుమ భక్తులు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో పాటు ఆరాధన, మంగళవచన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శ్రావణ శనివారాల్లో శ్రీలక్ష్మి, భూదేవి సహిత శ్రీవెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 3 నెలల పాటు తిరుమలలో స్వామి వారికి పూజలు ఎలా నిర్వహిస్తారో ఇక్కడ కూడా అలాగే పూజలు జరుగుతాయని తెలిపారు.

తల్లిపాలలో పోషక విలువలు



గర్భిణులకు సూచనలు ఇస్తున్న అంగన్‌వాడీలు

బలిజిపేట: తల్లులు చిన్నారులకు తల్లిపాలను తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు పోషక విలువలు అందుతాయని అంగన్‌వాడీలు ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని తుమరాడలో తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ప్రసవం జరిగిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు అందించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు పుట్టిన గంటలోపే బిడ్డలకు తల్లిపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం బీవీ రమణమ్మ, అంగన్‌వాడీ వర్కర్‌లు దాలమ్మ, ఉష, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం

సీతానగరం : వర్షాభావ పరిస్థితులు కారణంగా ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేసినట్లు వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో మండలంలో 6244 హెక్టార్లలో వరినాట్లు వేయుటకు రైతులు సిద్ధపడ్డారు. అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో ఇంతవరకు కేవలం 980 హెక్టార్లలో మాత్రమే ఉభాలు జరిగాయన్నారు. ఇంకా మరో 5264 హెక్టార్లలో నాట్లు పడాల్సి ఉందన్నారు. ఈ నెల 15 నాటికి వరినాట్లుకు అనుకూలమైన వర్షాలు కురవకపోతే రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధపడాలన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. స్వల్పకాలిక రకాలైన వరి విత్తనాలు 1010 రకం విత్తనాలు 1050 క్వింటాలు, 1001 రకం విత్తనాలు 690 క్వింటాలు, నెల్లూరు సన్నాలు 174 క్వింటాలు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే మొక్కజొన్న 40 క్వింటాలు, మినుము 90 క్వింటాలు, పెసర 60 క్వింటాలకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. జూలై నెలలో 205 సాధారణ వర్షపాతం కాగా 162 మీల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసిందన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరి నాట్లు వేయుటకు జాప్యం ఏర్పడిందన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ మురళీధర్

బలిజిపేట: నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రిన్సిపల్ మురళీధర్ కోరారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ అత్యంత కీలకమైన దశ అని ప్రతి ఒక్క విద్యార్థి చదువుపట్ల ఆసక్తి కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. తోటి విద్యార్థిని, విద్యార్థులతో సఖ్యతతో మెలగాలన్నారు. ఉత్తమమైన బాటలో నడిచినప్పుడే కళాశాలకు, వారి తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ యు.రాంబాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం అధికారి పి.గోపీకృష్ణ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ కసరత్తు



వినతులను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బలిజిపేట: ప్రభుత్వం నూతనంగా నిర్వహిస్తున్న రైతు వద్దకు రెవెన్యూ శాఖ గ్రామసభల్లో వచ్చిన వినతులను పరిష్కరించేం దుకు రెవెన్యూ శాఖ కస రత్తు మొదలుపెట్టింది. మండలంలో ఇప్పటి వరకు 21 గ్రామాల్లో నిర్వ హించిన రెవెన్యూ సదస్సుల్లో 700 దరఖాస్తులు రైతుల వద్ద నుంచి వచ్చాయి. వీటిలో ఇప్పటికే 387 సమస్యలను పరిష్కరించారు. మిగిలిన సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నట్లు హెచ్‌డీటీ రమేష్ తెలిపారు.

పీవోపై తప్పుడు ఆరోపణలు తగదు

గుమ్మలక్ష్మీపురం : కొందరు గిరిజన సంఘాల నాయకులమని చెప్పుకుంటున్న వారు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ లక్ష్మీశపై తప్పుడు ఆరోపణలు చేయడం సబబుకాదని ఆదివాసీ చైతన్య సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆరిక సూర్యనారాయణ, విప్లవకుమార్‌లు హితవు పలికారు. పీవో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధిగా పనిచేస్తున్నారని, గిరిజన ప్రాంతంలో విద్య, వైద్య సేవలు అమలుకు కష్టించి పనిచేస్తున్నారన్నారు. పీవో పనితీరును మంత్రి రంగారావు, కలెక్టర్ వివేక్‌లు ప్రశంసలు కురిపిస్తున్నారని గుర్తుచేశారు.పీవో గిరిజన ప్రజల్లో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి స్పందిస్తున్న తీరు అభినందనీయమన్నారు. సంఘాలు తమ సమస్యలను పీవో దృష్టికి తీసుకురావాలి తప్ప తప్పుడు ఆరోపణలతో ధర్నాలు చేయడం సరికాద న్నారు. గిరిజన ప్రజాప్రతినిధులు పీవో పనితీరుపై సంతృప్తిగా ఉన్నారన్నారు.

పశు రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

● **తహసీల్దార్ అజా రఫీ జాన్**



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

పార్వతీపురం : పశు రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తహసీల్దార్ అజా రఫీ జాన్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పశు సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించి చట్టం, నిబంధనలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా పశువులను తర లించే సమయంలో పోలీ సులు, పశు సంవర్ధకశాఖ, రెవెన్యూ, తదితర శా ఖలు సమన్వయంతో పనిచేసి అడ్డుకోవాల న్నారు. సంతల్లోనూ, ప్రధాన రహదారుల్లో పెద్ద వాహనాలలో అధికంగా పశువులను తరలిస్తుంటారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లన్నారు. చట్ట ప్రకారం ఆరు కంటే ఎక్కువ పశువులను వాహనాల్లో తరలించరాదని, గొర్రెలు గాని, మేకలు గాని ఏదో ఒక జాతిని మాత్రమే 40కు మించి తర లించరాదన్నారు. రోప్ లేకుండా పశువులను ఎక్కించడం, దించడం చట్ట ప్రకారం నేరమ న్నారు. గేదె జాతి పశువులను ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి వాహనాల్లో తరలించినప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న పశువులను కబేళాలకు అమ్మకుండా సహజ మరణం పొందిన తరువాత పదెకరాల వ్యవసాయ భూమిలో దానిని పూడ్చి పెట్టడం వల్ల సారవంతమైన భూమిగా తయారవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.కృష్ణారావు, పశు వైద్యాధికారి డాక్టర్ చక్రధర్, ఏపీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో పేదలకు అండ

బలిజిపేట: చంద్రన్న బీమా పేదలకు అండగా నిలుస్తుందని ఎంపీపీ పెంకి పార్వతి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రన్న బీమాతో పేదలకు ఆర్థికంగా ఎంతో చేయూత ఏర్పడుతుందన్నారు. పొదుపు సంఘాల ద్వారా ప్రీమియం చెల్లించిన అర్హులైన పేదలు చనిపోతే వారి కుటుంబానికి రూ. 30 వేలు ఆర్థికసాయం, ప్రమాదవశాత్తు అయితే రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 16 మందికి చంద్రన్న బీమా ధృవపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ స్వర్ణకుమారి, ఎంపీడీవో శ్రీరామ్మూర్తి, సీసీలు రామినాయుడు, పెంటయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాగాన మేరీ, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిచ్చిన రీచ్‌ల నుంచి ఇసుక తరలింపును అడ్డుకుంటే చర్యలు

● అభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తిచేయండి
● ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశం
● రోడ్లు, పట్టణ అభివృద్ధి పనులపై కలెక్టర్ వివేక్‌యాదవ్ సమీక్ష


సమావేశానికి హాజరైన అధికారులు, మాట్లాడుతున్న కలెక్టర్(ఇన్‌సెట్‌లో)

విజయనగరం (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనుమతిచ్చిన ఇసుక రీచ్‌ల నుంచి తరలింపును ఎవ్వరైనా అడ్డుకుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తుండగా వివిధ ప్రభుత్వ పనులకు ఇసుకను తీసుకువెళ్లకుండా ప్రభుత్వ అధికారులు అడ్డకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇసుక తీసుకు వెళ్లకుండా అడ్డుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తే సహించేది లేదని స్పష్ట చేశారు. మున్సిపాలిటీలు చేపడుతున్న రోడ్లు విస్తరణ, ఇతర పనులకు గజపతినగరం సమీపంలోని లోగిశ నుంచి ఇసుక తరలిస్తుండగా కొందరు అడ్డుకుంటున్నట్లు మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు.

జిల్లాలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి పనులు, ప్రాజెక్టుపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో శనివారం సమీక్షించారు. జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ, భవనాల శాఖ, ఉడా ఆధ్వర్యంలో రోడ్ల విస్తరణ పనులపై కలెక్టర్ సమీక్షించారు. వీబీ రోడ్డు నుంచి అయ్యన్నపేట వరకు విస్తరించనున్న ఆర్‌అండ్‌బీ రోడ్డుపై రోడ్లు, భవనాలు, మున్సిపల్ అధికారులు సంయుక్త సర్వేను మంగళవారం చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే కూడళ్ల అభివృద్ధి పనులు చేపడతామని కమిషనర్ వివరించారు. సెప్టెంబర్ 15నాటికి గాంధీపార్కు సుందరీకరణ పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ అధికారులు వివరించారు. హరి కథా పితామహుడు ఆదిభట్ల విగ్రహాన్ని త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విజయనగరం - నాతవలస రహదారిని నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రావలసి ఉందని రోడ్లు, భవనాల శాఖ ఎస్‌ఈ కాంతిమతి వివరించారు. పార్వతీపురంలో నిర్మిస్తున్న వంతెన వచ్చే మార్చినాటికి పూర్తవుతుందని అన్నారు. అక్కడ పనులను చేసేందుకు వీలుగా ట్రాఫిక్‌ను మళ్లించేందుకు పోలీసులతో చర్చించాలని కలెక్టర్ సూచించారు. బైపాస్ రోడ్డు భూసేకరణపై కలెక్టర్ ఆర్డీవోతో సమీక్షించారు. పూర్ణపాడు - లాభేషు వంతెనను వచ్చే జూలై నాటికి పూర్తి చేసేందుకు కాంట్రాక్టరు అంగీక రించినట్ల పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ వివరిం చారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న వెటర్నరీ పోలీక్లీనిక్‌ను సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

38 రోడ్ల పనులకు ప్రతిపాదనలు

జిల్లాలో నాబార్డు - ఆర్‌ఐడీఎఫ్ కింద 38రోడ్డు పనులకు రూ.71 కోట్లతో ప్రతిపాదనలు పంపిచామని, ఇంకా అనుమతులు రావలసి ఉందని ఈఈ శ్రీనివాస్ వివరించారు.

జిల్లాలో పది విద్యుత్ సబ్‌స్టేషన్లు..

జిల్లాలో తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతున్నట్లు పలువురు పారిశ్రామిక వేత్తలు ఫిర్యాదు చేస్తున్నారని కలెక్టర్ ఈపీడీసీఎల్ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో పది విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామని, వీటి నిర్మాణంతో విద్యుత్ సరఫరా అంతరాయం సమస్య ఉండదని డీఈ తెలిపారు. శిల్పారామంలో కోట సుందరీకరణ పనులపై పర్యాటక అధికారిణి అనిత వివరించారు.

సమావేశంలో సీపీవో విజయలక్ష్మి, డీఆర్వో ఆర్‌ఎస్ రాజ్‌కుమార్, బొబ్బిలి రోడ్డు విస్తరణ పనులపై కూడా కలెక్టర్ ఆర్డీవో, రోడ్లు భవనాల అధికారులతో సమీక్షించారు. ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

1.10లక్షల ఎకరాలకు సాగునీరు

● తోటపల్లి ప్రాజెక్టు పనులపై సమీక్ష

తోటపల్లి ప్రాజెక్టు పనులు, సాగునీటి సరఫరాపై జరిగిన సమీక్షలో ఎస్‌ఈ తిరుమలరావు మాట్లాడుతూ ఈ ఏడాది 1.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, 600 చెరువులను నింపుతున్నట్లు వివరించారు. ఈనెలాఖరుకు కాలువ చివరి భూముల వరకు నీరందిస్తామని చెప్పారు. బొబ్బిలి నియోజకవర్గంలో 20వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా 6వేల ఎకరాలకు ఈ ఏడాది సాగునీరు అందిస్తున్నట్లు చెప్పారు. గజపతినగరం బ్రాంచి కాల్వ తవ్వకంలో భాగంగా కొన్ని గ్రామాలకు సమీపంలో రాళ్లగుట్టలు తొలగించేందుకు కంట్రోల్ బ్లాస్టింగ్‌లకు అనుమతి ఇవ్వాలని ఎస్‌ఈ కోరారు. గ్రామస్థులకు ఎటువంటి ప్రమాదం లేకుండారాళ్లు తొలగిస్తామని హామీ ఇస్తే అనుమతి ఇవ్వగలమని ఆర్డీవో శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈమేరకు హామీ ఇస్తూ లేఖ ఇచ్చేందుకు ఎస్‌ఈ అంగీకరించారు.

2,032 చెరువు పనులు పూర్తి

నీరు - ప్రగతి పనులపై జలవనరుల శాఖ ఎస్‌ఈ ఆర్.నాగేశ్వరరావు వివరించారు. 3,632 చెరువు పనులను చేపట్టగా ఇందులో 2,032 పనులు పూర్తయ్యాయని, 39 గొలుసుకట్టు చెరువుల పనులు పూర్తయినట్టు ఆయన వివరించారు.

రైలు ఢీకొని వివాహిత మృతి

బొండపల్లి: రైలు ఢీకొని వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. కనిమెరక గ్రామానికి చెందిన రెల్లి భవాని (19) పొలం పనికి వెళ్తూ రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. దీంతో భవాని అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు బొబ్బిలి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

వేధింపుల కేసు నమోదు

కొత్తవలస: అదనపు కట్నం తీసుకురావాలని తనను భర్త, అత్త, మామ వేధిస్తున్నారంటూ తూరిబిల్లి రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ నీలకంఠం తెలిపారు. కొత్తవలసకు చెందిన రమణమ్మను వేపాడ మండలం, ఓబలయ్యపాలెంనకు చెందిన తూరిబిల్లి మురళితో 2006లో వివాహమైంది. పెళ్లి సమయంలో రమణమ్మ తల్లిదండ్రులు మురళికి రూ.80 వేలు కట్నం ఇచ్చారు. ఈ కట్నం చాలదని, అదనంగా తేవాలంటూ తన మామ సూర్యనారాయణ, అత్త, భర్త వేధిస్తున్నారని రమణమ్మ ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

పాముకాటుతో ఒకరి మృతి


పాముకాటుకు గురై మృతిచెందిన సత్యం

బాడంగి: పి.వెంకంపేట గ్రామానికి చెందిన అల్లు సత్యం (50) పాముకాటుతో మృతి చెందినట్లు ఏఎస్‌ఐ టి.వెంకటరమణ తెలిపారు. అల్లు సత్యం శనివారం తన పొలం గట్టుపై పడి ఉండడాన్ని తోటి కూలీలు గమనించారు. వెంటనే 108కు పోన్ చేశారు. వైద్య సిబ్బంది వచ్చి స్థానిక సీహెచ్‌సీకి తరలించారు. డాక్టర్ నాగేశ్వరరావు సత్యంను పరిశీలించి పాము కాటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు ఏఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్యం మృతదేహాన్ని స్థానిక సీహెచ్‌సీలో పోస్టుమర్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఒడిశా


డెంగ్యూపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

డెంగ్యూపై అవగాహన

పర్లాకిమిడి:గుసాని సమితిలోని కెరండి యూపీ పాఠశాలలో హెచ్‌ఎం ఢిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో, అమర యూపీ స్కూల్‌లో హెచ్‌ఎం జయలలిత, దవిడిగాం యూపీ స్కూల్‌లో హెచ్‌ఎం సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం డెంగ్యూ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. సీతాపురం యూపీ స్కూల్‌లో హెచ్‌ఎం ప్రశాంత్ పండా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు చైతన్యపరిచారు. డెంగ్యూ, మలేరియా వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలవని పీఆర్‌సీసీ వెంకటరమణ తెలిపారు. కెరండి పంచాయతీ కార్యాలయంలో డెంగ్యూ, మలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. అనంతరం విద్యార్థులకు డెంగ్యూ, మలేరియాపై వ్యాసరచన, డిబెట్ నిర్వహించి బహుమతులు అందజేశారు.

ద్రోణి ప్రభావంతో వర్షాలు

పర్లాకిమిడి: ఉత్తరకోస్తా జిల్లాలో బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావంతో రానున్న 24గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారి శరత్‌చంద్ర చెప్పారు. బాలేశ్వర్, నయాగఢ్, కేంద్రపడ, జగత్సింగ్‌పూర్, అనుగూల్, ఖుర్దా జిల్లాల్లో నింబస్ మేఘాలు ఏర్పడనుండడంతో పిడుగులు పడే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఘనంగా రాఖీ పండుగ

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో ఓంశాంతి భక్తులు శనివారం రాఖీపండగను ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల కార్యాలయాలకు వెళ్లి రాఖీలను కట్టి ఆత్మీయతను చాటారు.

రోడ్డు పనులు ప్రారంభం


జయమహల్ జంక్షన్‌లో రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోని జయమహల్ జంక్షన్ వద్ద రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా ఇటీవల రూ.20లక్షలతో కల్వర్టు నిర్మించారు. దీనికి అనుబంధంగా రోడ్డు వెడల్పు చేసే పనులను మున్సిపల్ అధికారులు శని వారం ప్రారంభించారు. ఎనిమిదిమీటర్ల వెడల్పుతో నిర్మించే ఈ రోడ్డు పనులు పూర్తయితే వాహనాల రాకపోకలకు సుగుమమవుతుందని పలువురు చెబుతున్నారు.

నవగ్రహ ఆలయంలో పూజలు

పర్లాకిమిడి:పర్లాకిమిడి పొడుగు ఆలయంలో గల నవగ్రహ ఆలయంలో శనిత్రయోదశి పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాకుళంలో జిల్లాలోని పాతపట్నం, కొత్తూరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు.


నవగ్రహ ఆలయంలో పూజలుచేస్తున్న భక్తులు

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

Available Categories List

AUTOMOTIVE	HOME NEEDS
BUSINESS SERVICES	PROFESSIONAL SERVICES
BUILDING & CONSSTRUCTION	PEOPLE CARE
BEUTY & PERSONAL CARE	REAL ESTATE
COMPUTERS	TO-LET
CELL POINTS	TOURS &TRAVELS
EDUCATION	JOBS
HEALTH CARE	COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE

FERTILISERS

ధనలక్ష్మి ఫెర్టిలైజర్స్ మావద్ద syngenta వారి పురుగుల మందులు విత్తనములు హోల్‌సేల్ ధరలకే లభించును. VZM,VSP,SKLM అధికృత పంపిణీదారులు,తుపాకుల వీధి,ఎమ్.ఆర్.కాలేజీ ఎదురుగా,విజయనగరం, 08922-226342,9391223417 AJS-334939

NURSERY

కన్నా నర్సరీగార్డెన్స్ తైవాన్ రెడ్‌లేడి,786 బొప్పాయి,PKM1 మునగ మామిడి 50/- టు 500/- వరకు జీడి మరియు సరుగుడు,నిలగిరి లోన్స్,ఎర్రచందనం,శ్రీగంధం అన్ని రకముల ఎవెన్యు గార్డెన్ మొక్కలు లభించును.సంప్ర॥ కన్నాగారు,రాయపురాజుపేట, కొత్తవలస టు ఎస్.కోట రోడ్,విజయనగరం,8897751412 AJS-337395

ASTROLOGY

శ్రీ లలితా జ్యోతిష్యాలయం శ్రీ విశ్వనాథసాయి శ్రీనివాస్ శాస్త్రి పంచాంగకర్త జ్యోతిష్య,ఆగమ,వాస్తు,సాముద్రిక,శాస్త్రజ్ఞులు 20-18/1 ఫ్లాట్‌నెం.34 శ్రీరామునగర్ కాలనీ, ధర్మపురి రోడ్, VZM 7396017662 AJS-334940

AUTO MOBILES

VEHICLE FOR SALE

కార్తికేయ మోటార్స్. మా వద్ద 2 వీలర్స్ అమ్మబడును. మరియు కొనబడును. ఫైనాన్స్ సదుపాయం కలదు. ఎన్.సి.ఎస్.థియేటర్ ప్రక్కన, విజయనగరం. 9908939988. AJS-334886

సూర్యతేజ ఏజెన్సీ. మా వద్ద మినీ ట్రాక్టర్స్,పవం టిల్లర్స్,వరికోత యంత్రం,స్పేర్స్ మరియు సర్వీసు ఇవ్వబడును.కొత్తఅగ్రహారం,ICICI Bank, Beside,VZM,08922-232733,9866792877 AJS-334877

సిరి ఆటో ఏజెన్సీస్ మావద్ద ఫెర్గుసన్,మహేంద్ర, స్వరాజ్,ఐషర్ అన్నిరకముల ట్రాక్టర్ స్పేర్స్ మరియు ఇంజన్ స్పేర్స్ అమ్మబడును. తిరుమల హాస్పటల్ ఎదురుగా VZM-9676085399-08922278786 AJS-334941

VEHICLE FOR HIRE

సాయి గణేష్ ట్రావెల్స్. మా వద్ద కార్లు,బస్సులు,అద్దెకు కలవు మరియు బస్సు,ట్రైన్,విమాన సర్వీసుల టిక్కెట్లు లభించును. టిటిడి ఆన్‌లైన్ టిక్కెట్స్,షిరిడిలో రూమ్స్ ఆన్‌లైన్ బుకింగ్ చేయబడును.పిఎస్ఆర్ కాంప్లెక్స్ మయూరి టిఫిన్స్ ప్రక్కన,VZM,9346424024,08922277444 AJS-360336

BEAUTY CARE

ఐశ్వర్య బ్యూటీపార్లర్ :మావద్ద అన్నిరకముల బ్యూటిషియన్ పరికరములతో,నూతన విధానంతో మేకప్ చేయబడును.ట్రైనింగ్ ఇవ్వబడును.9490377210 AJS-334884

MENS CARE

పవిత్ర హెయిర్‌స్టైల్A/c, జెంట్స్ బ్యూటీ క్లినిక్. బాడీమసాజ్, ఫేషియల్, హెయిర్‌కటింగ్. అన్ని శుభ కార్యములకు జెంట్స్‌కు మేకప్ వేయబడును. శివాలయంవీధి, విజయనగరం. 9849646974, 9948236774. AJS-360331

TAILORING

సందీప్‌టైలర్స్ మా వద్ద సూట్స్, సఫారీ ఫ్యాంట్స్, ఫ్యాంట్స్, షర్ట్స్, ఇంకా మరెన్నో పురుషులకు అన్ని రకముల దుస్తులు కుట్టబడును. సూట్స్ మా ప్రత్యేకత. ఫస్ట్‌ఫ్లోర్, నాని కాంప్లెక్స్, ఎం.జి.రోడ్, విజయనగరం. సెల్: 9912562084. AJS-360330

BUSINESS SERVICESS

● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11692

AQUARIUM

శ్రీసాయి ఆక్వేరియం: మావద్ద అన్నిరకముల కలర్‌ఫిష్,ఆక్వేరియం బాక్స్,ఇంపోర్టెంట్ బాక్స్ మరియు అన్నిరకముల అక్వేరియం మెటీరియల్ లభించును. శివాలయం వీధి,లవ్‌లీ హెయిర్‌స్టైల్ మేడమీద VZM,8019520127 AJS-334887

LOANS

We Deal All Type of Bank's Home Loans, Mortgage Business Personal, Plot Purchage, Construcation Loans,Take Over Loans BT+Topup Loans Pvt Finance 7995967873 AJS-334883

BUILDING MATERIALS

MARBLE & TILES

రవిరాజ్ మార్బుల్స్, మావద్ద గ్రానైట్,గార్డెన్ టైల్స్,ఫ్లోర్ టైల్స్, నేమ్ ప్లేట్స్ మరియు మెటీరియల్ కాంట్రాక్ట్ చేయబడును. మా ప్రత్యేకత కడప గ్రానైట్స్‌తో కిచెన్ ఫ్లాట్‌ఫాం తయారు చేయబడును. టిటిడి కళ్యాణమండపం ఎదురుగా VZM:08922-222807 NSN.Raju9400@gmail.com AJS-334942

HARDWARE & PAINTS

గాంధీఎమిల్‌స్టోర్స్. మా వద్ద అన్ని రకముల హార్డ్‌వేర్ మరియు సబ్ మెర్సిబుల్ పంపుసెట్లు మరియు అన్ని రకముల మిల్లుల స్పేర్స్ లభించును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, విజయనగరం 08922-227557, 08922-224624 AJS-360332

COMPUTERS

SERVICE CENTER

కంప్యూటర్ సర్వీసింగ్ @200, ల్యాప్‌టాప్ సర్వీసింగ్@350 కాట్రేజ్ రిఫిల్లింగ్ @ 250, మోనిటర్,ప్రింటర్,స్కానర్,UPS ఇన్‌వర్టర్స్ కూడా సర్వీసింగ్ చేయబడును. సెల్:9346424937, 08922-229856, Old BusStand Opp.కొత్తకోవెల,విజయనగరం AJS-337398

CLOTH STORES

మహావీర్ వారి M Square **షోరూమ్** మావద్ద క్లాత్& రెడీమేడ్ Visit For Excusive Veraitees &Branded Items Opp.Indian Bank, M.G.Road, VZM 9112345611-9848145351 AJS-360333

సుదర్శన్ షాపీ, మెయిన్ రోడ్,పార్వతీపురం, విజయనగరం,ఫోన్:08963-220666, ప్రొ॥కె.కుమార్‌రాజ,సెల్:9490663659, జి.సాయిష్,90320 833981 AJS-360654

HOME NEEDS

ELECTRICAL & ELECTRONICS

భాను ఎలక్ట్రానిక్స్. మా వద్ద సోలార్ ఇన్వర్టర్స్, రూఫ్‌టాఫ్ & పవర్ ప్రాజెక్ట్స్, స్ట్రీట్‌లైట్స్ అమ్మబడును. మరియు సర్వీసింగ్ సదుపాయం కలదు. సెల్:9885874564 AJS-334888

FURNITURE & ELECTRONICS

సౌందర్యమాల్:ఎలక్ట్రానిక్స్ & ఫర్నిచర్, కాంప్లెక్స్ దగ్గర,కరూర్‌వైశ్యబ్యాంక్ బిల్డింగ్ ,పార్వతీపురం.ఫోన్:221483 ప్రొ॥ఎస్.కె. విశ్వనాథం, సెల్:9440366013 AJS-360655

Living Comforts Furniture World మావద్ద imported dining,Sofasets,Living Room, Office,Furniture హోల్‌సేల్ ధరలకే లభించును. రింగ్‌రోడ్,దాసన్నపేట ,రైతుబజార్VZM-9490494949 AJS-360339

శ్రీ మలేషియా ఫర్నీచర్స్ మావద్ద అన్నిరకముల ఫర్నీచర్స్, సోఫాసెట్స్,లివింగ్ రూమ్స్,ఆఫీస్ ఫర్నీచర్స్,సేల్స్& సర్వీస్ హోల్‌సేల్ ధరలకే మావద్ద దొరుకును. భాష్యంస్కూల్ ప్రక్కన 100 ఫీట్ రింగ్‌రోడ్,VZM-9441155628,08922-224699 AJS-360334

INTERIOR DECORATORS

బంగారమ్మ ఫర్నీషింగ్ హౌస్ మావద్ద అన్నిరకముల కర్టీన్ క్లాత్,బెడ్‌షీట్స్,పిల్లోకవర్స్,టివి కవర్స్,కార్‌పేట్స్, సోఫాబేక్, కిడ్స్ ఐటమ్స్,టవల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. VZM-9848145323-08922-222716 AJS-334943

REPAIR CENTER

స్వాతి రిఫ్రిజిరేషన్ కంపెనీ. ఎ.సి, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్, ఫ్రీ సర్వీస్, రిపేర్ చేయబడును. స్పేర్ పార్ట్స్, హోమ్ సర్వీస్ చేయబడును. కాంటాక్ట్: 8885046946, 08922-230018. రైల్వే షాపింగ్ కాంప్లెక్స్, విజయనగరం. AJS-337399

PROVISIONS

రాజేష్ జనరల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ సామాన్లు లభించును.డోర్ డెలివెరి సదుపాయం మరియు 500రూ॥,1000రూ॥ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతి ఇవ్వబడును.ధర్మపురిరోడ్,రింగ్ రోడ్ జంక్షన్ VZM:9866025178,7032277766 AJS-334944

శ్రీముత్యాలమ్మ డిపార్ట్‌మెంట్‌ల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. డోర్ డెలివరీ సదుపాయం కలదు. అయ్యన్నపేట రోడ్, పాల్‌నగర్ జంక్షన్, VZM-8897879829,9652560190 AJS-360335

HEALTH

గురుకృప ఆయుర్వేద వైద్యశాల హెల్త్ & యూత్ ప్యాకేజీ, ఒబెసిటీ ప్యాకేజీ, జాయింట్ ప్యాకేజీ, సోరియాసిస్, విజయనగరం. Cont: 8885493487, 08922-233487 AJS_373600

EDUCATION

BOOKS & STATIONERY

రవ్వా అప్పలనర్సింహులు సన్స్ మావద్ద అన్నిరకముల బుక్స్, స్టేషనరీ& గిఫ్ట్ ఆర్టికల్స్ హోల్‌సేల్& రిటైల్ ధరలకే లభించును. MGరోడ్,VZM-9490302200, 08922-225210 AJS-334945

COACHING CENTER

Sri Sai Saraswathi Coaching Center: Our Offering Sainik School, Military School, Navodaya, RIMC (Dehradun), Cell: 7659032186, 7569303075. AJS-334885

భువన్ అకాడమీ 100% ఉత్తీర్ణత డైరెక్ట్‌గా 10వ తరగతి, ఒకే ఏడాదిలో (+2) ఇంటర్ B.A,B.Com,B.Sc,BCA,B.B.A,CLIS,BLISC,MA, M.Com,M.Sc, MBA,MSW,MLIC,Diploma,P.G. బి.బ్లాక్ పి.యస్.ఆర్.కాంప్లెక్స్ హోటల్ మయూరి వెనుక VZM 939688883, 9392488883 AJS-360337

JEWELLERY

శ్రీ సూర్య కంపెనీ జ్యూయలర్స్. మా వద్ద 916 BSI 22 CT ఆభరణములు హోల్‌సేల్ & రిటైల్ ధరలకే లభించును, వెండి నగల వ్యాపారం. అన్ని రకముల శుభకార్యములుకు మీ ఆర్డర్‌పై బంగారు, వెండి నగలు తయారు చేయబడును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, ఎం.జి.రోడ్, విజయనగరం. 9490586061, 08922-220224. AJS-334947

REAL ESTATES

PLOT FOR SALE

అంతర జాతీయ విమానశ్రయానికి చేరువులో జాతీయ రహదారికి అనుకొని కమర్షియల్ అనుగుణంగా ప్లాట్స్ అమ్మకమునకు కలవు. మంచి వస్తు.లోన్ సౌకర్యం. సులభ వాయిదాల సౌకర్యం కలదు. Sri Gayathri Infra India PVT.Ltd. Ring RoadBeside, Spencers:Near Bhashyam School,Vizianagaram.Off:Phone:08922-277456 AJS-337396

FLAT FOR SALE

AA-BHOOMI మావద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ లభించును VZM కు అతి తక్కువ దూరంలో గల రామనారాణం టెంపుల్,గొట్లాం,నరవ,రోళ్లవాక నందు ప్లాట్స్ కలవు. R&B జంక్షన్,ప్లాట్ నెం.107, C.B కాలనీ,.9912355350 AJS-360338

WEDDING NEEDS

JSM Lighting's & Supplers : A to Z Decorations, D.J & Flying Systems Available.K.L.Puram, VZM. Contact: 9908254155, 9959339958 AJS-334878

శ్రీ లక్ష్మిగణపతి సప్లయర్స్. మీ వివాహాది శుభకార్యాలకు, పెళ్లిళ్లకు,సప్లయర్స్ లభించును. నీటిపారుదల ఆఫీస్ ఎదురుగా,ఎస్.కోట రోడ్, కణపాక,9676339913,8500133898 AJS-334948

FUNCTION HALL

విశ్వశాంతి క్షేత్రం అతీతమైన,మహిమాన్వితమైన, మహోన్నతమైన దైవాన్ని నేనే. నన్నునేనే అపరిమితంగా ప్రేమించుకుంటున్నాను. గురూజీ... అంతరంగ విజ్ఞానజ్యోతి. మీ వివాహాది శుభకార్యలకు సంప్రదించండి. NSR ఫంక్షన్‌హాల్.వుడ కాలనీ,దుప్పాడ రోడ్,విజయనగరం. సెల్:9533222278 AJS-337397

NMFTI/ద ఫిల్మ్ ఇనిస్టిట్యూట్

నటన మీ ప్రాణమా? దర్శకత్వం మీకిష్టమా? అయితే మీకోసమే నటన ,దర్శకత్వంలో ఉత్తమ శిక్షణనిచ్చి, మీ ప్రతిభని ప్రపంచానికి చూపడానికి తొలిసారిగా విజయనగరంలో NMFTI స్థాపించబడినది.నేడే చేరండి. సత్తా చాటండి. ఫోన్:9959690034,9573730479 AJS-382906

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



పాపను దత్తత ఇస్తున్న ఐసీడీఎస్ పీడీ రాబర్ట్సు

దత్తత పిల్లలను కంటికి రెప్పలా చూడాలి

● ఐసీడీఎస్ పీడీ రాబర్ట్సు

విజయనగరం రూరల్ : దత్తత తీసుకున్న చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత సంరక్షకులదే అని ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్సు అన్నారు. శనివారం ఆయన శిశుగృహాలోని ఏడు మాసాల చిన్నారిని అనంతపురం జిల్లాకు చెందిన ఎం.రాజశేఖర్, రాజ్యలక్ష్మి దంపతులకు అధికారికంగా దత్తత ఇచ్చారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ ఆరేళ్లలోపు చిన్నారులందరినీ శిశుగృహాలో ఉంచి, సంరక్షిస్తున్నామన్నారు. పిల్లలు లేని దంపతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి దత్తత ఇస్తామని చెప్పారు. ఆరేళ్లలోపు అనాథ బాలికలకు శిశుగృహ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ ఉషారాణి, డీసీపీయూ మేనేజర్ బీహెచ్ లక్ష్మి, శిశుగృహ మేనేజర్ పి.సింహాచలం, సోషల్ వర్కర్ శ్రీధర్ పాల్గొన్నారు.

పెద్ద మనుషుల ఒప్పందం ..

అమలుచేయండి

● ఎస్.కోట ఎంపీపీని మార్చకపోవడం అన్యాయం

● మండల సమావేశానికి మెజార్టీ సభ్యుల డుమ్మా

● ఎంపీపీ ఆశావహుడు రాయవరపు చంద్రశేఖర్

శృంగవరపుకోట: పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఎస్.కోట ఎంపీపీ మార్పు చేయకపోవడం అన్యాయమని అలుగుబల్లి ఎంపీటీసీ సభ్యుడు, ఎంపీపీ ఆశావహుడు రాయవరపు చంద్రశేఖర్ అన్నారు. సమయం మించిపోతున్నా పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. శనివారం ఆయన ఎస్.కోటలో విలేఖరులతో మాట్లాడారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి తనకు మద్దతుగా నిలిచిన సభ్యులతో కలసి గైర్హాజరై నిరసన తెలిపామన్నారు. పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు రాకుండానే వారి సంతకాలను రికార్డుల్లో పెట్టేశారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీ సభ్యుల మద్దతుతో మండల సమావేశాన్ని నడిపించారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేవరకు మండల పరిషత్ సమావేశాలకు వెళ్లమన్నారు.



చంద్రశేఖర్

ఎన్నికల సమయంలో రెడ్డి వెంకన్న.. తాను చెరో రెండేళ్లు ఎంపీపీ పదవి చేపట్టేందుకు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ లగుడు సింహాద్రి సమక్షంలో పెద్ద మనుషుల ఒప్పందం కుదిరిందన్నారు. అయితే గడువు ముగిసినా ఎంపీపీ మార్పునకు పార్టీ పెద్దలు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీ ఆవిర్భావం నుంచి నమ్ముకుని ఉన్న తనకు అన్యాయం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఇప్పటికైన నాయకులు పెద్ద మనుషుల ఒప్పందం అమలు చేయాలని కోరారు. ఈ బాధ్యత ఒప్పందం సమయంలో రాజీ కుదిర్చిన పార్టీ పెద్దలదేనన్నారు.

నేడు, రేపు గ్రూప్-3 పరీక్ష

● ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

కలెక్టరేట్: ఏపీపీఎస్సీ అధ్వర్యంలో గ్రూప్-3(పంచాయతీ కార్యదర్శుల పరీక్ష) జిల్లాలో ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని ఆరు కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. ఆన్‌లైన్ విధానం ద్వారా అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా పరీక్ష జరగనుంది. 3,150 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ముఖ్య పర్యవేక్షకులను నియమించారు. బొబ్బిలి, గాజులరేగ, జొన్నాడ, చెరుకుపల్లి, చింతలవలస ప్రాంతాల్లో పరీక్ష నిర్వహించనున్నారు.



'స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం..' అన్నాడో సినీ కవి. కష్టాల్లో శక్తినిచ్చి ముందుండి నడిపే వాడే స్నేహితుడు. తల్లి, తండ్రి, గురువు, దైవం తర్వాత విలువకట్టలేనిది స్నేహం. ఈ సృష్టిలో తీయనైనది స్నేహం... స్నేహానికి ఎల్లలు లేవు... జాతి, కుల, మతాలకు అతీతంగా సాగిపోతున్నారు. ఎంతో ఉన్నతమైన స్నేహానికి ఉన్న ప్రాధాన్యత చెప్పేందుకు ప్రత్యేకంగా ఏర్పాటైందే స్నేహితుల రోజు (ఫ్రెండ్ షిప్ డే).. దీన్ని ఏటా ఆగస్టు తొలి ఆదివారం నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' కథనం.



స్నేహ బంధం సుమగంధం!



ఇలా ఏర్పడింది...

తొలిసారి అమెరికాలో 1935 జాతీయ స్నేహితులు దినోత్సవం జరిగింది. అమెరికా ప్రభుత్వం 1935లో ఆగస్టు మొదటి శనివారం ఓ వ్యక్తిని చంపింది. ఈ మరణ వార్త విన్న అతని స్నేహితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు స్పందించిన ప్రభుత్వం వీరి స్నేహానికి గుర్తుగా అప్పటి నుంచి ఏటా ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకుంటున్నారు. అదిఇలా ప్రపంచవాప్తంగా విస్తరించింది. ఇంకో కథనం కూడా ఉంది... మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత చిన్నదేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం లేకపోవడాన్ని గుర్తించిన అమెరికా దీన్ని సరిదిద్దేందుకు ఆగస్టు మొదటి ఆదివారం జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించిందని చెబుతారు.

నేడు స్నేహితుల దినోత్సవం

(బొండపల్లి)

మానవ జీవన యాత్రలో ఎంతో మంది తారసపడుతుంటారు. విద్యార్థి దశ నుంచి ప్రారంభమైన, ఉద్యోగం, విశ్రాంతి దశలన్నింటా ఎంతో మంది కలుస్తారు. కాని అందులో కొందరే కలకాలం స్నేహితులుగా నిలుస్తారు. కష్టసుఖాల్లో తోడునీడగా వెన్నంటే ఉండి బరువు, బాధ్యతలను పంచుకునే బాంధవ్యం స్నేహానికే సాధ్యం. అందుకే శ్రీకృష్ణుడు-కుచేలుడు, దుర్యోధనుడు-కర్ణుడు వంటివారి స్నేహాన్ని మనపెద్దలు గుర్తుచేస్తుంటారు. స్నేహం గొప్పదనం వర్ణాలకు అందనిది. అందులో మాధుర్యం అనుభవించిన వారికే తెలుస్తుంది. అంతటి ఉన్నతమైన స్నేహానికి ఉన్నప్రాధాన్యతను చెప్పేందుకు ఏర్పడిందే స్నేహితుల దినోత్సవం.





పురాణ కాలం నుంచి...

పురాణాల నుంచే స్నేహ్ననికి ఎంతో ప్రాధాన్యత ఉంది. శ్రీకృష్ణుడు.. కుచేలుడు మధ్య స్నేహాన్ని పలువురు ఉదహరిస్తారు. చిన్నప్పుడు తనతో ఉన్న కుచేలుడు.. బీద వాడై.. కొద్దికాలం తర్వాత శ్రీకృష్ణుడు వద్దకు గుప్పెడు అటుకులు తీసుకువచ్చి.. తన స్నేహాన్ని వివరిస్తే.. అప్పుడు శ్రీకృష్ణుడు కుచేలుడిని అక్కున చేర్చుకుని తన స్నేహితుడు అడక్కుండానే ధన, ధాన్యాలను అందించి ఆ పేద బ్రాహ్మణుడు (కుచేలుడు)ను ఆదుకున్న సందర్భం ఇప్పటికీ పలువురు గుర్తుంచుకుంటారు. అలాగే దుర్యోదనుడు-కర్ణుడి స్నేహం.. ఇలా పురాన కాలం నుంచి కూడా స్నేహానికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

ఆకట్టుకునేలా బ్యాండ్లు



ఈ ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకోవడం 1970 నుంచి ప్రారంభమైంది. అమెరికాలో టీనేజ్ పిల్లలు స్నేహానికి గుర్తుగా దారాలతో చేసిన బ్యాండ్‌లను కట్టుకునేవారు. ఇది కాలానుగుణంగా అన్ని దేశాలకు వ్యాపించింది. నేడు రకరకాలుగా దారం, చెక్క, బ్యాండ్, బ్రాస్‌లెట్లు వచ్చాయి. మార్కెట్‌లోని ఆధునికత సంతరించుకుని డాగ్‌డిస్, రాగ్‌రగ్, డైమంగ్ అల్ఫా, ఏంజిల్ వంటి సుమారు 150కి పైగా బ్రాండ్లు మార్కెట్‌లో దొరుకుతున్నాయి. పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో వ్యాపారులు ఈ బ్యాండ్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ఈ బ్యాండ్లు ఉన్నాయి.



ఆన్‌లైన్ స్నేహాలు

ఇంటర్‌నెట్ వినియోగం గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడంతో పలువురు ఆన్‌లైన్ స్నేహాలపై మక్కువ చూపుతున్నారు. ఇటువంటి వారికోసం ఇంటర్‌నెట్‌లో రకరకాల వారధులు అందుబాటులో ఉన్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ తదితర ఆన్‌లైన్ వేదికలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సామాజిక ఇంటర్‌నెట్ అనుసంధాన వేదిక వినియోగించడం సులభం కావడంతో ఈ వినియోగదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు.

తస్మాత్ జాగ్రత్త

- ఎలాంటి వారితో స్నేహం చేయాలో తెలుసుకోవాలి. ఎటువంటి వారిని స్నేహానికి దూరంగా ఉంచాలో కూడా తెలుసుకోవడం ముఖ్యం. కళాశాల జీవనంలో అలాంటి వారిని కేవలం పరిచయస్థులుగా పరిమితం చేయడం మంచిది.
- సమాజంలో, విద్యాసంస్థల్లో మంచి వ్యక్తిగా రాణింపు లేకపోయినా చెడ్డవ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకుంటున్న వారితో ప్రమాదం.
- వినోదాలను అలవాటుగా మార్చుకొని విలాసాలతో సంతోషంగా గడపాలనుకునే వారితో దూరంగా ఉండడం మేలు.
- అతిచొరవతో సన్నిహితంగా మెలిగేవారిని కొద్దికాలమైనా పరిశీలించాలి. లేకుంటే లేనిపోని ఇబ్బందులు తప్పవు.
- భవిష్యత్‌పై లక్ష్యం లేకుండా కేవలం భౌతికమైన వేషభాషలతో అందర్నీ ఆకట్టుకునే ప్రయత్నం చేసేవారికి దూరంగా ఉండాలి. లేని నాయకత్వాన్ని మీదేసుకొని గుర్తింపుకోసం పాకులాడే వారిని వీలైనంత దూరంగా ఉంచడం అవసరం.
- అధికంగా ఖర్చు చేయడమో, ఖర్చు చేయించడమో చేసేవారు తమతో పాటు మిత్రులను కూడా ఇబ్బందులపాలు చేస్తారు.
- నేరప్రవృత్తి, వ్యసనాలపై ఆసక్తి ఉన్నవారిని స్నేహితులుగా మార్చుకుంటే తప్పకుండా ఆ ప్రభావానికి లోనై ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు.

స్నేహం కావాలి.. జీవన సోపానం

సరైన స్నేహం బహుముఖ ప్రయోజనాలను అందించే జీవన సోపానంగా నిలుస్తుంది. పరిచయం చెలిమిగా మారే ముందే కొన్ని మెలకువలు పాటించి జాగ్రత్తలు తీసుకుంటే అది జీవితాంతం నిలిచి ఉంటుంది. అందుకు మనలోనూ, మనం స్నేహం చేసేవారిలోనూ కొన్ని గుణాలు ఉండడం ఆవశ్యం.

- విద్యార్థి దశలో చదువే ప్రధాన వ్యాపకంతో ఉన్న వారే మంచిమిత్రులు అవుతారు.
- భావసారూప్యత చాలా అవసరం. తాత్కాలిక ప్రయోజనాల కోసం అలాంటి సారుప్యతను నటించడం కాకుండా హృదయ పూర్వకంగా కలిసిపోయే వారే స్నేహమాధుర్యాన్ని అందించగలుగుతారు.
- ఉత్తమమైన లక్ష్యాల కోసం అలుపెరుగని కృషి చేసేవారితో లభించే పరిచయం ఉన్నతమైన స్ఫూర్తిని ఇచ్చి మార్గదర్శకంగా నిలుస్తుంది.
- మానవత్వం, సున్నితత్వం, కృతజ్ఞత, పశ్చాత్తాపం, సంస్కారం, సహకార గుణం ఉన్న వారు మంచి మిత్రులుగా రాణిస్తారు.
- స్నేహితులను ధైర్యంగా తమ అమ్మ,నాన్నలకు పరిచయం చేసేలా ఏర్పరచుకోవాలి. తల్లిదండ్రులను తృణీకరించని వ్యక్తులే దీనికి అర్హులు.
- తమ భావాలను విలువనిస్తూనే ఎదుటివారిని గౌరవించే వారే అరమరికలు లేని స్నేహంతో అందరికీ ఆనందాన్ని పంచగలుగుతారు.
- పేదైనా, సంపన్నుడైనా గుణ సంపద కలిగిన వ్యక్తితో సహచర్యం, సహజీవనం జీవితంలో పశ్చాత్తాపానికి తావులేకుండా చేస్తుంది.
- చెడుకు ప్రభావితం కాకుండా, మంచి విషయంలో ఇతరులను ప్రభావితం చేయగలిగి శ్రేయోభిలాషిగా ఉన్న వ్యక్తి ఉత్తమ స్నేహితుడిగా రాణిస్తాడు.

తల్లిదండ్రుల బాధ్యత

- తమ పిల్లల స్నేహితులు ఎలాంటివారో నిశితంగా పరిశీలిస్తూ ఉండాలి.
- నేడు యువతీయువకుల్లో మొబైల్, నెట్ చాటింగ్ ఎక్కువగా ఉంటోంది. వారు ఎవరితో చాటింగ్ చేస్తున్నారో గమనించి జాగ్రత్తలు తీసుకోవాలి.
- చదువుకన్నా.. ఇతర వాటికి అధిక సమయం కేటాయిస్తుంటే పిల్లలకు చదువు, లక్ష్యాలు నిర్ధేశించి ఆ దిశగా దృష్టి సారించేలా చూడాలి.
- పిల్లలు చెడ్డ వారితో స్నేహం చేస్తే వారించాలి.
- ఫ్రెండ్స్‌తో పార్టీలకు డబ్బులిచ్చి ప్రోత్సహించొద్దు.





- చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయిన మల్లీశ్వరి
- చెల్లెళ్లు, నానమ్మ, తాతయ్యలకు అండగా..
- కాయకష్టంతో పోషిస్తున్న చిన్నారి..

అమ్మనాన్నల మరణంతో అన్నీ తానైన ఓ అక్క గాధ.... పలకా బలపం పట్టాల్సిన చేతులతో గుణపం పట్టింది... కలం అందుకోవాల్సిన చిట్టి చేతుల్లోకి హలం వచ్చింది... వారి కుటుంబాన్ని విధి వెక్కిరించడంతో ఒకే రోజున తల్లిదండ్రులు తిరిగిరాని లోకానికి వెళ్లిపోయారు. దీంతో ఆ చిన్నారి బడిమానేసి కుటుంబ బరువు, బాధ్యతలను తన భుజాలపై వేసుకుంది. ఆరుపదులు దాటిన తాతయ్య, నాన్నమ్మల బరువు కూడా తనమీదే పడింది. దీంతో నేనున్నానంటూ కుటుంబానికి భరోసాగా మారింది. చెల్లెళ్లను చదివిస్తూ మురిసిపోయింది. చెల్లెళ్లకు అమ్మగా... వృద్ధులకు కొడుకుగా సేవలందిస్తూ అన్నీ తానైన... ఓ చిన్నారి అంతులేని కథే ఇది...

చెల్లెళ్లకు.. అన్నీ తానై..



వంటచెరుకు కోసం గొడ్డలి పట్టిన మల్లీశ్వరి

విజయనగరం (ఆంధ్రజ్యోతి)

గజపతినగరం మండలం గంగచోళ్లపెంట గ్రామానికి చెందిన గొంప రాము, పాపమ్మ భార్యభర్తలు. వీరికి నలుగురు కుమార్తెలు. నాగమణి, మల్లీశ్వరి, లక్ష్మి, మంగ కూలీ నాలీ చేసుకునే ఈ దంపతులు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆశపడ్డారు. ఇంతలో పెద్దమ్మాయి నాగమణికి వివాహం కుదరడంతో చదువును మధ్యలో ఆపేసి పెళ్లి చేసి అత్తవారింటికి పంపించారు. మిగిలిన ముగ్గురు కుమార్తెలను చదివిస్తూ వచ్చారు. మల్లీశ్వరి పదో తరగతి మధ్యలోనే ఆపేసింది. లక్ష్మి ఎనిమిదవ తరగతి, మంగ ఐదో తరగతి చుదువుతున్నారు. సజావుగా సాగుతున్న ఈ కుటుంబంపై విధి కన్నెర్ర చేసింది. రాము, పాపమ్మ దంపతులు కామెర్లు వ్యాధి సోకడంతో ఏడాది కిందట ఇద్దరూ ఒకేరోజు మృత్యువాత పడ్డారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఇంటికి పెద్దగా నిలచి తమ పోషణ చూసుకుంటాడనుకున్న కొడుకు చనిపోవడంతో రాము తల్లిదండ్రులు దుఃఖానికి అంతే లేకుండా పోయింది. ప్రతీ రోజు పాఠశాలల నుంచి ఇంటికి వచ్చే సమయానికి గారాభంగా పిలచి అక్కున చేర్చుకునే తల్లిదండ్రులు ఇక లేరన్న నిజం ఆ ముగ్గురు పిల్లలను కలచివేస్తోంది. ఆరు పదులు దాటిన వృద్ధులు, ముగ్గురు ఆడపిల్లల పరిస్థితి ఏంటనీ బంధువులు, స్థానికులు నిట్టూర్చారు. ఈ క్రమంలో కుటుంబ బరువు, బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసుకుంది మల్లీశ్వరి. ఉన్నత చదువులు చదివించాలనే తన తల్లిదండ్రుల ఆశను కొంతైనా నెరవేరేలా ముందుకు సాగింది. తాను చదువు మానేసి రోజు కూలీగా మారి చెల్లెలను చదివిస్తుంది. నేనున్నానని భరోసా నిస్తూ కుటుంబానికి అండగా నిలిచింది.



చెల్లెళ్లకు జడవేస్తూ...

మనసారా ఏడవాలని ఉంది

● మల్లీశ్వరి

ఎంతో అల్లారు ముద్దుగా చూసుకునే అమ్మ,నాన్న ఒకే రోజు చనిపోవడం జీవితం అంటే భయం వేసింది. నాతోపాటు ఇద్దరు చెల్లెళ్లు, తాతయ్య, నాన్నమ్మలకు దిక్కెవరంటూ నిట్టూర్చాను. ఈ విషయం గుర్తుకు వచ్చేటప్పుడల్లా మనసారా ఏడ్వాలని ఉండేది. నేను ఏడిస్తే ఎక్కడ నా చెల్లెళ్లు, నాన్నమ్మ, తాతయ్య బాధపడతారోనని అప్పుడప్పుడు చీకటి గదిలోకి వెళ్లి ఏడ్చే దాన్ని. దేవుడా మాకు దిక్కెవరంటూ ఎన్నో సార్లు గుండెలు పగిలేలా ఏడ్చిన రోజులు ఉన్నాయి. నా చెల్లెళ్లను బాగా చదివించాలని నిర్ణయించుకున్నాను. కొంతమంది పెద్దలు వీరిని చదివించేందుకు ముందుకు వచ్చారు. కాని వారు నన్ను వదిలి ఉండలేక నాతో పాటే ఉండిపోయారు. కూలి పనులు చేసుకుంటూ నా కుటుంబాన్ని పోషిస్తున్నాను.

పోషణ కష్టంగా ఉంది...

నా కుటుంబంలో మిగిలింది నాతో పాటుగా ఐదు మందిమి. వీరి పోషణ , చెల్లెళ్ల చదువులు, నాన్నమ్మ, తాతయ్యల ఆరోగ్య స్థితిగతులు నా కష్టంతోనే నెట్టుకొస్తున్నాను. ఒక్కోసారి కడుపు నిండా తినే పరిస్థితి కూడా ఉండదు.

భారమయ్యాం..

తమ కష్ట, సుఖాలను చూసుకుంటూ పోషిస్తారనుకునే కొడుకు, కోడలు మా కళ్ల ముందే తనువు చాలించారు. మా భారం మల్లీశ్వరిపై పడింది. ఆ భగవంతుడు మాకు ఎప్పుడు ఈ కష్టాల నుంచి బయటపడేస్తాడోనని ప్రార్థిస్తున్నాం.

- తాతయ్య, నాన్నమ్మ

అక్క కాదు.. అమ్మ

అమ్మనాన్న చనిపోయిన తర్వాత మల్లీశ్వరి అక్క అష్టకష్టాలు పడుతూ మమ్మల్ని పోషిస్తుంది. మేము కూడా తనతోపాటు కూలీకి వెళ్లి సాయంగా నిలుద్దాం అనుకుంటే చిన్నపిల్లలు మీరేం పని చేయగలరని మమ్మల్ని పనిలో పెట్టుకోవడం లేదు. దీంతో అక్క తెచ్చే కూలీ డబ్బులతోనే కుటుంబ పోషణ సాగుతుంది. అమ్మలేని లోటు మాకు ఏనాడు అక్క కనిపించనివ్వలేదు.

- చెల్లెళ్లు లక్ష్మి, మంగ

దాతలు సాయపడాలి



బడికి వెళ్లే వయసులోనే కన్నతల్లిదండ్రులను పోగొట్టుకుని కుటుంబానికి అండగా నిలిచి వారిని పోషిస్తున్న మల్లీశ్వరి కష్టాలు చూస్తుంటే జాలేస్తుంది. తల్లిదండ్రులు చనిపోయిన నుంచి వారి ఆర్థిక పరిస్థితి తలకిందులైంది. కొంతమంది వారికి తోచిన సాయం చేశారు. మరికొంతమంది ముందుకు వచ్చి వారిని ఆదుకుంటే మంచిది.

- పి.సత్యం, గ్రామస్థుడు

- స్వయంగా ఉపాధిని సృష్టించుకుంటున్న గిరిజనులు
- రోజుకు సునాయాసంగా రూ.400 సంపాదిస్తున్నవైనం

కొండను పిండిచేస్తూ..

(కురుపాం రూరల్)

ఇటీవల కాలంలో రాళ్లను కొట్టి బిల్డింగ్ మెటీరియల్ అందజేసే పనిలో గిరిజనులు అధిక సంఖ్యలో నిమగ్నమవుతున్నారు. ఎటువంటి భూములు లేనివారు, ఉపాధి కోసం వలసలు వెళ్లేందుకు ఇష్టపడనివారు, ఇంట్లో ముసలి తల్లిదండ్రులు ఉండేవారు ఇలా చాలామంది స్థానికంగా ఉండి తమ ఉపాధిని తామే సృష్టించుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కడికక్కడే కొండలు ఉన్నాయి. వీటిని సేకరించి ఓ చోట చేర్చి 40 ఎంఎం, 20 ఎంఎం, ఇంకా పునాది రాళ్ల సైజుల్లో రాళ్లను కొట్టి ఉపాధిని పొందుతున్నారు. మరికొందరు గిరిజనులు కొండ ప్రాంతాల్లో ఉండే నాపరాళ్లకు మంటపెట్టి వేడిచేసి రాళ్లు పగిలేలా చేస్తారు. వచ్చే రాతి అచ్చులను వారికి కావలిసిన చిప్స్ రూపంలోకి మారుస్తారు. రాళ్లను పగలు గొట్టడానికి గిరిజనులు ఎలాంటి మందుగుండును వినియోగించరు. కేవలం రాతిని వేడి చేయడం తోనే వారికి కావలసిన రా మెటీరియల్ సంపాదిస్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విరివిగి ప్రభుత్వ భవనాలు, రిటైనింగ్ గోడలు, కల్వర్టులు, రిజర్వాయర్ల రిపేర్లు, గృహ నిర్మాణాలు వంటివి అధికంగా జరుగుతుండటంతో నిర్మాణాలకు అవసరమైన మెటల్, చిప్స్‌కు గిరాకీ ఉంది. మెటల్ యూనిట్ ఒక్కంటికి రూ. 1500, చిప్స్ ఒక యూనిట్ రూ.4,500లకు విక్రయిస్తున్నారు. కురుపాం వస్తేగాని దొరకని మెటీరియల్ స్థానికంగా దొరకుతుండటంతో వినియోగదారులు సైతం ఆనందంగా మెటీరియల్ కొనుగోలు చేస్తున్నారు. చేసుకున్న వారికి చేసుకున్నంత పని అందుబాటులో ఉంటుందనీ, కూలీ పనులు కోసం ఎవరినీ ప్రాధేయపడనవసరం లేకుండా తమ శక్తి మేరకు మెటీరియల్ సప్లయ్ చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. పని ప్రదేశంలో పందిర్లు వేసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకూ గిరిజనులు ఇంటిల్లిపాదీ కష్టించి పనిచేసి ఒక్కొక్కరు రూ.400 వరకు ఆర్జిస్తున్నారు. గిరిజనులు రాళ్ల కొట్టే పని చేపట్టడంతో వారికి ఉపాధి దొరకడమే కాకుండా స్థానికులకు బిల్డింగ్ మెటీరియల్ అందుబాటులోకి వచ్చింది. రాళ్ల కొట్టే పనిలో మంచి ఉపాధి ఉందని భావించిన గిరిజనులు మరింత మంది రాళ్ల కొట్టే పనిని చేపడుతున్నారు.



రాళ్లు కొట్టే పనిలో నిమగ్నమైన గిరిజనులు

కరువు మండలాలకు ప్రోత్సాహం!

- పెట్టుబడి రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- జిల్లాకు రూ.3.26 కోట్లు విడుదల
- రైతుల ఖాతాల్లో నగదు జమ



డెంకాడ మండలంలో ఎండిపోయిన వరినారు

కలెక్టరేట్: జిల్లాలో గత ఏడాది వర్షాభావం వల్ల దెబ్బతిన్న ఆరు మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించింది. వీటికి ప్రభుత్వం పెట్టుబడి రాయితీని విడుదల చేసింది. జిల్లాకు రూ.3.26 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనిధులను రైతు బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

2016 ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావంతో జిల్లాలోని కొత్తవలస, వేపాడ, విజయనగరం, మెంటాడ, గంట్యాడ, దత్తిరాజేరు మండలాల్లోని 7357 హెక్టార్లలోని 2116 మంది రైతులకు సంబంధించి వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. 33శాతం కంటే ఎక్కువగా పంటకు నష్టం రావంతో జిల్లా వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. దీంతో ప్రభుత్వం ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. అప్పటిలో దెబ్బతిన్న పంట భూము లను గ్రామ రెవెన్యూ కార్యదర్శి, ఎంపీఈవోలు పరిశీలన చేశారు. పంట దెబ్బతిన్న రైతులను గుర్తించి గ్రామాల వారీగా సభలు కూడా నిర్వహించారు. తరువాత ఆయా మండలాలను కేంద్రం నుంచి వచ్చిన బృంద సభ్యులు కూడా పరిశీలించారు. దీంతో ప్రభుత్వం ఆరు మండలాలకు పెట్టుబడి రాయితీ కింద రూ.3.26కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మంజూరైన నిధులు నేరుగా జిల్లా ఖజానా కార్యాలయానికి వస్తాయి. అక్కడ నుంచి నేరుగా బ్యాంకులు అందజేస్తారు. బ్యాంకు అధికారులు ఆధార్ అనుసంధానం ద్వారా రైతుల ఖాతాలకు ఈ పరిహారాన్ని జమ చేస్తారు.

మండలాల వారీగా దెబ్బతిన్న వరి పంట వివరాలు



గతఏడాది వేపాడ మండలంలో 488.548 హెక్టార్లలో 995 మంది రైతులకు చెందిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొత్తవలస మండలంలో 1772 మంది రైతులకు సంబంధించి 518.74 హెక్టార్లలో, మెంటాడలో 934 మంది రైతులకు చెందిన 168.76 హెక్టార్లలో, దత్తిరాజేరు మండలంలో 1156 మందికి చెందిన 290 హెక్టార్లలో, విజయనగరం మండలంలో 179 మందికి చెందిన 70.12 హెక్టార్లలో, గంట్యాడ మండలానికి సంబంధించి 2321మంది రైతులకు సంబంధించి 580 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారులు గుర్తించారు.

జీవ ఎరువులతో నాణ్యమైన పంటలు

- రైతు శిక్షణ కేంద్రం డీడీ శ్రీనివాసరావు

గంట్యాడ: జీవ ఎరువులతో నాణ్యమైన పంటలు పొందవచ్చని రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరక్టర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. శనివారం పెంటశ్రీరాంపురం గ్రామంలోని రైతులకు వరిలో ఉత్పాదకత పెంచే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పులకు అనుకూలంగా రసాయనిక ఎరువులు వాడటంతో పంట దెబ్బతినడంతో పాటు డబ్బులు కూడా వృథా అవుతోందన్నారు. సేంద్రియ, జీవ ఎరువులు వినియోగించడంతో పురుగులు నివారణతో పాటు మంచి దిగుబడి వస్తుందని చెప్పారు. డ్రమ్ సీడర్, శ్రీ సాగు చేయాలన్నారు. సాగుపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ విజయ, ఏడీఏ ఆర్.శ్రీనివాసరావు, ఎంపీపీ దేవుడమ్మ, సర్పంచ్ చప్ప గౌరి, మండల వ్యవసాయ అధికారి హర్షలత, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకురావాలి

కలెక్టరేట్: గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కలెక్టరు వివేక్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచిం చారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లకు 174.60 లక్షలు విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకూ 70,581 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికాగా, 17,747 వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. 174.65 లక్షలు చెల్లించాల్సివుందని తెలిపారు. నిర్మాణం చేసుకున్న మరుగుదొడ్లకు నిధుల సమస్య లేదని వెల్లడించారు.

లింకు కాలువలతో చెరువులకు నీరు

- జేఈ సతీష్‌బాబు

నెల్లిమర్ల: లింకు కాలువల ద్వారా చెరువులను నింపి రైతుల సాగు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తోటపల్లి రిజర్వాయర్ జేఈ సతీష్‌బాబు అన్నారు. తోటపల్లి కాలువ నీటిని శనివారం ఆయన విడుదల చేశారు. కాలువ నీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తమ్మాపురం వద్ద విలేఖరులతో మాట్లాడారు. తోటపల్లి కాలువ నీటిని లింకు కాల్వల ద్వారా చెరువులకు మళ్లిస్తున్నట్లు వివరించారు. ఈ నీటితో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పంటల సాగు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రాంత రైతులకు తోటపల్లి కాలువ వరమని చెప్పారు. కాలువలను విస్తరించడం వల్ల మారుమూల గ్రామాలకు చెందిన చెరువులకు సైతం సాగునీరు అందుతున్నదని చెప్పారు. ఈ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



లింకు కాలువ ద్వారా వెళుతున్న తోటపల్లి నీరు

ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై నిర్లక్ష్యం

- లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి

దాసన్నపేట: ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కుంటున్న సాగు, తాగునీటి సమస్యకు శాశ్వతపరిష్కారం చూపే ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్లక్ష్యం చూపుతున్నారని లోక్‌సత్తాపార్టీ రాష్ట్రఅధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ఆధ్వర్యంలోని పార్టీ సీనియర్ నాయకులు అందరు కలిసి గురు, శుక్రవారాల్లో పోలవరం ప్రాజెక్టును సందర్శించామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వహణతో పాటు, ఎడమ కాలువ పనులు అసలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఎడమ కాలువతో పాటు అనుసంధానమయ్యే ఉత్తరాంధ్ర, సుజలస్రవంతి పూర్తయితే విశాఖపట్నంలో 3.21 లక్షలు ఎకరాలు, విజయనగరం జిల్లాల్లో 3.94 లక్షలు ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలో 0.85 లక్షలు ఎకరాలకు సాగునీరు, 1200 గ్రామాలకు తాగునీరు లభిస్తుందన్నారు. ఎడమ కాలువ పనులు 50 కిలోమీటర్లు పూర్తి చేయాల్సి ఉన్న నేటికీ ప్రారంభించలేదని తెలిపారు. 2009లో ఈప్రాజెక్టుకు రూ.7214.10 కోట్లు వ్యయం కాగలదని పాలకులు అంచనా వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన రాజకీయ అవసరాల కోసమే పట్టిసీమను రూపొందించారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర సమస్యలపై ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రభుత్వం పై తీవ్ర ఒత్తిడి తేవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. సమావేశంలో ఎ.నాగభూషణం, టి.కోటేశ్వరరావు, సిమ్మశ్రీను. ఎర్నిబాబు, వెంకటేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతున్న బాబ్జీ, తదితరులు

సమాచారం

నేడు హైవే విస్తరణ పనులకు శంకుస్థాపన

బొబ్బిలి: బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి శ్రీలక్ష్మి శ్రీనివాస జూట్ మిల్లు వరకు ఉన్న 32వ రాష్ట్రీయ రహదారి విస్తరణ పనులను కేంద్రమంత్రి అశోకగజపతిరాజు ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభించనున్నారు. రోడ్డ విస్తరణపై మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతావల్లి కేంద్ర మంత్రి అశోక్ దృష్టికి తీసుకువెళ్లడంతో రూ.2.20కోట్లు మంజూరు చేశారు. ఈ పనులను కేంద్ర మంత్రితోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. 60అడుగుల రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటుతో పాటు మొక్కలు నాటనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి సుజయకృష్ణరంగారావుతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనున్నారు.

నేడు కుల నిర్మూలన పోరాట సదస్సు

కొత్తవలస: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని షాదీఖానాలో ఆదివారం ఉదయం 10 గంటలకు కుల నిర్మూలనా పోరాట కర్తవ్యాలపై రాష్ట్ర సదస్సు ఉంటుందని ఏఐకేఎం రాష్ట్ర నాయకుడు ఎం.దేముడుబాబు తెలిపారు. గరగపర్రు దళితుల వెలివేత, దేవరపల్లి దళితులను భూముల నుంచి గెంటివేత, ఆగిరిపల్లి దళితులపై అక్రమకేసులను నిరసిస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈసదస్సు ఐఎఫ్‌టీయు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున దళితులు హాజరు కావాలన్నారు.

'వేద' యాజమాన్యంతో చర్చలు వాయిదా

పూసపాటిరేగ: వేదాపరిశ్రమ యాజమాన్యం, కార్మికులకు మధ్య చర్చ ఈనెల 19వ తేదీకి వాయిదా పడింది. శనివారం డీసీ ఎల్ కార్యాలయం జరిగిన చర్చల్లో లేబర్ ఆఫీసర్, యాజమాన్యం, కార్మికులు పాల్గొన్నారు. వేదాబయోఫ్యూయల్ పరిశ్రమకు సంబంధించిన వారిగా ఉద్యోగాలకు తీసుకొని వేద రిసోర్సుపేరున అపాయింట్ మెంట్ పత్రాలను అందజేస్తున్నారంటూ కార్మికులు అధికారుల దృష్టికి తెచ్చారు. యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ వీరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిశ్రమ భావించలేదని, శాశ్వత ఉద్యోగులుగానే భావిస్తున్నామని తెలియజేశారు. ఈవిషయంపై ఇరువురి మధ్య చర్చ సాగింది. ఈవిషయమై చర్చించుకునేందుకు సమయం ఇవ్వాలని లేబర్ ఆఫీసర్‌ను కోరడంతో ఆయన 19వ తేదీకి చర్చలను వాయిదా వేశారు. ఈచర్చలలో పరిశ్రమ ప్రతినిధులు మూర్తి, ఏఐఎఫ్‌టీయు నాయకుడు గణేష్‌పాండా, కార్మికులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల విలీనానికి ప్రభుత్వం సుముఖం: ఎమ్మెల్సీ గాదె

దాసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలల విలీనానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో సిబ్బంది ఎదుర్కొంటున్న జీతాలు, సర్వీసు రూల్స్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఇటీవల జరిగిన కెబినెట్ సమావేశంలో ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది జీతాల చెల్లింపు బాధ్యతలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. పాఠశాలల విలీనం చేసుకోవడానికి ముఖ్యమంత్రి నోట్ తయారు చేసేందుకు అధికారులను ఆదేశించారన్నారు.

వసతి గృహాల్లో పోలీస్ సేవలు

విజయనగరం క్రైం: ఎస్పీ పాలరాజు ఆదేశాలతో జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను దత్తత తీసుకుంటున్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో వసతుల కల్పన, బోధన, శుభ్రత, భోజన ఏర్పాట్లను అధికారులు పరిశీలిస్తారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడి మెరుగైన వసతులు అందించేలా చర్యలు తీసుకుంటారు. ఈకార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా విజయనగరం వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ పట్టణంలోని చెవిటి, మూగ విద్యార్థుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బిస్కెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. జిల్లా వ్యాప్తంగా బొబ్బిలి, గజపతినగరం, రామభద్రపురం, ఎస్.కోట, కొత్తవలస, కురుపాం ప్రాంతాల్లో ఆయా పోలీస్‌స్టేషన్ అధికారులు వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.



విద్యార్థినులకు మిఠాయిలు ఇస్తున్న సీఐ చంద్రశేఖర్

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్జె కౌంటీని పుష నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝాంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాదలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.

అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డాక్టర్.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష




ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనేట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంకులు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ



ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సిన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్



మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్, మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలి, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.

● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: **పరిశ్రమ సామర్థ్యం:** గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.



Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465

2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894


3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45

4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785

5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	P	Q
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these

7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these

8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these

9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these

10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220

12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324

13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these

14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these

15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these

16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these

17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
$\Rightarrow 175 - 320 + ? = 60$
$\Rightarrow ? = 320 + 60 - 175 = 205$

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
$= 127.25 + 618 = 745.25 \approx 744$

3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
$\approx 50 \times 27 \div 30 = 45$

4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
$\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
$= \frac{1}{7}(6785 + 996.44)$
$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$

5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.

7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.

8. (2) Required average
$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.

9. (4) Required average
$= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km

10. (2) Required difference
$= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20

12. (1) The number series is :
$1^3 + 7^2 = 50$
$2^3 + 6^2 = 44$
$3^3 + 5^2 = 52$
$4^3 + 4^2 = 80$
$5^3 + 3^2 = 134$
$6^3 + 2^2 = 220$
$7^3 + 1^2 =$ **344**

13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :
$220 + (1)^3 = 219$
$219 + (2)^3 = 223$
$223 + (-3)^3 = 196$
$196 + (4)^3 = 212$
$212 + (-5)^3 =$ **87**

15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
$\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
$\Rightarrow a : b = 1 : 1$

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount $= \frac{61}{25} \times 15000 = ₹\ 36600$
Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
$\Rightarrow 8(2a - b) = 60$
$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\, b \geq 2\, a$
$\Rightarrow b \geq \frac{4a}{3}$
Thus, minimum $b = \frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
$\Rightarrow a = \frac{45}{4}$ litres/min
$= 4 \times \frac{45}{12} = 15$ litres/min
Thus, $b = \frac{4a}{3}$

Jobs ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: 77

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 50

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

పశు వైద్యశాలలో మొక్కలు నాటిన సర్పంచ్

కురుపాం రూరల్ : వనం-మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక పశువైద్య కేంద్రంలో సర్పంచ్ పువ్వల పద్మావతి పలు మొక్కలు నాటారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పశు వైద్య సిబ్బందికి సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కేంద్రం ఉద్యోగి అఖిలేష్, అటవీ సిబ్బంది కార్యక్రమంలో ఉన్నారు.



మొక్కలు నాటుతున్న సర్పంచ్ పద్మావతి

కళాశాలను సందర్శించిన పరీక్షల నియంత్రణాధికారి



రికార్డులను పరిశీలిస్తున్న ఆడిట్ బృందం

చినమేరంగి (జియ్యమ్మవలస) : మండలంలో చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ఎల్ఆర్ బాబాజీ సందర్శించారు. గతంలో ఇక్కడ నాలుగున్నరేళ్లు కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. కళాశాల ఉపాధ్యాయులతో కాసేపు మాట్లాడి గత స్మృతులను గుర్తు చేశారు. ఈయన పనిచేసినకాలంలో రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై ఆడిట్ చేసేందుకు నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరావు, విశాఖ జిల్లా సబ్బవరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.విజయప్రభ, డీవీఈవో కార్యాలయం నుంచి యూడీసీ ఉమామహేశ్వరరావులు వచ్చారు. వీరు రికార్డులను పరిశీలించారు. ఈ నెలాఖరున కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ ఆడిట్ చేస్తున్నట్లు ఆడిట్ బృందం తెలిపారు. రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు, సీనియర్ సహాయకులు కృష్ణమూర్తినాయుడు పాల్గొన్నారు.

తోటపల్లిలో ప్రత్యేక పూజలు

తోటపల్లి (గరుగుబిల్లి) : తోటపల్లి శ్రీవెంకటేశ్వర, కోదండరామస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దేవాలయాల్లో సుప్రభాత సేవ, నిత్యారాధన, విశేష హోమాలు, మంగళా శాసనములు, శాత్తు ముర్రై, చరిత్ర పఠనం, పుణ్యాహ వాచనంతో పాటు పలు పూజలను ఆలయ అర్చకులు వీవీ అప్పలాచార్యులు, పి.గోపాలకృష్ణమాచార్యులు, కె.శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.



స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

రేపు దేవాలయాలు మూసివేత

ఈనెల 7న చంద్రగ్రహణం సందర్భంగా శ్రీవెంకటేశ్వర, కోదండరామస్వామి ఉభయ దేవాలయాలను మూసివేయనున్నట్లు ఆలయ ఈవో వి.ప్రకాశరావు తెలిపారు. సోమవారం సాయంత్రం మూసివేసి, తదుపరి 8న సంప్రోక్ష చర్యలు చేపట్టిన అనంతరం భక్తులకు సర్వ దర్శనం కల్పిస్తామన్నారు.

తల్లిపాలు బిడ్డకు సంజీవిని



మాట్లాడుతున్న పీవో రాజ్యలక్ష్మి

వనజ (జియ్యమ్మవలస) : తల్లిపాలు పుట్టిన బిడ్డకు సంజీవని అని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.రాజ్యలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆమె జియ్యమ్మవలస సెక్టార్ పరిధిలోని వనజలో సర్పంచ్ బిడ్డిక సత్తెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. మొదట మూడు రోజులు తల్లికి వస్తున్న ముర్రుపాలులో విటమిన్-ఎ ఉంటుందని, వ్యాధి నిరోధక శక్తి పిల్లలకు కలుగుతుందన్నారు. తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణులకు పూర్తి అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించేదెప్పుడు..?

● అధికారులను నిలదీసిన లబ్ధిదారులు



ఉపాధి హామీ ఏపీవోను నిలదీస్తున్న లబ్ధిదారులు

కొమరాడ : మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని కొట్టు గ్రామస్థులు అధికారులను నిలదీశారు. శనివారం ఎంపీపీ ఎన్.ప్రియాంక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఉపాధి హామీ పథకంపై చర్చ జరుగుతున్న సమయంలో సుమారు పదిహేను మంది సమావేశంలోకి చొచ్చుకువచ్చి ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జనార్ధన్‌ను నిలదీశారు. తాము ఏడాది కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా బిల్లులు చెల్లించడం లేదన్నారు. గ్రామంలో 30 మందికి జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని మూడు నెలలు కావస్తున్నా నేటికీ మంజూరు చేయలేదని మాదలంగి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు నిలదీశారు. దీనిపై కొద్దిసేపు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, టీఏతో లబ్ధిదారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలో ఎంపీపీ కలుగజేసుకుని సమావేశంలోకి చొచ్చుకు రావడం ఏమిటని, తక్షణమే బయటకు వెళ్లాలని కోరారు. అనంతరం సభ్యులు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను ప్రస్తావించారు. దీనిపై ఎంపీడీవో కె.విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు సమాచారం లేకుండా వెలుగు ఏపీఎం ఇష్టారాజ్యంగా స్త్రీనిధిని అడ్వాన్స్‌లుగా చెల్లించారని, దీనివల్ల కొంత సమస్య ఉందన్నారు. దీనిపై వెలుగు ఏపీఎం వెంకటకిశోర్ కలుగజేసుకుని ఎంపీడీవోకు తెలియకుండా స్త్రీనిధి అడ్వాన్సులు ఇస్తే తిరిగి మండల సమాఖ్య ఖాతా (స్త్రీనిధి)కు ఎంపీడీవో ఎఫ్‌టీవోలను తిరిగి ఎలా జనరేట్ చేస్తారని అన్నారు. మరుగుదొడ్లకు సంబంధించి అన్ని విషయాలు ఎంపీడీవోకు తెలిసే జరిగాయని స్పష్టం చేశారు. అయినప్పటికీ ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని ఏపీఎం గుర్తు చేశారు. అనంతరం వైద్యశాఖపై జరిగిన చర్చలో చినఖేర్జిల ఎంపీటీసీ వి.లావణ్యలత మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, మధ్యాహ్నం 2.30 గంటలకే ఇంటికి తిరుగుముఖం పడుతున్నారని ఆరోపించారు. దీనిపై వైద్యాధికారి జగన్మోహన్‌రావు స్పందిస్తూ అలా జరిగే అవకాశం లేదని, సిబ్బందికి దీనిపై సూచనలిస్తామని చెప్పారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని విక్రమపురం ఎంపీటీసీ గొట్టాపు త్రినాథం ప్రశ్నించారు. దీనిపై కలుగజేసుకుని ఎంపీపీ, జడ్పీటీసీలకు కూడా కనీస సమాచారం ఇవ్వలేదని, ఇలా అయితే మీరు రోగులకు ఎటువంటి సమాచారం ఇస్తున్నారో అర్థమవుతుందని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేఆర్‌బీ పురం పీహెచ్‌సీలో వైద్యులు విధులకు డుమ్మా కొడుతున్నారని జడ్పీటీసీ పావని అన్నారు. అయితే తాము వైద్య శిబిరాలకు వెళ్లే సమయంలో ఆసుపత్రిలో ఉండక పోవచ్చునని, అంతేతప్ప విధులకు డుమ్మా కొట్టే ప్రసక్తే లేదని వైద్యాధికారి స్పష్టం చేశారు. విద్యుత్‌శాఖపై జరిగిన చర్చలో జడ్పీటీసీ పావని మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతుందని, కరెంటు ఎప్పుడు ఇస్తున్నారో, ఎప్పుడు తీసేస్తున్నారో తెలియకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంలో విద్యుత్‌శాఖ అధికారులు స్పష్టమైన సమయంలోనే విద్యుత్ సరఫరా నిలిపే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలల్లో తరచూ తనిఖీలు నిర్వహించి విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ఎంపీపీ ప్రియాంక ఎంఈవోను ఆదేశించారు. కాగా సమావేశానికి అధిక శాతం మంది మండల స్థాయి అధికారులు డుమ్మా కొట్టి కిందిస్థాయి సిబ్బందిని పంపించడం గమనార్హం. అనంతరం చంద్రన్న బీమా పథకం కింద లబ్ధిదారులకు ఇన్సూరెన్స్ బాండ్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలెవరివో ప్రజలకు తెలుసు

● ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

చినమేరంగి (జియ్యమ్మవలస) : దిగజారుడు రాజకీయాలు చేస్తూ గూండాలా ప్రవర్తిస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్‌ను విమర్శిస్తున్న టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అసలు దిగజారుడు రాజకీయాలు ఎవరు చేస్తున్నారో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం ఆమె తన నివాసంలో వైసీపీ యువజన విభాగం నాయకులు శత్రుచర్ల పరీక్షిత్‌రాజుతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. ఈ నెల 3న నంద్యాల బహిరంగ సభలో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆమె వివరణ ఇచ్చారు. జగన్‌పై టీడీపీ నాయకులు విమర్శించే తీరు బాధాకరమన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలను ఎత్తుకెళ్లిన సీఎంను కాల్చేసినా పరవాలేదన్నారన్నారు. దీనినే ఇంతలా రాద్ధాంతం చేస్తున్న టీడీపీ మంత్రులు పవిత్ర అసెంబ్లీలో బొండా ఉమామహేశ్వరరావు పాతేస్తానని, మరో ఎమ్మెల్యేనీ అంతు చూస్తానని అసెంబ్లీ సాక్షిగా హెచ్చరిస్తే కనీసం ఎటువంటి చర్యలు లేవన్నారు. మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు జగన్మోహన్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అనడం సిగ్గు చేటన్నారు. మీరు బొబ్బిలి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర వైసీపీ యువజన విభాగం నాయకులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ పదవుల కోసమే పార్టీని మారి రాజవంశానికే తీరని మచ్చ తెచ్చారని దుయ్యబట్టారు.

బదిలీ సర్వసాధారణం

కొమరాడ : ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని ఎంఈవో జె.నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం పెదఖేర్జిల ఎంపీపీ పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయుడు పి.శంకరరావుకు వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమైన విషయమైతే, పనిచేసే సమయంలో ఎంతమంది విద్యార్థులను ఉత్తములుగా తయారు చేశామన్నది గుర్తించుకోవాలన్నారు. ఎంపీటీసీ వి.లావణ్యలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసిన నాడే ఆ పాఠశాల అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ పాఠశాలకు సరిపడే విద్యార్థులు గ్రామంలో లేకపోయినా పక్క గ్రామాల నుంచి విద్యార్థులను ఈ పాఠశాలలో చేర్పించి పాఠశాల, విద్యాభివృద్ధికి కృషి చేసిన శంకరరావును ప్రతి ఒక్కరూ గుర్తించుకుంటారని అన్నారు. అనంతరం శంకరరావును దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు, టీడబ్ల్యూఈ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వపు విద్యార్థులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, భోజన నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



శంకరరావును సన్మానిస్తున్న ఎంఈవో, ఎంపీటీసీ, తదితరులు

సమయపాలన పాటించండి

● ఎంపీపీ ఉషాసరస్వతి

గరుగుబిల్లి : ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించి మెరుగైన బోధన అందించేలా దృష్టి సారించాలని ఎంపీపీ జి.ఉషా సరస్వతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమేర లోపాలు కారణంగా పలువురు పాఠశాలలకు దూరమై ప్రైవేటు పాఠశాలల వైపు దృష్టి సారిస్తున్నారన్నారు. వైస్ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు మాట్లాడుతూ పాఠశాలల్లో బోధన మెరుగుకు పలు పథకాలను అమలుపరుస్తుందన్నారు. ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని, ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా దృష్టి సారించాలన్నారు. ఎంఈవో ఎన్.నాగభూషణరావు మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రార్థనా సమయానికి ముందే విధిగా హాజరుకావాలన్నారు. రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించడంతో పాటు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. తరగతి గదుల్లో సెల్‌ఫోన్లు ఉపయోగించకూడదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న చిట్టి గురువులు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వ హించి నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ సమా వేశంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చేయించుకోండి

● ఎస్‌బీఐ మేనేజర్ రహీమ్

గుమ్మలక్ష్మీపురం : ప్రమాద బీమా చేయించుకుని కుటుంబాలకు ఆసరాగా ఉండాలని గుమ్మలక్ష్మీపురం మండలం కేధారిపురం స్టేట్‌బ్యాంకు మేనేజర్ రహీమ్ ఖాతాదారులకు పిలుపునిచ్చారు. నోట్ల రద్దు తరువాత ప్రమాద బీమా చేసుకొనే వారి సంఖ్య తగ్గిందన్నారు. ప్రతి బ్యాంకు ఖాతాదారుడు అతి తక్కువ ప్రీమియం గల ప్రమాద బీమాను చేయించుకోవాలని కోరారు. బీమాగా సంవత్సరానికి రూ. 200లు చెల్లిస్తే రూ. 4 లక్షలు, రూ. 500లు చెల్లిస్తే రూ. 10 లక్షలు వరకు ప్రమాద బీమా వస్తుందన్నారు. ఇటీవల ప్రమాదాల వల్ల మరణాలు పెరిగాయని, అటువంటి వారి కుటుంబాలకు బ్యాంకులు ప్రమాద బీమా పథకం ఆసరాగా నిలుస్తుందన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.

సింహరాశి:(జూలై24-ఆగస్ట23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కన్యారాశి: (ఆగస్ట24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలలో జాగ్రత్త అవసరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

విద్యుత్‌కే షాక్!

ప్రారంభించిన గంట వ్యవధిలో విద్యుత్ స్తంభంపై పనులు చేస్తున్న యువకుడు బూదు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఆయన వణుకుతుండడాన్ని అటుగా వెళ్తున్న వారు దుకాణదారులు చూశారు. విద్యుత్ షాక్‌తో యువకుడు కిందపడతాడేమోనని భయపడ్డారు. కానీ షాక్‌కు గురైన యువకుడు చాకచక్యంగా తన రెండో చేతిలో ఉన్న కటింగ్ ప్లెయర్‌తో విద్యుత్ సరఫరా అవుతున్న లైన్‌ను కట్ చేసి ప్రాణపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. షాక్ గట్టిగా తగలటంతో కాసేపు విద్యుత్ పోల్‌పైనే ఉండిపోయాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరిన పోలీస్ ఈగల్ వాహనం సిబ్బంది ఫైర్ స్టేషన్‌కి వెళ్లి అగ్నిమాపక శకటంతో పాటు సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నిచ్చెన సాయంతో విద్యుత్ స్తంభంపై వేలాడుతున్న బూదును కిందకు దించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని, షాక్‌తో స్వల్ప గాయాలయ్యాయని వైద్యులు చెప్పారు. విద్యుత్ సరఫరా ఇవ్వకుండా షాక్‌కు ఎలా గురయ్యాడా! అని విద్యుత్ శాఖ అధికారులు ఆరాతీశారు. పనులు జరుగుతున్న సమయంలో చినబజార్ స్టేట్‌బ్యాంకులో జనరేటర్ ఆన్‌చేయడంతో విద్యుత్ రివర్స్‌లో పాస్ అయి ప్రమాదం సంభవించినట్లు గుర్తించారు. వైరు కట్ చేసి షాక్ పూర్తిస్థాయిలో తగలకుండా యువకుడు చాకచక్యంగా వ్యవహరించాడని విద్యుత్‌శాఖ అధికారులు, పట్టణ వినియోగదారుల మండలి కార్యదర్శి జె.సీతారం యువకుడిని అభినందించారు.

వుడాకు ఝలక్!

భూములను రూ.40 నుంచి రూ.45 లక్షలకే కట్టబెట్టేందుకు ప్రయత్నించినట్టు సమాచారం. 231 ఎకరాల్లో సగం భూములను విక్రయించేందుకు నిర్ణయించారు. విజయనగరంలోని సంతపేట సమీపంలోని అమ్మవారి గుడివద్ద 1400 చదరపు గజాలు విక్రయించారు. చదరపు గజం 30,200 చొప్పున నిర్ణయించారు. మిగిలినవి అమ్మకం జరగలేదు. భీమిలి మండలం చిప్పాడలో 80 ఎకరాలు అమ్మకం జరిగింది. బాకూరుపాలేంలో 30 ఎకరాలు అమ్మకం జరిగినట్లు సమాచారం.

అమ్మకాల తంతు ఇలా..

ట్రస్టుకు చెందిన భూములను విక్రయించి వచ్చిన నిధులతో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్నది ట్రస్టు నిర్ణయం. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి దేవాదాయ శాఖ ద్వారా ప్రతిపాదించింది. దీనిపై ప్రభుత్వం 2015 జనవరి 27న జీవో విడుదల చేస్తూ అమ్మకాల వ్యవహారాన్ని ఉడాకు అప్పగించింది. ఉడాకు బాధ్యతలు అప్పగించడంలో విశాఖకు చెందిన కీలక నేత తెరవెనుక కథ నడిపించారు. ఉడా అధికారులు సంబంధిత కీలక నేతకు సహకరించి వారి అనుచరులతో పాటు, ఒక కంపెనీకి భూములు దక్కేలా సహకారం అందించినట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయాలన్నీ ఛైర్మన్ దృష్టికి చేరటం, తక్కువ ధరకే ధరాదత్తం చేస్తున్న పరిస్థితిని గుర్తించిన అశోక్ వేలంను రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఉడా చేసిన తెరవెనుక సహకారం కారణంగా ప్రస్తుతం వైద్య కళాశాల ప్రతిపాదన కాస్తా చల్లబడింది. పథకం ప్రకారమే ఈ-వేలం పేరుతో పెద్దగా ప్రచారం జరగకుండా చేసినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు పర్యాయాలు ప్రధాన పత్రికల్లో ప్రకటన ఇవ్వటం ద్వారా ప్రజల్లోకి వెళ్లేలా చేయాల్సి ఉన్నా ఆ విధంగా చేయలేదన్నది ఆరోపణ.

ఇవే భూములు

ఉడా ద్వారా వేలం వేయాలని అప్పట్లో నిర్ణయం తీసుకున్న భూముల్లో విశాఖ జిల్లా భీమిలి మండలం చిప్పాడ, ఇదే జిల్లా అనందపురం మండలం బాకూరుపాలేం, విజయనగరం పట్టణ ప్రాంత భూములున్నాయి. అయితే వీటిలో సగం మాత్రమే అమ్మకాలు జరిగినట్లు తెలిసింది.

చిప్పాడ రెవెన్యూ పరిధిలోని 158-1లో 95 సెంట్లు
169లో 11 ఎకరాలు
170లో 67 ఎకరాలు
171లో 2.11 ఎకరాలు
172లో 2.28 ఎకరాలు

నేరేళ్లవలస(ఐఎన్ఎస్) సమీపంలో 84సర్వేనెంబర్ 10.66 ఎకరాలు

భీమిలి మండలం కొత్తవలసలో

65-3లో	90 సెంట్లు
72-2లో	37.14 ఎకరాలు
72-3లో	15.36 ఎకరాలు

ఆనందపురం-బాకూరుపాలేంలో

సర్వేనం.70లో		36.25 ఎకరాలు
బోని గ్రామంలో	204లో	41.50 ఎకరాలు
విజయనగరం-జమ్ము	60-1లో	3.53 ఎకరాలు
సంతపేట సౌత్	685-1లో	2.24 ఎకరాలు

ఇలా 231 ఎకరాలకు పైగా అమ్మకాలు చేపట్టి నిధుల సమీకరణకు నిర్ణయించారు. అయితే ఇందులో సగం భూములు మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఇంతలో ఛైర్మన్‌గా ఉన్న ఆనంద్ గజపతిరాజు మరణించారు. తదుపరి ఛైర్మన్‌గా వచ్చిన అశోక్ గజపతి రాజు భూముల వేలాన్ని తాజాగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

నోరు మెదపని అధికారులు

భూముల వ్యవహారం.. అమ్మకాల వివరాలపై మాన్సాస్ సంస్థ కార్యాలయంలో ఎవరిని అడిగినా నోరు మెదపటం లేదు. ఒక్క మాట మాత్రం పదే పదే చెపుతున్నారు. ఏ వివరాలు కావాలన్నా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఈఓ)ను అడగాలంటున్నారు. ఈయన అందుబాటులో ఉండటం లేదు. కార్యాలయా నికి ఎపుడు వెళ్లినా తలుపు వేసి ఉంటున్నాయి. ఒక వేళ తెరచి ఉన్నా లోపల అధికారి ఉండటం లేదు. కారణం సింహాచలం దేవస్థానం ఈఓ, ఇక్కడ ఇన్‌చార్జిగా వ్యవహరించడమే. ఫోన్‌లో సంప్రదించాలన్నా లిఫ్ట్ చేయటం లేదు.

పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

చట్టం తెలుసుకోండి.. కోరి చిక్కులు తెచ్చుకోకండి: జిల్లా జడ్జి గిరిధర్

విజయనగరం లీగల్ : ప్రభుత్వ పథకాల అమలులో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని, చట్టం తెలియదంటే కుదరదని అనవసరంగా కోరి చిక్కులు తెచ్చుకోవద్దని జిల్లా జడ్జి, జిల్లా న్యాయసేవా సాధికారిక సంస్థ ఛైర్మన్ ఆలపాటి గిరిధర్ హితవు పలికారు. శనివారం జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ భవన్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన చైతన్య సదస్సులో జడ్జి మాట్లాడుతూ , ప్రభుత్వం ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా కొంతమంది వ్యక్తుల వల్ల కొంతమంది లబ్ధిదారులు ఫలాలు పొందలేకపోవడం దారుణమన్నారు. జిల్లా స్థాయి అధికారులు చైతన్యవంతులై కింది స్థాయిలో లోపాలు లేకుండా పథకాలు అమలుకు కృషి చెయ్యాలన్నారు. జిల్లాలో అనేకమంది అధికారులు కష్టపడి పనిచేస్తున్నారని, అయితే కొంతమంది ప్రాథమిక బాధ్యతలు విస్మరించటం వల్ల అనవసరంగా కోరి చిక్కులు తెచ్చుకుంటున్నారని అన్నారు. జాతీయ న్యాయసేవా ప్రాధికారిక సంస్థ(ఎన్ఎఎల్ఎస్ఎ) ఆదేశాల మేరకు చైతన్య కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం సక్రమంగా అందించాల్సిందేనని జిల్లా జడ్జి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పుచేసినప్పుడు అది తెలిసి కూడా ఉదాసీనతగా వ్యవహరించిన అధికారులు, వైద్యాధికారులు చట్ట ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. అదే విధంగా కొన్ని పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో ఒకరి బదులు వేరొకరు విధులు నిర్వర్తించడం కూడా తప్పిదమేనని, అది తెలిసిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పర్యవేక్షణా లోపంగా పరిగణిస్తామని వివరించారు. అటువంటి వారిపై ప్రాసిక్యూషన్‌కు వెనుకాడేది లేదని హెచ్చరించారు. అవసరమైతే ఆయా అధికారులు కాల్ డేటా పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా చర్యలు తీసుకునే ముందు సాంకేతికతను వినియోగిస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలల్లో సిబ్బంది తక్కువగా ఉంటే ఆ ప్రాంత కళాశాలలకు లేఖ రాసి ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్వచ్ఛందంగా చదువు చెప్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న జడ్జి గిరిధర్

పాఠశాలల్లో అందించే ఆహారం మెనూ ప్రకారం అమలు చెయ్యాలని, ఆసుపత్రుల్లో నిర్లక్ష్యం వహించకుండా చికిత్స అందించాలని సూచించారు. పండమెంటల్స్ తెలియకుండా అనవసరంగా చిక్కులు కొనితెచ్చుకున్న కొంతమంది అధికారులపై చట్టపరమైన చర్యలను రాష్ట్ర, జాతీయ ఉన్నత న్యాయస్థానాలు అందించిన తీర్పులను, సూచనలను ఈ సందర్భంగా జిల్లా జడ్జి అందించారు. తెలియక చేసిన చిన్నచిన్నతప్పుల వల్ల కోర్టు దిక్కారణ కింద ఇబ్బందులు ఎదుర్కోవద్దని అధికారులకు సూచించారు. జిల్లా న్యాయ సేవా ప్రాధికారిత సంస్థ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ నల్సా కొన్నిపథకాలు ప్రవేశపెట్టి వాటి అమలు బాధ్యతను అప్పగించిదన్నారు. వాటిలో పిల్లల రక్షణకు చైల్డ్ ఫ్రెండ్లీ న్యాయసేవలు, పేదరిక నిర్మూలన పథకాలు, గిరిజన హక్కుల పరిరక్షణ, సీనియర్ సిటిజన్లకు న్యాయసేవలు, సెక్సువల్, అసంఘటిత కార్మికులకు న్యాయ సేవలు, మానసిక అనారోగ్యులకు న్యాయసేవలు, ఆసిడ్ బాధితులకు, న్యాయసేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవా ప్రాధికారిత సంస్థ కార్యదర్శి ఎం, శ్రీహరి, అదనపు పోలీస్ సూపరిండెంట్ ఎ.వి.రమణ, డిఆర్‌వో ఆర్ఎస్ రాజ్‌కుమార్, అదనపు జడ్జ్ వెంకాటేశ్వర రావు, బార్ అధ్యక్షులు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గూడెపువలస(భోగాపురం): మండలంలోని గూడెపువలసలో పేకాటాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి రూ.8260 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు శనివారం తెలిపారు. గ్రామంలో పేకాటాడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేశామని, 8మందిని అరెస్టు చేశామని చెప్పారు. అలాగె ఎక్కడైనా పేకాటాడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందజేయాలని పేకాటరాయుళ్లపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

గుట్కా స్వాధీనం

భోగాపురం : మండలంలోని గూడెపువలస, రావాడ గ్రామాల్లో ఇద్దరని అదుపులోకి తీసుకొని సుమారు రూ.2500 విలువగల గుట్కాలు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తారకేశ్వరరావు శనివారం తెలిపారు. గ్రామాల్లో గుట్కాలు విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి గుట్కాలు స్వాధీనం చేసుకొన్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	68
విత్‌స్కిన్	110	115
స్కిన్‌లెస్	120	135

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!



జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలసిమెలసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండ్‌షిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.


2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

నవ్వుల్ నవ్వుల్



సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

f	r	i	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	i
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	e	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	i	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	i	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

a cupcake for the teacher

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

'బొంగు స్వామి'లో ఉత్తరాంధ్రులకు అవకాశం

● డ్రగ్స్ వాడకంపై త్వరలో నిజాలు : నిర్మాత మోహన్ వడ్లపాటి



నిర్మాతలను సన్మానిస్తున్న స్పైసీ సిబ్బంది

విజయనగరం రూరల్: పోసాని కృష్ణ మురళీ కథా నాయికుడిగా నిర్మించనున్న బొంగు స్వామి సినిమాలో ఉత్తరాంధ్రకు చెందిన కళాకారులకు అవకాశం కల్పించనున్నట్టు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి జాయింట్ సెక్రటరీ, ప్రముఖ నిర్మాత మోహన్ వడ్లపాటి తెలిపారు. శనివారం పట్టణంలోని కోలగట్ల ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పైసీ ఎంఎఫ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సినీ రంగంలోకి ప్రవేశించి పదేళ్లు అవుతుందని, ఇప్పటివరకు మెంటల్ కృష్ణ, మల్లెపువ్వు, కలవరమాయె మదిలో వంటి సినిమాలు నిర్మించినట్టు తెలిపారు. ఇటీవల డ్రగ్స్ మాఫియా దందా వల్ల సినీ రంగంలో చాలామంది భవిష్యత్‌కు ఇబ్బంది కలుగుతుంది కదా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ.. డ్రగ్స్ వాడినట్లు, అమ్ముతున్నట్టు ఎక్కడా ఆధారాలు లేవు. అనుమానితులను విచారణ చేయడం తప్పుకాదు. డ్రగ్స్ కేవలం సినిమా వాళ్లు మాత్రమే కాదు చాలామంది వినియోగిస్తున్నారు. వాస్తవాలు ఏంటో త్వరలోనే సిట్ తేలుస్తుంది. ఏదిఏమైనా మాదక ద్రవ్యాలు వాడకం సరికాదని తెలిపారు. తెలుగు నటులు కోకొల్లలు ఉన్నా, ప్రతిభలేక రాణించలేక పోతున్నారని మోహన్ చెప్పారు.

శుభప్రదం సినీ నిర్మాత తిలక్ మాట్లాడుతూ, చిత్ర రంగంలో రాణించాలంటే ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉండాలి. కోలగట్ల ప్రతాప్ తీసిన సినిమా త్రీ ఐ లవ్ హిట్ అయ్యి మంచి పేరును తీసుకురావడంపై ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే ప్రతాప్‌తో కలసి ఓ చిత్రాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. అనంతరం నిర్మాతలను స్పైసీ సిబ్బంది సత్కరించారు.



పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

ఉత్సాహంగా చెస్ పోటీలు

బొబ్బిలి: రాష్ట్రస్థాయి అండర్-15 43వ చెస్ పోటీలు రెండో రోజు శనివారం కూడా ఉత్సాహంగా కొనసాగాయి. బాలుర విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన రణదీప్, అక్షయకుమార్, చిత్తూరు జిల్లాకు చెందిన శ్యాంప్రతీప్ రెడ్డి, శ్రీనువాస్, విశాఖకు చెందిన చాలా నాగసందీప్, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సాయి సంతోష్‌లు ప్రత్యర్థులపై 3 పాయింట్లులో ముందంజలో ఉన్నారు. బాలికల విభాగంలో గుంటూరు జిల్లాకు చెందిన మౌనిక అక్షయ్, సాయిదివ్య, కృష్ణా జిల్లాకు చెందిన అభిరాం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన లాస్యమయాక, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందని భవ్యచరిత, విశాఖ జిల్లాకు చెందిన అంజనీ శర్వాణి ప్రత్యర్థులపై రెండు పాయింట్లుతో ముందంజలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు, నిర్వాహకులు ఎ.గణేష్, గెంబలి శ్రీనివాసరావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం/టౌన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఈనెల 9న ఘనంగా నిర్వహిద్దామని ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ కోరారు. శనివారం పార్వతీపురం గిరిమిత్ర సమావేశ మందిరంలో ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ప్రభుత్వ రంగ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి వరకు గిరిజన సంప్రదాయ ఉత్సవాలతోపాటు గిరిజన ఆచారాలపై కళారూపాలు ప్రదర్శించనున్నట్టు తెలిపారు. అలాగే ఉన్నత స్థానాల్లో స్థిరపడిన గిరిజన ఉద్యోగుల తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీవో వీఎస్ ప్రభాకరరావు, ఆర్డీవో బి.సుదర్శన దొర, మాజీ ఎమ్మెల్యేలు ఆర్‌పీ భంజ్‌దేవ్, జయరాజ్, గిరిజన సంఘాల నాయకులు మంచాల పారమ్మ, కృష్ణబాబు, కళావతి, ఆరిక సింహాచలం, విప్లవకుమార్, పువ్వల అప్పన్న దొర, దీసరి అప్పన్నదొర, తదితరులు పాల్గొన్నారు.

భాషోపాధ్యాయులకు, పీఈటీలకు పదోన్నతులు

● దీర్ఘకాలిక సమస్యకు తెరదించిన ప్రభుత్వం: జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి

విజయనగరం టౌన్: ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియలో భాగంగా శనివారం జడ్పీ సమావేశ భవనంలో తెలుగు, హిందీ పండిట్‌లు, పీఈటీలకు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించారు. మధ్యాహ్నం 3 గంటలకు కావాల్సిన ఈ ప్రక్రియ గంట ఆలస్యంగా జడ్పీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం తెలుగు, హిందీ పండితులతో పాటు పీఈటీలు కూడా ఎదురు చూస్తున్నారని, టీడీపీ ప్రభుత్వ హయాంలో తెలుగు, హిందీ పండితులకు, పీఈటీలకు పదోన్నతులు లభించాయన్నారు. తెలుగు పండింట్‌లకు సంబంధించి 33 జడ్పీ, 1 ప్రభుత్వ స్కూల్‌లో ఒక పోస్టును పదోన్నతి ద్వారా భర్తీ చేశారు. అదేవిధంగా హిందీ పండిట్‌లకు సంబంధించి 19 మందికి పదోన్నతులు కల్పించారు. ఇక పీడీలుగా జడ్పీకి సంబంధించి 43 మందికి, ప్రభుత్వ స్కూల్స్ సంబంధించి ఒక పోస్టు భర్తీ చేశారు. ఈ ప్రక్రియను జిల్లా విద్యాశాఖాధికారి అరుణకుమారి పర్యవేక్షించారు.

ఇదిలా ఉండగా, తెలుగు, హిందీ పండితులకు, పీఈటీలకు పదోన్నతులు కల్పించడంపై రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోవిందనాయుడు, సభ్యులు ఏలూరి శ్రీనివాసరావు, గేదేల సత్యం, వి.సింహాద్రి, బి.నరసింహానాయుడు, బి.హరి ప్రసాద్‌లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రీయ భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సహాయ అధ్యక్షులు యూఎస్ఎన్ రాజు, గొర్లె త్రినాథరావు, సభ్యులు ఎ.వెంకటరమణ, జేబీఎస్ ఆచారి, ఎం.పార్వతీశం తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



పదోన్నతుల ప్రక్రియకు హాజరైన భాషోపాధ్యాయులు, పీఈటీలు





ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు చేస్తున్న అధికారులు, జడ్పీ కార్యాలయం ఎదుట నిరీక్షిస్తున్న గురువులు

నదుల అనుసంధానానికి కృషి

● ఎమ్మెల్యే నాయుడు, ఎమ్మెల్సీ సంధ్యారాణి ● ఆంధ్ర ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల

మెంటాడ: చంపావతి, గోస్తనీ నదుల అనుసంధానానికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు చేసినట్టు గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు తెలిపారు. శనివారం ఆయన ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణితో కలిసి ఆంధ్ర రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా సాగునీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, సాగునీటిని సక్రమంగా వినియోగించటంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. ఆంధ్ర ప్రాజెక్టు అభివృద్ధి పనులు ప్రారంభానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ, 10 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల పనుల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకున్నారని, శతశాతం రాయితీపై రైతులకు ఎరువులు ఉచితంగా పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. ఉపాధి పనుల ద్వారా కాలువలు, చెరువులు, నీరు-చెట్టు పథకం ద్వారా అభివృద్ధి చేసి, రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం గుర్ల ప్రాజెక్టు నిర్వాసిత రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఆర్.రాములు ఎమ్మెల్యేను కోరారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఎంవీఎన్ వెంకటరమణ, బొండపల్లి, మెంటాడ జడ్పీటీసీలు బండారు బాలాజీ, పి.మాధవి, గజపతినగరం ఎంపీపీ శ్రీదేవి, టీడీపీ గజపతినగరం మండల అధ్యక్షుడు రావి శ్రీధర్, వైస్ ఎంపీపీ చలుమూరి వెంకటరావు, ఆంధ్ర ప్రాజెక్టు ఛైర్మన్ రెడ్డి ఆదినారాయణ, చల్లపేట పీహెచ్‌సీ ఛైర్మన్ గెద్ద అన్నవరం, ఇరిగేషన్ శాఖ డీఈలు వేణుగోపాల్, రాజకుమారి, సర్పంచ్‌లు ఎస్.కృష్ణమూర్తి, వై.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



సాగునీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

రైతు సదస్సుల దరఖాస్తులకు ఆన్‌లైన్ పూర్తి

బాడంగి: ఇప్పటివరకు పలు విడతల్లో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ సదస్సులకు వచ్చిన 182 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి చేసినట్టు తహసీల్దార్ జనార్దన్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఉపయోగపడుతున్నాయని, ఆ సమావేశాల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను మీసేవలో దరఖాస్తు చేస్తే, వెంటనే ఇ-పాసు పుస్తకాలు మంజూరు చేస్తామని తెలిపారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంతో మేలు

బొబ్బిలి రూరల్: మెట్టవలసలో శనివారం ఏఈవో బి.జోగి నాయుడు, బీటీఎం జయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వరినాట్లు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీటీఎం జయలక్ష్మి ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సేంద్రియ ఎరువులతో భూసారం చేసి ద్రవ జీవామృతాన్ని తయారు చేసి, దుమ్ములో వేశారు. దీనివలన ఆరోగ్యకరమైన పంట పండి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఏఈవో మాట్లాడుతూ, సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయడం వలన తెగుళ్ల సోకకుండా పంట ఏపుగా పెరుగుతుందని, రైతులు ఆర్థికంగా లాభపడడమే కాకుండా అటు రసాయనిక ఎరువులు, ఇటు పురుగు మందుల బెడద తప్పుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం ఎం.యామినిదివ్య, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ సబ్‌ప్లాన్ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న అచ్యుతవల్లి

బొబ్బిలి: గొల్లపల్లి 10వ వార్డు పనుల్లో ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, కాలువ పనులకు చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దళిత వార్డుల్లో అభివృద్ధి పనులు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పట్టణంలోని అన్ని దళిత గిరిజన ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా రూ.20 లక్షలతో పనులు గొల్లపల్లిలో చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చోడిగంజి రమేష్ నాయుడు, కమిషనర్ శంకరరావు, వార్డు కౌన్సిలర్ కాకల గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-3 పరీక్షలకు సర్వం సిద్ధం

బొబ్బిలి రూరల్: కలవరాయి వివేకానంద కళాశాలలో ఆదివారం నిర్వహించనున్న గ్రూపు-3 పరీక్షలకు సర్వం సిద్ధమని ఉప తహసీల్దార్ కె.అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రానికి వెళ్లి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, ఈ కేంద్రంలో 175 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అరగంట ముందు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.



పరీక్ష ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

తల్లిపాలతో రుగ్మతలు దూరం

● ఎంపీపీ శ్రీరాములునాయుడు

రామభద్రపురం: తల్లిపాలు బిడ్డలను రుగ్మతల నుంచి దూరం చేస్తుందని, ప్రతి తల్లి తప్పనిసరిగా పిల్లలకు పాలు అందించాలని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు తెలిపారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా శనివారం రామభద్రపురం పంచాయతీ కార్యాలయ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, తల్లిపాలు బిడ్డలకు దివ్య ఔషధం అని, ప్రతి యేటా ప్రభుత్వం తల్లిపాలు వారోత్సవాల పేరిట నిధులు కేటాయించి, తల్లిపాలలో ఉండే గుణాలను వివరించడానికి సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. తహసీల్దార్ రత్నకుమార్ మాట్లాడుతూ, తల్లిపాలు వారోత్సవాల ప్రాముఖ్యాన్ని గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సిబ్బంది, ఆశాలకు సూచించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. అలాగే గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి, సుఖ ప్రసవానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా కొట్టక్కి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గొడుగుల సావిత్రి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు చేసి, తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ప్రసాదరావు, అంగన్‌వాడీ సూపరువైజర్ ఎర్రాయమ్మ, ఆశాలు, హెల్త్ సూపర్‌వైజర్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



రామభద్రపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పికొండ, ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

తెర్లాం: తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా పెరుమాళి సెక్టార్ పరిధిలో గల జగన్నాథవలస అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా బాడంగి ఐసీడీఎస్ పీవో కర్రి విజయకుమారి మాట్లాడుతూ, బిడ్డకు తల్లిపాలు ఆవశ్యమని, అందుకు ప్రతి తల్లి తన బిడ్డలకు తల్లిపాలు అందించాలని సూచించారు. అనంతరం జగన్నాథవలస, గోపాలవలస గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎ.రమణమ్మ, ఏఎన్ఎం చందన పాల్గొన్నారు.

టీడీఆర్ యాక్టు ద్వారా స్థలాలు

● పార్వతీపురం ఆర్డీవో సుదర్శన దొర

బొబ్బిలి రూరల్: రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ యాక్టు ద్వారా ప్రభుత్వం స్థలాలు ఇస్తుందని పార్వతీపురం ఆర్డీవో వి.సుదర్శనదొర తెలిపారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆర్‌అండ్‌బీ, తహసీల్దార్‌లతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం 10 మంది వ్యక్తుల వల్ల ఆటంకం కలుగుతుందని, వారి స్థలాలు నష్టం కలగవని, ప్రభుత్వం టీడీఆర్ యాక్టు ద్వారా ప్రభుత్వం ఎంత నష్టపోతే అంత స్థలం ఇస్తుందని తెలిపారు. అధికారులు ఆ 10 మంది వ్యక్తులను సమావేశపరిచి, అవగాహన కల్పించాలన్నారు. వారు ఒప్పుకుంటే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ హనుమంతు శంకరరావు, తహసీల్దార్ కె.సూర్యనారాయణ, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదల పాలిట వరం

● ఎంపీపీ గోర్జి వెంకటమ్మ

బొబ్బిలి రూరల్: చంద్రన్న బీమా పేదల పాలిట వరమని ఎంపీపీ గోర్జి వెంకటమ్మ తెలిపారు. శనివారం ఆమె మండల వెలుగు కార్యాలయంలో చంద్రన్న బీమా లబ్ధిదారులకు హామీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చంద్రన్న బీమా పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. దీనివలన ఆకస్మికంగా కుటుంబ పెద్ద చనిపోతే, ఆ కుటుంబానికి చంద్రన్న బీమా పరిహారం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు టీడీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీ



లబ్ధిదారులకు హామీ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

స్వర్ణలత, ఏపీఎం ఈశ్వరరావు, సీసీ మురళీ, చంద్రన్న లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం

సీతానగరం: వర్షాభావ పరిస్థితులు కారణంగా ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేసినట్లు వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో మండలంలో 6244 హెక్టార్లలో వరినాట్లు వేయుటకు రైతులు సిద్ధపడ్డారు. అయితే సకాలంలో వర్షాలు కురవకపోవడంతో ఇంతవరకు కేవలం 980 హెక్టార్లలో మాత్రమే ఉభాలు జరిగాయన్నారు. ఇంకా మరో 5264 హెక్టార్లలో నాట్లు పడాల్సి ఉందన్నారు. ఈ నెల 15 నాటికి వరినాట్లుకు అనుకూలమైన వర్షాలు కురవకపోతే రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధపడాలన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. స్వల్పకాలిక రకాలైన వరి విత్తనాలు 1010 రకం విత్తనాలు 1050 క్వింటాలు, 1001 రకం విత్తనాలు 690 క్వింటాలు, నెల్లూరు సన్నాలు 174 క్వింటాలు ప్రతిపాదించడం జరిగిందన్నారు. మొక్కజొన్న 40 క్వింటాలు, మినుము 90 క్వింటాలు, పెసర 60 క్వింటాలకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. జూలై నెలలో 205 సాధారణ వర్షపాతం కాగా 162 మీల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసిందన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరినాట్లు వేయుటకు జాప్యం ఏర్పడిందన్నారు.

పశు రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

పార్వతీపురం: పశు రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తహసీల్దార్ అజూ రఫీ జాన్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పశు సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించి చట్టం, నిబంధనలకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా పశువులను తరలించే సమయంలో పోలీసులు, పశు సంవర్ధకశాఖ, రెవెన్యూ, తదితర శాఖలు సమన్వయంతో అడ్డుకోవాలన్నారు. సంతల్లోనూ, ప్రధాన రోడ్లల్లో వాహనాలలో అధికంగా పశువులను తరలిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.కృష్ణారావు, పశు వైద్యాధికారి చక్రధర్, గోసంరక్షణ సమాఖ్య అధ్యక్షుడు రామకృష్ణ, పాల్గొన్నారు.

సమాచారం

● 8న రేషన్ బియ్యం వేలం

రామభద్రపురం: గత ఏడాది సెప్టెంబరు నెలలో రామభద్రపురం బైపాస్ వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియానికి ఈనెల 8న వేలం వేయనున్నట్టు తహసీల్దార్ రత్నకుమార్ శనివారం తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలిచిన వారు ముందుగా రూ.5 వేలు దరావత్తు చెల్లించాల్సి ఉందన్నారు.

● నేడు బీటీ రోడ్డుకు శంకుస్థాపన

తెర్లాం: ఎన్.బూర్జివలస - గొలుగువలస బీటీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేయనున్నట్టు ఎంపీడీవో ఎ.భానుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు మంత్రులు, అశోక్, రంగారావులు చేస్తారని పేర్కొన్నారు.

● దరఖాస్తుల ఆహ్వానం

బొబ్బిలి: బొబ్బిలి ప్రభుత్వ ఐటీఐలో మిగిలిన సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డి.రామారావు ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తులు ఈనెల 15లోపు అందజేయాలన్నారు.

● నేడు సమావేశం

బొబ్బిలి: బొబ్బిలి - బలిజిపేట రోడ్డు విస్తరణ పనులపై ఆదివారం ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో పార్వతీపురం ఆర్డీవో సుదర్శన దొర పర్యవేక్షణలో సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శంకరరావు తెలిపారు.

గ్యాస్ సమాచారం

గత నెల 4న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 5న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు ఆదివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- నక్షత్రం
శ్రీవాసవి	- దర్శకుడు
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- డర్టీ ప్రేమ
శ్రీలక్ష్మి	- గౌతమ్‌నంద

ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలి

చీపురుపల్లి: ప్రతి ఒక్కరికి సేవా భావం కలిగి ఉండి, సేవా కార్యక్రమాలు చేపట్టాలని వైసీపీ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు పిలుపునిచ్చారు. దుర్గామల్లేశ్వర సేవా ట్రస్టు అధ్యక్షుడు ముల్లు రమణ జన్మదినం సందర్భంగా పేదలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు సేవ చేయాలనుకోవడం మంచి పరిణామమని అన్నారు. ట్రస్ట్ తరుపున మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా ఉండాలని సూచించారు.

ఆశలు.. నిర్లక్ష్యం పాలు!

- వృథా అయిన రైతుల శ్రమదానం
- దోనె నిర్మాణంలో లోపాలు
- పిల్ల కాలువకు గండి
- చెరువులకు చేరని తోటపల్లి నీరు

(చీపురుపల్లి రూరల్)

రైతుల ఆశలు ఆవిరయ్యాయి. శ్రమదానంతో నిర్మించుకున్న కాలువ ద్వారా చెరువులకు నీరు చేరి, పొలాలు సస్యశ్యామలం చేద్దామనుకున్న గ్రామస్థుల ప్రయత్నాలు వృథా అయ్యాయి. పిల్ల కాలువకు మధ్యలో అవసరమైన దోనె నిర్మాణంలో తలెత్తిన లోపాల కారణంగా సాగునీరు చెరువులకు చేరకపోవడంతో రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి.

సుమారు 150 ఎకరాల ఆయకట్టు గల మెట్టపల్లి రావి చెరువుకు తోటపల్లి రణస్థలం బ్రాంచి కెనాల్ నుంచి సాగునీరు రావాల్సి ఉంది. దీని కోసం అలజంగి, మెట్టపల్లి వద్ద రణస్థలం బ్రాంచి కెనాల్‌కు అనుసంధానంగా అధికారులు పిల్ల కాలువ తవ్వారు. పనులకు ముల్లుపేట వద్ద ఆటంకం ఏర్పడింది. రైతులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో జాప్యం ఏర్పడడంతో కాలువ తవ్వకానికి రైతులు అంగీకరించలేదు. దీంతో పిల్ల కాలువ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. దీంతో మెట్టపల్లి రైతులు వివాదాస్పదంగా ఉన్న పిల్ల కాలువ అంశాన్ని పక్కన పెట్టి, వివాదంలేని భూమిలో సొంతంగా కాలువ తవ్వకానికి పూనుకున్నారు. దీని కోసం తోటపల్లి ఇంజనీరింగ్ అధికారులను సంప్రదించి, సొంత నిధులతో కాలువ పనులు పూర్తి చేశారు. కాలువ నిర్మాణం పూర్తయ్యిందని, తోటపల్లి నుంచి నీరు విడుదల చేయాలని అధికారులను కోరగా, శుక్రవారం నీటిని విడుదల చేశారు. అయితే ముల్లుపేట వద్ద పిల్లకాలువపై అధికారులు నిర్మించిన దోనెకు గండి పడడంతో చెరువుకు నీరు చేరలేదు. దీంతో కొంతమంది రైతులు గండిని పూడ్చేందుకు శతవిధాలా ప్రయత్నించారు. దోనె వద్ద పైపులు అమర్చి, కోతకు గురికాకుండా సిమెంట్ కాంక్రీట్ వేయాల్సిన అధికారులు ఆ విధంగా చేయకపోవడం వల్ల సాగునీరు వృథాగా పోయిందని రైతులు వాపోయారు. సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరుతున్నారు.



గండిని పూడ్చుతున్న రైతులు

● అధికారులు సహకరించాలి



– శేషపు కృష్ణ, నీటి సంఘం చైర్మన్, మెట్టపల్లి

రైతుల సహకారంతో సొంతంగా కాలువ తవ్వుకున్నాం. పిల్ల కాలువ మధ్యలో దోనె వద్ద కాంక్రీట్ పనులు చాలా వ్యయంతో కూడుకున్నవి. పనులు పూర్తి కాకపోతే చెరువులకు నీరు అందదు. ఈ విషయంలో అధికారులు సహకరించాలి.

● రైతుల శ్రమ వృథా కానివ్వకండి

– గునాన వెంకటరావు, రైతు, మెట్టపల్లి



మెట్టపల్లిలో రైతులు పడిన శ్రమ వృథా కాకుండా చూడాలి. చెరువు వరకు వచ్చిన నీరు సమీపంలోనే దోనె కారణంగా నిలిచిపోవడం మా దురదృష్టం. నీరు రాకపోతే సుమారు 200 ఎకరాల్లో వరి పండదు. అధికారులు ఆదుకోవాలి.



గూడెం ప్రాంతంలో కాలువలను పరిశీలిస్తున్న అధికారులు

తోటపల్లి పిల్ల కాలువల పరిశీలన

గుర్ల: మండల పరిధిలో ఉన్న తోటపల్లి పిల్ల కాలువలను ప్రాజెక్టు చీపురుపల్లి డివిజన్ అధికారులు శ్రీనువాసరావు శనివారం పరిశీలించారు. ఇటీవల సాగునీరు విడుదల చేయడంతో గూడెం, అచ్యుతపురం, దమరసింగి, చింతపల్లిపేట, నాగళ్లవలస తదితర గ్రామాల్లో ఆయన పర్యటిస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో నీరు ప్రవహించడంతో రైతులు, అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే సాగునీటికి ఉన్న అడ్డంకులు తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు.

బాధితులకు భరోసా చంద్రన్న బీమా



బాధితులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే

గరివిడి: కుటుంబాన్ని పోషించే వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి చంద్రన్న బీమా భరోసా నిలుస్తుందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త ఎల్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో 47 బాధిత కుటుంబాలకు సంబంధించి దాదాపు రూ.61.67 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాదాల్లో ఎవరైనా మరణిస్తే రూ.5 లక్షలు, వైకల్యం పొందితే రూ.3,65,000, సహజ మరణం పొందితే రూ.30 వేలు చంద్రన్న బీమాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఆర్ఈసీఎస్, ఏఎంసీ చైర్మన్‌లు దన్నాన రామచంద్రుడు, సీతారామరాజు, జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎంపీపీ పైల సింహాచలం, మాజీ ఎంపీపీ పైల బలరాం, ఎంపీడీవో అన్నపూర్ణాదేవి, టీడీపీ నేతలు సారిపాక సురేష్‌కుమార్, కుమిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అనుకుంటున్నదే..

చీపురుపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజలు అనుకుంటున్న మాటలే వైసీపీ నాయకుడు జగన్ చెప్పారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల బహిరంగ సభలో జగన్ మాట్లాడిన మాటలు అతని వ్యక్తిగత దూషణలు కావని అన్నారు. అయితే చంద్రబాబు లాంటి వ్యక్తిని ఏపని చేసిన తప్పులేదని జగన్ అన్నారని కల్పివేయడం వంటి అసభ్యకర మాటలు మాటాడలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనువాసులనాయుడు, రేవళ్ల సత్యనారాయణ, చందక శ్రీనువాసరావు, కంది పాపినాయుడు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న బెల్లాన చంద్రశేఖర్

జగన్ వంటి వారు ప్రజా పాలనకు పనికిరారు

● ఎమ్మెల్యే మృణాళిని ● గరివిడిలో జగన్‌పై పోలీసులకు ఫిర్యాదు





చీపురుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని, గరివిడిలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

చీపురుపల్లి: వైఎస్ జగన్ వంటి నాయకులు ప్రజా పాలనకు పనికిరారని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని విమర్శించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనైతికతతో మాట్లాడడం సరికాదన్నారు. ఫ్యాక్షనిస్టు కుటుంబం నుంచి వచ్చిన జగన్‌కి అవే బుద్ధులు వచ్చాయని, అందుకే చంపేయడం వంటి అశాంతియుత మాటలు మాట్లాడుతున్నాడని ఆవేదన చెందారు. మూడుసార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన చంద్రబాబుపై జగన్ వాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉన్నాయని, అబ్దుల్ కలాం వంటి మేధావులను రాష్ట్రపతి చేయడంలో చంద్రబాబు కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేత హత్యలపై మాట్లాడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు కిమిడి నాగార్జున, దన్నాన రామచంద్రుడు, పేరిచర్ల సీతారామరాజు, పైల సింహాచలం, పైల బలరాం, వెన్నె సన్యాసినాయుడు, రెడ్డి గోవింద్ పాల్గొన్నారు.

● జగన్‌కు పదవి కట్టబెడితే రౌడీ పాలనే

జగన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గరివిడి పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పైల బలరాం మాట్లాడుతూ, వైసీపీ నాయకుడు జగన్ ఉన్మాదిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తుపాకీతో కాల్చాలని జగన్ అనడంపై ఎంతవరకు సబబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు అధికార దాహం పెరిగి, పిచ్చెక్కి ఏమి మాట్లాడుతున్నాడో అతనికే అర్థం కావడంలేదని, ప్రతిపక్ష నేతగా హుందాగా వ్యవహరించకుండా రౌడీలా వ్యవహరిస్తున్నారని దుయ్య బట్టారు. జగన్‌కు పదవి కట్టబెడితే రాష్ట్రంలో రౌడీ పాలనే సాగుతుందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో నేతలు సారిపాక సురేష్‌కుమార్ కుమిలి శ్రీను అడపా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకెళ్తే విజయం

మెరకముడిదాం: ప్రతి విద్యార్థి లక్ష్యంతో విద్యను అభ్యసించాలని, సాధించాలన్నా తపనా ఉంటే ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారని ఎంఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ మంత్రి రాము తెలిపారు. పెదమంత్రిపేట గ్రామంలోని ఎంఎన్ఆర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల సిబ్బంది పలు సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాము

నిమిషాల్లోనే భూములు ఆన్‌లైన్

గుర్ల: రైతులకు ఇక నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు నిమిషాల్లోనే అందుతాయని తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి తెలిపారు. శనివారం సదానందపురం గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు లేకుండా ప్రతి ఒక రైతు భూములను ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

గరివిడి: కోడూరు ఆదర్శ పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయుడు ఎం.గౌతమ్‌కు హెచ్ఎం పి.నరసింగరావు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడపా సూర్యనారాయణ, ఎంపీటీసీ ఎలకల పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ గవిడి హరికృష్ణ, టీడీపీ నాయకులు అడపా సూర్యనారాయణ, ఎలకల వెంకనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గుర్ల: పాలవలస గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతపై బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, అప్పలకొండ, వరలక్ష్మి అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు ఇస్తే, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు.

మెరకముడిదాం: ఇప్పలవలస గ్రామంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. సూపర్‌వైజర్ కుమారి మాట్లాడుతూ, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆర్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- గౌతమ్‌నంద
అమోగ్	- గ్రీన్‌కార్డ్
వంశీ	- నక్షత్రం
విష్ణు	- ఫిదా

బోర్లు తవ్వకంపై ఆర్డీవో పరిశీలన

భూదేవిపేట (గజపతినగరంరూరల్): భూదేవిపేటలో నిబంధనలకు విరుదంగా వ్యవసాయ బోర్లు తవ్వినట్లు అందిన ఫిర్యాదు మేరకు విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి శనివారం పరిశీలించారు. వాల్టా చట్టం ప్రకారం పంచాయతీ బోర్లు ఉన్నచోట నుంచి 100 మీటర్లు దాటిన తరువాత వ్యవసాయ బోర్లు తీయాల్సి ఉందన్నారు. దీనిని అతిక్రమించి బోర్లు వేశారా లేదా? అని పరిశీలించామన్నారు. తహసీల్దార్ బి. శేషగిరిరావు, ఆర్ఐ సంజీవరరావు, వీఆర్వో ఉన్నారు.



భూదేవిపేటలో బోర్లు పరిశీలన

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

గజపతినగరం రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో వనం -మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. పచ్చదనం -పరిశుభ్రతపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రతి శనివారం ఒక్కొక్కరూ ఒక్కో మొక్కను నాటినట్లయితే వృక్ష సంపద పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల సురేష్, వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ బంగారమ్మ, ఈవోపీఆర్డీ జనార్దనరావు పాల్గొన్నారు.



వెలుగుకార్యాలయం ఆవరణలో మొక్కలను నాటుతున్న ఎంపీడీవో

అంగన్‌వాడీ చిన్నారులకు కంచాలు వితరణ

కొత్తబగ్గాం (గజపతినగరం రూరల్): కొత్తబగ్గాం గ్రామం లోని అంగన్‌వాడీ చిన్నారులకు ఆగ్రామ ఏఎన్ఎం ఎం. ప్రభావతి 90 కంచాలను శనివారం వితరణగా అందించారు. గ్రామంలో తల్లి పాలవారోత్సవాల కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్ వైజర్ విద్యావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కొనిస, మర్రివలస, సిగడంవలస, చిట్టయవలస, సాలిపేట, కొత్తబగ్గాం గ్రామాల సబ్ సెంటర్ల పరిధిలోని చిన్నారులకు కంచాలను పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ విద్యావతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గల పిల్లలకు దాతలు ఈ విధంగా సహాయ సహకారాలు అందించడంపై అభినందించారు. అనంతరం గంగచోళ్లపెంటలో సామూహిక సీమంతాలు నిర్వహించినట్లు తెలిపారు సర్పంచ్ పల్లి చందమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సన్యాసమ్మ, లక్ష్మి, దుర్గమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.



పిల్లలకు కంచాలను పంపిణీ చేస్తున్న ఏఎన్ఎం ప్రభావతి

జగన్‌కు ఫ్యాక్షన్ భాష తగదు

● మాజీ మంత్రి పడాల అరుణ



మాట్లాడుతున్న పడాల అరుణ

గజపతినగరం రూరల్: ప్రతిపక్ష నేత జగన్ ఫ్యాక్షనిస్టు తరహాలో భాషను ఉపయోగించడం మానుకోవాలని మాజీ మంత్రి పడాల అరుణ హితవు పలికారు. శనివారం తన స్వగృహంలో విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్ర బాబును నడి రోడ్డుపై కాల్చినా పర్వాలేదంటూ నంద్యాల ప్రచార సభలో జగన్ చేసిన వాఖ్యలను ఆమె ఆక్షేపించారు. సీఎం ప్రజారంజకంగా పాలనచేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలో రానుందని, ఈస్థితిలో మతిస్థిమితం కోల్పోయి జగన్ ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు, మజ్జి అప్పలనాయుడు, పైడి రాజు పాల్గొన్నారు.

వాహనదారులపై కేసులు

దత్తిరాజేరు: పెదమానాపురం సంతపేటలో ఎస్ఐ నాయుడు ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ధ్రువపత్రాలులేని, పరిమితికి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలపై కేసు నమోదు చేశారు. సిబ్బందిపాల్గొన్నారు.

8,9 తేదీల్లో రుణ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

మెంటాడ: బీసీ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 8, 9 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి. వెంకటరావు తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఆయనకోరారు.

అభివృద్ధి పనుల్లో అక్రమాలు

● తమ్మికాపల్లిలో పాత మరుగుదొడ్లకు బిల్లులు!
● మాజీ సర్పంచ్‌తో పాటు గ్రామస్థుల ఆరోపణ



ఎస్సీ కాలనీలో పాత మరుగుదొడ్డి, పనులు చేపట్టకుండా బిల్లులయిన గ్రావెల్ రోడ్డు

తుమ్మికాపల్లి (గజపతినగరం రూరల్): తుమ్మికాపల్లిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో అధికారుల పర్యవేక్షణలోపించడంతో అక్రమాలకు చోటు చేసుకుంటున్నాయని గ్రామ మాజీ సర్పంచ్ బెల్లాన త్రినాధరావుతోపాటు పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పాత మరుగుదొడ్లకు గుత్తేదారులు కొత్తగా రంగులు వేసి బిల్లులు స్వాహా చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ కాలనీలో రెండో విడతలో 25మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. వీటిలో కాలనీకి చెందిన రాజాన కొండమ్మ, రాజాన సూరమ్మ, కిలాడి పైడితల్లి, కిలాడి బాదమ్మ, మాతా పారమ్మ, మాతా ముత్యాలకు సంబంధించి మరుగుదొడ్లు పాతవాటికి రంగులు వేసి బిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం నిధులతో గ్రావెల్ రోడ్డు వేయకుండానే వేసినట్లురూ. 2. 80 లక్షలు స్వాహా చేసినట్లు ఆరోపించారు. కనీసం రోడ్డులో గ్రావెల్ కూడా వేయకుండా బిల్లులు ఎలా మంజూరు చేశారో అధికారులు సమాధానం చెప్పాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్టీఆర్ గృహపథకానికి సంబంధించి అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు. మండల అధికారులు ఈ అక్రమాలపై పట్టించుకోకుంటే, జిల్లా అధికారుల దృష్టి కి తీసుకు వెళ్లనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

విచారణ చేపడతాం

తుమ్మికాపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో పాతమరుగుదొడ్ల నిర్మాణాలపై బిల్లులు మంజూరు చేయలేదు. ఆరు మరుగుదొడ్లకు సంబంధించి జియోటాగింగ్ నమోదు కాలేదు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

- కృష్ణవేణి, ఎంపీడీవో

చర్యలు తీసుకుంటాం

ఉపాధి పథకంలో గ్రావెల్ రోడ్డుకు సంబంధించి గతంలో ఉన్న ఏపీవో 80శాతం బిల్లులు మంజూరు చేశారు. ఇంకా 20శాతం చెల్లింపులు జరగాల్సిఉంది. తన హయాంలో పనులు జరగలేదు. క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేపడతాం.

- కృష్ణవేణి, ఏపీవో

మధ్యాహ్న భోజనాలు అధ్వానం

● గురుడుబిల్లిలో తల్లిదండ్రుల ఫిర్యాదు
● నిర్వాహకులపై ఎంపీడీవోపై ఆగ్రహం



హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు, మధ్యాహ్న భోజనాలుపరిశీలిస్తున్న ఎంపీడీవో..

బొండపల్లి: పాఠశాలలో మధ్యాహ్న భోజనాల నిర్వహణ అధ్వానంగా ఉంది.. విద్యార్థులు తినలేకపోతున్నారంటూ మండలంలోని గరుడుబిల్లిలో హైస్కూల్‌లోని చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులు ఎంపీడీవో ఎం.ప్రకాశరావు ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం పాఠశాలలో వనం-వనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థుల ఫిర్యాదు మేరకు ఎంపీడీవో వంటలు పరిశీలించి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇకపై పరిస్థితి పునరావృతమైతే చర్యలు తప్పవని వంట నిర్వాహకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన చిట్టి గురువుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరక్షరాస్యత రూపుమాపాలనే లక్ష్యంతో జిల్లాలో చి ట్టిగురువుల కార్యక్రమం అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో చెప్పారు. విజ్ఞాన వంతులైన పిల్లలు తమ నిరక్షరాస్యులైన తల్లితండ్రులకు చదవడం, రాయడం నేర్పాలని సూచించారు. ఎంఈవో సింహాచలం మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చుదిద్దుతున్నట్లు చెప్పారు. ఒక్కొక్క-విద్యార్థిపై నెలకు రూ.3,500 ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా గరుడబిల్లిని తీర్చిదిద్దాలని ఎంపీడీవో ప్రకాశరావు అన్నారు. గ్రామంలో ఉన్న 560 కుటుంబాల్లో 430 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ఈ మేరకు కృషి చేస్తామనిసర్పంచ్ తాడ్డి బాల వెంకటలక్ష్మి, కార్యదర్శి సత్యవతి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి. అప్పలనాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యులు బొద్దల చిన్నంనాయుడు, శనపతి శ్రీను, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శ్రీనురాజు, ఉపాధ ఏపీఎం రవిబాబు అటవీ శాఖ సిబ్బంది పడాల అప్పలనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగేశ్వర రావు. వీసీ చంద్రరావు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో పెద్దగెడ్డ కాలువ పూడికతీత

పాచిపెంట: పెద్దగెడ్డ రిజర్వాయర్ కాలువ పూడికతీత పనులను రైతులు శ్రమదానంతో శనివారం నుంచి చేపడుతున్నారు. రిజర్వాయర్ హెడ్ ప్లూయిస్ నుంచి ప్రధాన కాలువ పూడికలు తొలగిస్తున్నారు. పెద్దగెడ్డ రిజర్వాయర్ నీటిసంఘం కమిటీ చైర్మన్ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో సభ్యులు వెంకటేశ్వరరావు, గాడి రాము, రైతులు పాల్గొన్నారు.



పూడికలు తొలగిస్తున్నరైతులు

కొత్తపేటలో తల్లిపాల వారోత్సవాలు



చుక్కపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దత్తిరాజేరు: గుచ్చిమి, చుక్కపేటల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు జ్యోతి, భారతి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

12 ఓడీఎఫ్ గ్రామాలు ఎంపిక

గంట్యాడ: మండలంలోని మూడో విడతలో ఓడీఎఫ్‌గా 12 గ్రామాలను ఎంపికచేస్తున్నట్లు ఎంపీడీవో దూసి రవి అన్నారు. శనివారం తన కార్యాయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చినమానాపురం,జగ్గాపురం, కొటారుబిల్లి, కొత్తవెలగాడ, ఆర్‌బిపురం, రావివలస, చంద్రంపేట, పెంటశ్రీరాంపురం, సిరిపురం, పెదమజ్జిపాలెం, నీలావతి, గింజేరు గ్రామాల్లో శత శాతం మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలుతీసుకుంటున్నామన్నారు. ఈ గ్రామాల్లో 3,500 మరుగుదొడ్లు అక్టోబర్ రెండో తేదిలోగా పూర్తి చేస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఆదివారం 6 ఆగస్టు 2017
నెల్లిమర్ల
నెల్లిమర్ల । డెంకాడ । భోగాపురం । పూసపాటిరేగ

ఊరూరా పశుగ్రాస క్షేత్రాల చెక్కుల పంపిణీ

డెంకాడ : మండలంలోని డెంకాడ, పినతాడివాడ, మోపాడ, రుతుపల్లి, అక్కివరం గ్రామంలో చేపట్టిన పశు గ్రాస క్షేత్రాల చెక్కులను శనివారం ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు పంపిణీ చేశారు. పినతాడి వాడలో లంక లక్ష్మణరావు, అప్పలరాములకు రూ.22వేలు తనఖా నిమిత్తం, రూ.10వేలు ఉపాధి నిమిత్తం ఒక ఎకరానికి ఇచ్చినట్టు ఎంపీపీ కంది చంద్రశేఖరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పలనారాయణ, పశువైద్యాధికారి విష్ణున్ , వెలుగు సీసీ సూరిబాబు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

● మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వనజాక్షి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వనజాక్షి

నెల్లిమర్ల : ప్రజా ప్రతినిధులు, అధికారులు మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ వనజాక్షి మాట్లాడుతూ అభివృద్ధిలో నెల్లిమర్ల మండలాన్ని జిల్లాలోనే ముందుండేలా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాలాభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. గ్రామాల్లో సిమ్మెంట్ రోడ్లతో పాటు నీరు-చెట్టు పథకంలో ప్రతి గ్రామంలోని చెరువులను పటిష్టం చేస్తున్నట్టు తెలిపారు. తద్వారా ఖరీఫ్‌లో నీటి సమస్య తొలగుతుందన్నారు. ఎంపీడీవో కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆరు పంచాయతీలను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దామన్నారు. అక్టోబరు 2నాటికి మిగిలిన గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకుగ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. తహసీల్దార్ చిన్నారావు మాట్లాడుతూ కొత్తగా రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేలా చైతన్యం తేవాలన్నారు. ఆధార్ కార్డు, పాస్‌బుక్ తీసుకువస్తే సబ్సిడీ ఎరువులను కూడా అందజేస్తామని మండల వ్యవసాయాధికారి సూరినాయుడు అన్నారు. మండలంలోని అన్నిబోర్ల మరమ్మతులు పూర్తి చేశామని గ్రామీణ నీటి సరఫరా విభాగం జేఈ విజయకుమార్ అన్నారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ అప్పలనర్సమ్మ, ఎంఈవో ఎ.కృష్ణారావు, గేదెల రాజారావుతోపాటు ఈవోపీఆర్డీ భానోజీరావు, ఐసీడీఎస్ పీవో రమణాదేవి, ఏపీఎం విజయలక్ష్మి వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



వీరేంద్రనాథ్‌ను సన్మానించిన దృశ్యం

యండమూరికి ఘన సన్మానం

చెరుకుపల్లి(భోగాపురం) : చెరుకుపల్లి అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌ను ఘనంగా సన్మానించారు. కళాశాలలో ఐదు రోజులుగా విద్యార్థులకు వ్యక్తిగత వికాసం, వ్యక్తిత్వం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అనేక విషయాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

డెంకాడ : పినతాడివాడ నుంచి వెదుళ్లవలస వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి ఎరకయ్య చెరువు దగ్గర 2016 సంవత్సరంలో పడి వర్షాలకు కల్వర్టు కూలినది. కల్వర్టు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామి నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కల్వర్టుకు రూ.16లక్షల ఆర్‌అండ్‌బీ నిధులతో నిర్మించడం జరుగుతుందన్నారు. జడ్పీటీసీ అప్పలనారాయణ, పినతాడివాడ సర్పంచ్ భాస్కరరావు, తహసీల్దార్ పెంటయ్య, ఎంపీటీసీ ఆదిబాబు, ఆర్‌అండ్‌బీ జేఈ మీనాపట్నాయక్, జార్జీ వెస్లీ పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న దృశ్యం

ప్రజల్లోకి చంద్రన్న బీమా

డెంకాడ : చంద్రన్న బీమా పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం బీమా పథకం లబ్ధిదార్లకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ చేపట్టారు. చెక్కులను డెంకాడ గజ్జి అప్పన్న రూ.25వేలు, డోల రాములమ్మ రూ.37 వేలు, అక్కివరం నారు రమణ రూ.25వేలు, అదే విధంగా గుణుపూరు పేట, చింతలవలస, జొన్నాడ గ్రామాల లబ్ధిదార్లు అందజేశారు.

జగన్‌కు మతిభ్రమించింది

● ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం

విజయనగరం టౌన్: ప్రతిపక్షనేత జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రిపై అవాకులు చెవాకులు పేలుతున్నారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. శనివారం దుప్పాడలోని టీడీపీ శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమని తెలిపారు. జగన్ అధికారానికి దూరంగా ఉండడం వల్ల ఏం మాట్లాడుతున్నా తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇటువంటి వ్యక్తిని ఎందుకు ఎన్నుకున్నామని, పులివెందుల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. జగన్ అహంకారానికి నిదర్శనమని, ప్రతిపక్ష నేతగా అనర్హుడన్నారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న జగన్‌కు జైలేగతన్నారు. టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ కార్యక్రమాల ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ కాపులకు మాజీ మంత్రి ముద్రగడ ఏమి చేశారో చెప్పాలన్నారు. కాపులకు ఎవరి హయాంలో ఏమి జరిగిందో? చెప్పేందుకు టీడీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడండి

డెంకాడ : గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు దృష్టిసారించాలని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ చంద్రశేఖరరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అన్ని శాఖల అధికారుల సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితి నెలకొనడంతో రైతులు ఆశించినంతగా వ్యవసాయంపై దృష్టి పెట్టలేదన్నారు. దీంతో దిక్కు తోచనిస్థితిలో రైతులు ఉన్నారన్నారు. తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అప్పలనారాయణ, ఎంపీడీవో జి.నిర్మలాదేవి, తహసీల్దార్ పెంటయ్య, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలో వనం మనం

రాజాపులోవ(భోగాపురం): మండలం రాజాపులోవ పాఠశాలలో వనం మనం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కాళీ ప్రాంతంలో మొక్కలను నాటారు. ప్రతీ ఒక్కరు తప్పని సరిగా మొక్కలు నాటాలని ఎంపిడివో పద్మజ సూచించారు.

ప్రమాదాల నియంత్రణకు సహకరించండి



మాట్లాడుతున్న ఎస్‌ఐ ఉపేంద్రరావు

నెల్లిమర్ల : ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నెల్లిమర్ల ఎస్‌ఐ హెచ్.ఉపేంద్రరావు అన్నారు. మండలంలోని సతివాడలో ఆ గ్రామానికి చెందిన దుకాణాల యజమానులు, వ్యాపారులతో శనివారం ఎస్‌ఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రధానంగా సతివాడ కూడలి వ్యాపార కేంద్రంగా మారిందన్నారు. దుకాణాల యజమానులు తమ దుకాణాలకు వచ్చే కొనుగోలు దారుల వాహనాలు రోడ్లపై ఉంచకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సతివాడ కూడలిలో మెయిన్ రోడ్డుపై సీసీ టివిల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. దొంగతనాలు, ప్రమాదాల కేసుల్లో విచారణకు సిసిటీవీలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. రోడ్లపై పరిమితి వేగంతోనే వాహనాలను నడపాలని సూచించారు. ప్రధానంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికుల సంఖ్యను తగ్గించాలని, మద్యం నడిపి వాహనం నడపరాదని సూచించారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సు లేని కళాశాల విద్యార్థులు సైతం రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలను నడుపుతున్నారని, వీరిని నియంత్రించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపైనే ఉందని ఎస్‌ఐ ఉపేంద్రరావు సూచించారు. సమావేశంలో దుకాణాల యజమానులతో పాటు ఆటో డ్రైవర్లు, స్థానికులు పాల్గొన్నారు.

'ఇంటి ముందు మొక్కలు నాటండి'

నెల్లిమర్ల : నెల్లిమర్ల నగర పంచాయతీలో ప్రతి ఇంటి వద్ద ఒక మొక్కను నాటేందుకు యజమానులు ముందుకు రావాలని నగర పంచాయతీ కమిషనర్ టి.జయరామ్ సూచించారు, స్థానిక అలబాన వీధిలో కమిషనర్ జయరామ్ శనివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పాఠశాలల వద్ద మొక్కలు నాటేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే ఇళ్ల వద్ద, పొలాల్లోనూ మొక్కలు నాటేందుకు సంబంధిత యజమానులు ముందుకు రావాలన్నారు అటవీ శాఖ ద్వారా రైతులకు, గృహ యజమానులకు మొక్కలను ఉచితంగానే పంపిణీ చేస్తున్నారన్నారు నెల్లిమర్ల నగర పంచాయతీలో పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చిన్న కృష్ణ, కార్యాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాతో బడుగులకు ఆసరా

నెల్లిమర్ల : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన చంద్రన్న బీమా పథకం కేవలం 15 రూపాయలతోనే 2 లక్షల రూపాయిల బీమా లభిస్తున్నదని మండల పరిషత్ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. మండలంలోని ఏడు కుటుంబాలకు చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన చెక్కుల పంపిణీని శనివారం చేపట్టారు. స్థానిక మండప పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు చెక్కులను ఎంపీపీ వనజాక్షి అందజేశారు. ఒక్కో కుటుంబానికి తుదిచెల్లింపుగా చెరో 25 వేల రూపాయల వంతున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి ఈ బీమా ఆసరాగా నిలుస్తున్నదనిఅన్నారు. చంద్రన్న బీమా పథకం ఆర్థిక ఆసరా ఇస్తున్నదన్నారు

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	గౌతమ్‌నంద

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	నక్షత్రం


కళాశాల ఆవరణ శుభ్రం చేస్తున్న విద్యార్థులు

వివేకానంద విద్యా సంస్థల్లో స్వచ్ఛపక్వాడ

శృంగవరపుకోట : ఎస్.కోటలోని శ్రీవివేకానంద విద్యా సంస్థల్లో శనివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛపక్వాడ నిర్వహించారు. కళాశాలలోని పిచ్చిమొక్కలను తొలగించి ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు డి.శ్రీనివాసరావు, వి.సన్యాసినాయుడు, జి.సత్తిబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కరరావు పాల్గొన్నారు.

ఎస్.కోట సీహెచ్‌సీలో సేవలపై ఎమ్మెల్యే ఆరా

- నీటి శుద్ధి యంత్రం ప్రారంభం
- మొక్కలను నాటిన లలితకుమారి

శృంగవరపుకోట : ఎస్.కోట సామాజిక ఆసుపత్రిలో అందుతున్న సేవలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నీటి శుద్ధి యంత్రాలను ప్రారంభించేందుకు వచ్చిన ఆమె తొలుత ఓపీ వార్డుల్లోని రోగులను పరామర్శించారు. సేవలపై ఆరా తీశారు. విశాఖ జిల్లా అనంతగిరి మండలం కోనాపురానికి చెందిన గిరిజన బాలింత పుణ్యవతికి మెరుగైన వైద్య సాయం అందించాలని వైద్యులు ఆర్.త్రినాథరావు, ఆర్.దిలీప్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం రెండు నీటి శుద్ధి యంత్రాలను ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆసుపత్రి ఆవరణలోని హోమియోపతి వైద్యశాలను సందర్శించారు. ఇక్కడకు వస్తున్న రోగుల సంఖ్యను తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు. ఆమె వెంట ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామలక్ష్మి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కనిశెట్టి ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, సర్పంచ్ అంబటి లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, నాయకులు రాయవరపు చంద్రశేఖర్, కొణదం మల్లేశ్వరరావు పాల్గొన్నారు.


ఎస్.కోట సీహెచ్‌సీలో గిరిజన బాలింతను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

చంద్రన్న బీమా పేదలకు వరం..

వేపాడ/ఎల్.కోట : చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. 59 కుటుంబాలకు శనివారం ఆమె ... వెలుగు సంస్థ సమకూర్చిన బీమా సొమ్మును ఎల్.కోటలో అందజేశారు. వీలుపర్తి, బంగారయ్యపేట గ్రామాల్లో శనివారం మృతిచెందిన ఉల్లి పైడిరాజు, గూనపాటి దేముడు కుటుంబాలకు తక్షణసాయం రూ.5,000 అందించినట్టు ఏపీఎం వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు శానాపతి తాతారావు, గుమ్మడి భారతి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.


చంద్రన్నబీమా సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే

ఉత్సాహంగా పంద్రాగస్టు ఆటల పోటీలు


ధర్మవరంలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం

శృంగవరపుకోట రూరల్: ధర్మవరం ఉన్నత పాఠశాలలో పీఈటీ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం పంద్రాగస్టు ఆటల పోటీలను హెచ్ఎం లక్ష్మి ప్రారంభించారు. బాలికలకు కబడ్డీ, బాలురకు కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.

సమస్యల పరిష్కారానికే 'రైతు సేవలో రెవెన్యూ'

శృంగవరపుకోట రూరల్ : రైతుసేవలో రెవెన్యూ శాఖ భూ సమస్యల పరిష్కారం కోసమని తహసీల్దార్ అరుణకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె బొడ్డవర రామాలయంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ సన్యాసినాయుడు, సర్వేయర్ సన్యాసయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.


రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

ఇన్‌స్పైర్ అవార్డుకు తాటిపూడి విద్యార్థినుల ఎంపిక

శృంగవరపుకోట రూరల్ : ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో చక్కటి ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థినులు ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్టు తాటిపూడి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య తెలిపారు. ఎంపికైన వారిలో బి.హారిక, జి.కృష్ణవేణి, డి.విశ్వతేజస్విని ఉన్నారన్నారు. వీరిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభి నందించారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం


అవగాహన కల్పిస్తున్న తాతారావు

కొత్తవలస: అగ్ని ప్రమాదాల విషయంలో పెట్రోల్ బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కొత్తవలస అగ్నిమాపకాధికారి జి.తాతారావు సూచించారు. శనివారం ఆయన చెల్లంనాయుడు పెట్రోల్‌బంక్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణ సామగ్రి దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ విన్యాసాలను చేసి చూపించారు.

టీడీపీది అనవసర రాద్ధాంతం

కొత్తవలస: ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపించి టీడీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని వైసీపీ ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌చార్జి నెక్కల నాయుడుబాబు, మాజీ ఎంపీపీ గొరపల్లి జయప్రకాష్, మండల శాఖ అధ్యక్షుడు మేలాస్త్రి అప్పారావు అన్నారు. శనివారం వారు కొత్తవలసలోని వైసీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. నంద్యాల బహిరంగ సభలో జగన్ చేసిన వ్యాఖ్యలకు టీడీపీ నేతలు వక్రభాష్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో విరోతి కొండలరావు, పీఏల్ నారాయణ పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న వైసీపీ నేతలు

250 మందికి వైద్య సేవలు

వల్లంపూడి (వేపాడ) : వల్లంపూడిలో శనివారం యూత్ ఫర్ సేవ్ సంస్థ సారథ్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 250 మంది రోగులు సేవలు పొందారు. ఎస్.కోటకు చెందిన నారాయణ ఎముకల ఆసుపత్రి వైద్యుడు వేలూరి అచ్యుతరామయ్య రోగులకు పరీక్షలు నిర్వహించి మందులందజేశారు. శిబిరంలో వేపాడ, వల్లంపూడి, దబ్బిరాజుపేట, సీతంపేట, చామలాపల్లి, ఆతవ తదితర గ్రామాల నుంచి రోగులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీలను దత్తత తీసుకున్న అధికారులు

వేపాడ : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మండలంలోని అధికారులు పంచాయతీలను దత్తత తీసుకున్నారని పంచాయతీ విస్తరణాధికారి ధర్మారావు అన్నారు. తాను పాటూరు, ఎంపీడీవో వి.లక్ష్మి ఒబలయ్యపాలెం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పైడిరాజు ముకుందపురం పంచాయతీలను దత్తత తీసుకున్నామన్నారు. కాలువల శుభ్రత, క్లోరినేషన్, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకున్నామన్నారు. సర్పంచ్‌లు సహకరించాలని కోరారు.

51 యూనిట్ల రక్తం సేకరణ


మధు దండావతే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐ రమణమూర్తి తదితరులు

శృంగవరపుకోట : ఎస్.కోట స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోలపర్తి నర్సింగ్‌హోంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. దీనిని ప్రారంభించిన సీఐ బండారు రమణమూర్తి మాట్లాడుతూ సమాజహిత కార్యక్రమాలు స్నేహ సంస్థ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎల్ఐసీ యూనియన్ వ్యవస్థాపకుడు మధు దండావతే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్నేహ అధ్యక్షుడు అట్లూరి శ్రీవెంకటరావు, ఎల్ఐసీ డీవోలు మురళి, మనోహర్, రాజగోపాల్, జగదీష్, కిరణ్, సురేష్, స్నేహ సభ్యులు బుగత వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, పొట్నూరు వరలక్ష్మి, గణేష్, రాము, షఫీ పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా 51 యూనిట్ల రక్తం సేకరించి రక్తనిధికి అందించారు.

గ్యాస్ సబ్సిడీ రద్దుపై నిరసన

శృంగవరపుకోట : గ్యాస్‌పై సబ్సిడీ నెలా, నెలా ఎత్తివేయాలన్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏపీ మహిళా సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం డిమాండ్ చేశారు. శనివారం ఆమె దేవీ బొమ్మ కూడలి వద్ద మహిళలతో వినూత్నంగా నిరసన తెలిపారు. గ్యాస్ బండలను కిందకు పడుకోబెట్టి కట్టెల పొయ్యిపై వంట చేయించారు. అనంతరం మాణిక్యం మాట్లాడుతూ రేషన్ డిపోల ద్వారా కిరోసిన్ రద్దు చేసి, కేంద్రం ఇటువంటి ప్రకటన చేయడం దారుణమన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అదిమూలం పార్వతి, లక్ష్మి, కుమారి, గౌరి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఎస్.కోట దేవీబొమ్మ జంక్షన్‌లో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న మహిళలు

తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యదాయకం


వేపాడలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల ర్యాలీ

వేపాడ : బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యదాయకమని వియ్యంపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెనిసాసుందరి అన్నారు. శనివారం వేపాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా వెనిసా మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి పుష్టికరమైన ఆహారం తీసుకుంటే బిడ్డకు పాలు ఉంటాయన్నారు. అనంతరం వేపాడ-వల్లంపూడిలో భారీ ర్యాలీ నిర్వహించారు. తల్లి పాలు ముద్దు-పట్టు పాలు వద్దు, పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఇవ్వాలంటూ నినదించారు. కార్యక్రమంలో ఎన్‌కే ఆర్ పురం సెక్టార్ సూపర్‌వైజర్ రామకృష్ణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

11న గణపతి ఆలయంలో సహస్ర కుంకుమార్చన

కొత్తవలస: వెంకటశివనగర్‌లోని గణపతి ఆలయంలో ఈనెల 11న సహస్ర కుంకుమార్చన నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణ చేస్తామని చెప్పారు.

కోటిలలితా పారాయణం

తుమ్మికాపల్లి రైల్వేగేటు సమీపంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో ఈనెల 11న కోటి లలితా పారాయణం నిర్వహిస్తున్నట్టు పీఠం వ్యవస్థాపకుడు అంపోలు ఉమామహేశ్వర శర్మ తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

'అమరావతి'కి ప్రభుత్వ గుర్తింపు

కొత్తవలస: తమ విద్యా సంస్థలకు అనుబంధంగా ఉన్న వియ్యంపేటలోని అమరావతి ఇంగ్లీషు మీడియం పాఠశాలకు 10వ తరగతి వరకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని వాగ్దేవి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు కోటిన మహేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------గౌతమ్‌నంద
శ్రీవెంకటేశ్వర ------------------ఫిదా

కొత్తవలస

శ్రీజయ-----------------------ఫిదా
శ్రీరాజా-----------------గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ--------------వాసుకి

జామి

జ్యోతి------------------గౌతమ్‌నంద

డిగ్రీ కళాశాలల్లో విద్యా కార్యాచరణ


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సహదేవుడు

సాలూరు: డిగ్రీ కాలేజీల్లో ఈ విద్యాసంవత్సరం చేపట్టాల్సిన కార్యక్రమాల రూపకల్పనపై శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశం జరిగింది. జిల్లా రిసోర్స్ సెంటర్ అధికారి, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బలగ సహదేవుడు ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు ప్రభుత్వ, మరో ఐదు ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా కాలేజీల్లో కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలని సహదేవుడు కోరారు.

మందుబాబుల ఆగడాలు!

● డిగ్రీ కళాశాల మైదానంలో అసాంఘిక కార్యకలాపాలు

● మద్యం తాగి.. సీసాలు పగుల గొట్టి విధ్వంసం


డిగ్రీ కాలేజీ గ్రౌండ్, రోడ్డులో తాగిపడేసిన మద్యం సీసాలు

సాలూరు: పట్టణంలోని డిగ్రీ కాలేజీ ఆవరణ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. మద్యం తాగేందుకు కొందరు రాత్రి వేళలో డిగ్రీ కాలేజీ మైదానంలోకి చొరబడుతున్నారు. విద్యార్థులు నడిచే రోడ్డుపై మద్యం బాటిళ్లు పగులగొట్టి వేస్తున్నారు.మందుబాబుల ఆగడాలపై విద్యార్థులు, కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

● నూతన అధ్యక్షుడు గొర్లె మాధవరావు


బాధ్యతలు స్వీకరించిన సంఘం నాయకులు

సాలూరు: లారీ ఓనర్లు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లారీ ఓనర్ల సంఘం నూతన అధ్యక్షుడు గొర్లె మాధవరావు అన్నారు. శనివారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడిగా గొర్లె, వైస్ ప్రెసిడెంట్‌గా అక్యాన అప్పారావు, కార్యదర్శిగా ఐ.నారాయణరావు, కోశాధికారి కొనిసి వేణుగోపాల్ (చిన్ని), సహాయ కార్యదర్శి పిన్నింటి వెంకటరమణ, మరో 31 మంది డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గొర్లె మాట్లాడుతూ గతానుభవంతో పాటు లారీ ఓనర్ల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కమిటీ సభ్యులను మాజీ అధ్యక్షుడు కిలారి శ్రీను, లారీ ఓనర్లు అభినందించారు.

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ


చెక్కును అందిస్తున్న కమిషనర్ నాయుడు

సాలూరు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింహాద్రి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు శనివారం చంద్రన్న బీమా చెక్కును మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు అందజేశారు. ప్రభుత్వం మంజూరుచేసి రూ.5లక్షలు ఆన్‌లైన్ ద్వారా మృతుని కుటుంబ సభ్యుల ఖాతాలో జమ కానుందన్నారు. చంద్రన్న బీమా మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను మృతుని తండ్రి ఎస్. నారాయణరావుకు అందించారు. ఈకార్యక్రమంలో టీఎంసీ గోవిందరావు, సీవో పద్మావతి పాల్గొన్నారు.

మక్కువ (సాలూరు రూరల్): చంద్రన్న బీమా ద్వారా సీఎం చంద్రబాబు పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని మక్కువ జన్మభూమి కమిటీ సభ్యుడు పెంట తిరుపతిరావు అన్నారు. శనివారం చంద్రన్న బీమా పరిహార ప్రొసిడింగ్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఎంపీడీవో ఎన్. రామారావు, తీళ్ల పోలినాయుడు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు హ్యాపీ సండే

సాలూరు: పట్టణ ప్రధాన రహదారిలో ఆదివారం ఉదయం హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు శనివారం తెలిపారు. ఆటపాటలతో కూడి నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అంగన్‌వాడీలకు సామగ్రి పంపిణీ


వంట సామగ్రి అందిస్తున్న దృశ్యం

కన్నంపేట (సాలూరు రూరల్): అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్ర భుత్వం మంజూరు చేసిన సామగ్రిని మక్కువ జన్మ భూమి కమిటీ సభ్యుడు పెంట తిరుపతిరావు శనివారం పంపిణీ చేశారు. సీడీపీవో ఉమా భారతి, సర్పంచ్ బలగ రామ కృష్ణ, తీళ్ల పోలినా యుడు, గులిపల్లి సింహచలనాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరుగా నిలవాలి

● ఎమ్మెల్సీ సంధ్యారాణి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ

సాలూరు: పట్టణం అభివృద్ధికి కేరాఫ్‌గా మారాలని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం పట్టణంలోని కోటవీధి, చాకలివీధిలో సీసీ రోడ్డు, కాలువ పనులకు ఎమ్మెల్సీ, చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణం టీడీపీ పాలనలోనే అభివృద్ధి బాట పడుతోందన్నారు. అన్ని వార్డుల్లో ప్రజా సమస్యలు పరిష్కరించి, పట్టణాన్ని అభివృద్ధికి మారుపేరుగా మార్చాలని సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అన్నివార్డులకు అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు పూర్తి చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎంఎం నాయుడు, ఏఈ జాన్సన్, వైస్‌చైర్మన్ కాకి రంగ, కౌన్సిలర్లు అల్లు అప్పయ్యమ్మ, డబ్బి అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఆదర్శంగా తీర్చిదిద్దండి


స్కూల్, పార్కు దత్తత ఇవ్వాలని చైర్‌పర్సన్‌ను కోరుతున్న రోటరీ అధ్యక్షుడు

సాలూరు: పట్టణంలో దత్తత తీసుకున్న పార్కు, పాఠశాల అభివృద్ధి పనులను ఆదర్శనీయంగా జరపాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. హెచ్ఫీ స్కూల్‌లో భాగంగా స్థానిక బంగారమ్మపేట యూపీ స్కూల్, గాంధీపార్కును అభివృద్ధికి తమకు దత్తత ఇవ్వాలని కోరుతూ శనివారం రోటరీక్లబ్ అధ్యక్షుడు జె. కళ్యాణ్ చక్రవర్తి చైర్‌పర్సన్‌కు వినతిపత్రం సమర్పించారు. పురపాలక సంఘంలోని పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని కళ్యాణ్ చైర్‌పర్సన్‌కు వివరించారు. రోటరీ సభ్యులు జి. మాధవరావు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

సాలూరు: కొంకివీధి కళ్యాణమండపంలో శనివారం ఐడీసీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతను గర్భిణిలకు వివరించారు. కౌన్సిలర్ కొంకి ర మణమ్మ, టీడీపీ నేత గొర్లె మాధవరావు, అక్యాన అప్పారావు, పీవో వరలక్ష్మి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

గుట్కా ఖైనీలు విక్రయిస్తే చర్యలు: సీఐ


వ్యాపారులతో మాట్లాడుతున్న సీఐ సంజీవరావు

సాలూరు: ఖైనీ, గుట్కాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు చేపడతామని సీఐ జి. సంజీవరావు హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో పట్టణంలోని వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖైనీ, గుట్కాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ప్రతి షాపు వద్ద ఖైనీ, గుట్కాలు విక్రయం నిషేధం బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. గంజాయి, అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎస్ఐ జ్ఞానప్రసాద్ పాల్గొన్నారు.

భవిష్యత్‌పై ముందుచూపు అవసరం

సాలూరు రూరల్: విద్యార్థులకు భవిష్యత్‌పై విజన్ ఉండాలని సీఐ జి. సంజీవరావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన బొడ్డవలస సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఇందుకు క్రమశిక్షణతో విద్య నభ్యసించాలని సూచించారు. తొలివిడతగా స్వెట్టర్లు వేయించనున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికి పెన్నుల బహుకరించారు. ప్రిన్సిపాల్ నారాయణరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులకు జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

సాలూరు రూరల్: మాతుమూరు యూపీ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రౌతు గోవిందనాయుడు, ఆర్నిపల్లి తిరుపతిరావులను గ్రామస్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎఎంసీ మాజీ వైస్ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కొలికాన రాము, ఉపాధ్యాయులు శీల రామమూర్తి, పైడిరాజు, శారద ఉన్నారు.

మూఢ నమ్మకాలను వీడండి


మాట్లాడుతున్న కోరాపుట్ ఎస్పీ

సాలూరు రూరల్: మూఢనమ్మకాలను వీడాలని ఒడిశాలోని కోరాపుట్ ఎస్పీ వీఆర్ రావు పిలుపునిచ్చారు. శనివారం పొట్టంగి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇటీవల దమన్‌జోడి, పొట్టంగి సమీపంలో చిల్లంగి, చేతబడి పేరిట కొంతమందిని వేధించడం విచారకరమన్నారు. స్వచ్ఛంద సంస్థలు మూఢనమ్మకాలను వ్యతిరేకంగా అవగాహన కల్పించాలన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గత నెల 30న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, శివరాంపురం, రొంపల్లి, బాగువలస, మక్కువ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	జయదేవ్
శ్రీరామ..	దువ్వాడ జగన్నాథం
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

శ్రీక్షేత్రమ్‌లో సహస్రదీపాలంకరణ

దాసన్నపేట: భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి సహస్రదీపాలంకరణ సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనర సింహాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు

ఉచితంగా జంధ్యాల పంపిణీ

విజయనగరం టౌన్: శ్రావణపౌర్ణమిని పురస్కరించుకుని జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కంటోన్మెంట్, బొంకుల దిబ్బ వద్ద ఉచితంగా జంధ్యాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు భరద్వాజ్ చక్రవర్తి, శంబర లక్ష్మీనరసింహ, టి.ప్రకాష్, విశ్వనాథం, పి.సూర్యశేఖర్ పాల్గొన్నారు. అలాగే ఉడా కాలనీ ఫేజ్-3లో ఆదివారం జంధ్యాలను అందజేయనున్నామని గాయిత్రీ బ్రాహ్మణ సంక్షేమ సంఘ అధ్యక్షుడు విజయరామకృష్ణ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కండి



బొడ్డవలసలో చెత్తను తీస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

డెంకాడ: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో యువత భాగస్వాములు కావాలని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఎల్ రాజు పిలుపునిచ్చారు. శనివారం చింతలవలస ఎంజీవీఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బొడ్డవలసలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రోడ్లతో పాటు పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామాలు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. బొడ్డవలస గ్రామాన్ని కళాశాల దత్తత తీసుకుందని తెలిపారు. గ్రామస్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, కల్యాణ్, కె.జె.జె. నాయుడు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, పాల్గొన్నారు.

నేడు ఉచిత సంతాన సాఫల్య ఆరోగ్య శిబిరం



మాట్లాడుతున్న సుధా పద్మశ్రీ

రింగురోడ్డు: సంతానం లేని దంపతుల కోసం సంతాన సాఫల్య మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం పట్టణంలోని సాయి ఎముకల ఆసుపత్రిలో నిర్వహించనున్నామని స్త్రీవ్యాధి, సంతాన సాఫల్య కేంద్రం ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పి.సుధాపద్మశ్రీ అన్నారు. శనివారం పట్టణంలోని మయూరా హోటల్‌లో ఆమె విలేఖరులతో మాట్లాడారు. దంపతుల మధ్య అవగాహన లేకపోవడం, చిన్నచిన్న లోపాల వల్ల సంతానానికి నోచుకోలేకపోతున్నారని తెలిపారు. ఇటువంటి దంపతులకు శిబిరంలో ఉచితంగా కౌన్సెలింగ్ చేస్తామన్నారు. ప్రతినెలా మొదటి ఆదివారం విశాఖ నుంచి వచ్చి సాయి ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సాయి ఎముకుల వైద్య నిపుణులు డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

కొత్తపేటలో తల్లిపాల వారోత్సవాలు

విజయనగరం టౌన్: రెండో వార్డులోని కొత్తపేట సాకేటివీధి స్కూల్‌లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. సీడీపీవో శ్రీదేవి తల్లిపాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మణికేశ్వరీతో పాటు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



జీ ప్లస్ త్రీ ఇళ్లకు కదలిక!

● 2,910మందితో తొలి జాబితా సిద్ధం ● 15లోగా వాటా చెల్లించేందుకు ఏర్పాట్లు

విజయనగరం టౌన్: అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జీ ప్లస్ త్రీ ఇళ్ల ప్రక్రియకు కదలిక వచ్చింది. 2015-16కి సంబంధించి విజయనగరం మున్సిపాలిటీకి 4,510ఇళ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. స్థలం, నిర్మాణం చేసే కంపెనీల ఎంపిక తదితర ప్రక్రియల వల్ల కొంతమేర ఆలస్యమైంది. దరఖాస్తుదారులు కూడా నిరాశకు గురయ్యారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఈప్రక్రియను వేగవంతం చేసింది. విజయనగరం పట్టణంలోని సారిపల్లి, కొండవెలగాడ రోడ్డులోవున్న సోనియానగర్‌లో ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇందుకు గాను ఎపిట్కో సంస్థకు కాంట్రాక్టును అప్పగించారు. గత నెలలోనే సారిపల్లి ప్రాంతంలో విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణలు భూమి పూజ చేశారు. ప్రస్తుతం సారిపల్లిలో భూమి చదును చేసే ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. తొలుత సారిపల్లిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, ఆ తరువాత కొండవెలగాడలోని సోనియానగర్‌లో ఈ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

తొలి జాబితా సిద్ధం

సారిపల్లిలో నిర్మించనున్న ఇళ్లకు సంబంధించి 2,910 మందితో తొలి జాబితా సిద్ధమైంది. వీరంతా ఈనెల 15లోగా తమ వాటాను కమిషనర్, విజయనగరం మున్సిపాలిటీ పేరున చెల్లించాల్సి ఉంటుంది. ఈ గడువును నెలాఖరు వరకూ పొడిగించాలన్న అభిప్రాయం లబ్ధిదారుల నుంచి వ్యక్తమవుతున్నది. 300 చదరపు అడుగులకు దరఖాస్తు చేసేవారు రూ.500లు, 365 అడుగులకు రూ. 50వేలు, 430చదరపు అడుగులకు రూ.లక్ష చెల్లించాల్సి వుంది. రూ.50వేలు, లక్ష రూపాయలను ఒకసారి కాని, నాలుగు సమాన వాయిదాల్లో చెల్లించాల్సివుంటుంది. ఇదీ కాక, ఇంటిని అప్పగించిన తరువాత ప్రతి నెలా నిర్దేశించిన మొత్తాన్ని లబ్ధిదారుడు చెల్లించాల్సి వుంటుంది. ప్రతి లబ్ధిదారుడికి రూ.2.50లక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా అందించనున్నాయి.

అధునాతన టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణం

● ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం టౌన్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నియోజకవర్గంలోని సారిపల్లి, సోనియానగర్‌లో జీప్లస్ త్రీ ఇళ్లు అధునాతన టెక్నాలజీతో నిర్మించనున్నామని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో మున్సిపాలిటీ, ఏపీడిట్కో సంస్థ సంయుక్తంగా పట్టణంలోని జీ ప్లస్ త్రీ కింద ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కేటాయించిందన్నారు. మూడు రకాలుగా ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ విజయనగరం పట్టణంలోని సారిపల్లి, కొండవెలగాడ రోడ్డులోని సోనియానగర్‌లో 2015-16 కింద 4,510 ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. మోనోలిథిక్ కాంక్రీట్ విధానంలో ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇవి 15నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. లబ్ధిదారులు 15లోగా తమ వాటా డబ్బును బ్యాంకు డీడీ రూపంలో నిర్ణయించిన దాని ప్రకారం చెల్లించాలని సూచించారు. సదస్సులో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గీత

నోట్ పుస్తకాల పంపిణీ

దాసన్నపేట: ఫ్రెండ్‌షిప్ డేను పురస్కరించుకుని శనివారం కాటవీధి మున్సిపల్ పాఠశాలలో 85 మంది విద్యార్థులకు యూత్ ఫర్ హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు గణేష్ కుమార్ నోట్‌పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్రులతో కలిసి యూత్ ఫర్ హెల్ప్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సంతోష్, గురజాడ, గుప్త, స్వామి, మురళీ, సురేష్, రాజు, శ్రీను, జీవన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కామాక్షినగర్ మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పుస్తకాలు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిన్నింటి కళావతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సైలాడ త్రినాథ్, క్లబ్ 102 జిల్లా గవర్నర్ ఎర్రినాయుడు, పి.సత్యనారాయణ, డాక్టర్ వి.ఎస్.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

అధిష్టానం నిర్ణయం మేరకే ఎన్నికల పొత్తులు

దాసన్నపేట: అధిష్టానం నిర్ణయం మేరకు వచ్చే ఎన్నికల్లో టీడీపీతో పొత్తులు ఉంటాయని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సభ్యుడు గుండు రఘుబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 ఎన్నికల్లో టీడీపీతో ఎన్నికల పొత్తు ఉండదని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి హోదాలో పాకలపాటి సన్యాశిరాజు పేర్కొన్నట్లు పత్రికల్లో వచ్చిందన్నారు. సన్యాసిరాజు ప్రస్తుతం ఆ హోదాలో లేరని తెలిపారు.

ప్రతి మొక్కకూ జియోట్యాగింగ్

● నెలాఖరులోగా 5వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు ● హౌసింగ్ అర్బన్ డీఈ మోహనరావు

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గంలో ఐదు వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని హౌసింగ్ శాఖ అర్బన్ డీఈ మోహనరావు అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయంలో ఏఈ ప్రసన్నకుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేయనున్నామన్నారు. నెలాఖరులోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. విజయనగరం మండలంలోని 15గ్రామాలు, మున్సిపాలిటీలోని 40వార్డుల్లోని అందరికీ ఇళ్లు పథకం కింద నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రతిఇంటి ముందు రెండు మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నామన్నారు. నాటిన మొక్కలు సంరక్షించే బాధ్యత యజమానులదేనని తెలిపారు. విజయనగరం మున్సిపాలిటీలో నాలుగు వేల మొక్కలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే ఈ మొక్కలు నాటేందుకు వీటీఅగ్రహారం, వైఎస్సార్ నగర్, గాజులరేగ తదితర ప్రాంతాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం సక్రమంగా అమలయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: వశం
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: జబ్ హేరీ మీట్ సెజల్
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతకమణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద



రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

కలెక్టరేట్:పట్టణంలోని తిరుమల ఆసుపత్రి సౌజన్యంతో ఎస్ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం ఉచితంగా రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గాందీబ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్లు కృష్ణంనాయుడు, రామన్, ఆసుపత్రి సాంకేతిక సిబ్బంది సుజాత, అమర్ తదితరులు ఉన్నారు.

చైనా వస్తువులను బహిష్కరించండి

● స్వదేశీ జాగరణమంచ్ కన్వీనర్ నర్సింహం ● తోటపాలెంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ

దాసన్నపేట:చైనా వస్తువులను బహిష్కరించి బలమైన భారత్‌ను నిర్మించాలని స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ జి.ఎస్.ఎ.నర్సింహం పిలుపునిచ్చారు. శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలోని తోటపాలెంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా నర్సింహం మాట్లాడుతూ 1962 యుద్ధం తరువాత భారత్ నుంచి 42700 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించేసిందన్నారు. ప్రస్తుతం మరో 90వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తుందని తెలిపారు. దీన్ని తిప్పికొట్టే సత్తా భారత్‌కు ఉందన్నారు. భారతదేశంలోకి చైనా వస్తువులను దిగుమతి చేసుకోవడాన్ని అడ్డుకుంటే ఆ దేశం ఆర్థికాభివృద్ధిపై దెబ్బకొట్టవచ్చని తెలిపారు. ప్రధాని మోదీ సైతం చైనా వస్తువులు బహిష్కరించాలని పిలుపునిచ్చారన్నారు. ఏబీవీపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గోపాలపాత్రుడు మాట్లాడుతూ భారతదేశంలో తయారైన వస్తువులను వాడాలని కోరారు. చైనాకు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్, జిల్లా కోకన్వీనర్ పి.రాంబాబు, హరీష్, సాయి, రోహిత, సిద్ధూ, రమణ, పవన్, శ్రీను, కాళ్ల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

బాలికలకు నగదు వితరణ

జామి:జామి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద బాలికలకు గ్రామానికి చెందిన పడాల గురువులుతాతా శనివారం నగదు వితరణ చేశారు. గురువులు జామి జెడ్పీ ఉన్నత పాఠశాలపూర్వ విద్యార్థి, ప్రతిఏటా ఐదుగురు పేద బాలికలకు ఒక్కక్కరికి రూ.1000 చొప్పున సహాయం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే విధంగా ఐదుగురు బాలికలకు రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ముత్యం, ఆంగ్లఉపాధ్యాయుడు శ్రీనువాసరావు, పాల్గొన్నారు.

10న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బంద్

జామి: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 10న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రతినిధి గణేష్ అన్నారు. ఈమేరకు బంద్‌కు సంబంధించిన గోడపత్రికను శనివారం భీమసింగి వద్ద గల శ్రీబాలాజీ జూనియర్ డిగ్రీ కళాశాలలో పరిష్కరించారు. ఈబంద్‌కు విద్యార్థులు పూర్తి మద్దతు తెలిపి విజయవంతం చేయాలని గణేష్ చెప్పారు.

గోశాలకు స్థల పరిశీలన

జామి: మండలంలో గోశాల నిర్మాణానికి మండలంలోని అట్టాడ గ్రామంలో చాకిరేవు కొండప్రాంతంలో శనివారం తహశీల్దార్ ఆనందరావు, పశుసంవర్థకశాఖ ఎండి రెడ్డి కృష్ణ, జామి పశువైద్యాధికారి నరేష్‌కుమార్ పరిశీలించారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

జగన్‌ను విమర్శించే హక్కు సుజయ్‌కు లేదు!

● వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త చిన్నశ్రీను

దాసన్నపేట: రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడమా అని వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త చిన్నశ్రీను ఎద్దేవ చేశారు. శనివారం సత్యాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు విలువలు కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్షనేత చేతుల మీదుగా బీఫారం తీసుకుని వైసీపీ తరపున గెలిచింది మర్చిపోయారా అని ప్రశ్నించారు. నంద్యాల బహిరంగ సభ విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఆపార్టీ ప్రజా ప్రతినిధులు బెంబేలెత్తిపోతూ దుర్భాషాలడుతున్నారని విమర్శించారు. ఆస్తులు కాపాడుకోవడం కోసం పార్టీ మారారన్నారు. డీసీసీబీ డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములునాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్దేశపూర్వకంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు పిళ్లా విజయ్‌కుమార్, కె.వి. సూర్యనారాయణరాజు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, జి.రాజేశ్వరరావు, ఎం.ఎల్.ఎన్. రాజు, పతివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ఇసుక రవాణా అడ్డుకోండి

శృంగవరపుకోట రూరల్: చామలాపల్లి పంచాయతీని కొంతమంది భ్రష్టు పట్టిస్తున్నారని మాజీ సర్పంచ్ తొత్తడి సన్యాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కొంతమంది వ్యక్తులు ఊర్లో అమ్మ వారి ఆలయం కడుతున్నామని, పంచాయతీకి ముట్టజెప్పాలని చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం

లక్కవరపుకోట:సాహసం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం చందులూరు జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ ప్రథమ వార్షికోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివాలన్నారు. సంస్థ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి సి.హెచ్.కుర్మారావు, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొందరపాటు నిర్ణయాలతోనే అపార్థాలు

● సైకాలజిస్టు డాక్టర్ సూర్యనారాయణ

దాసన్నపేట: కుటుంబ సభ్యుల మితిమీరిన జోక్యంతోనే భార్యభర్తల మధ్య కలహాలు ఏర్పడుతున్నాయని, దీంతో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయని ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ సూర్యనారాయణ అన్నారు. శనివారం పద్మావతినగర్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కుమారస్వామి ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ భార్యభర్తలు ఒక్కరినొక్కరు అర్థం చేసుకుంటే కాపురాలు కూలిపోవన్నారు. సర్దుబాటుతో జీవనం సాగించాలని అన్నారు. వివాహాలకు ముందే తమ భాగస్వామి గురించి పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తొందరపాటు నిర్ణయాలతో వైవాహిక జీవితాలను అపహాస్యం చేసుకోవద్దని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కుమారస్వామి, సోషల్‌వర్కర్ జగన్నాథ్, మహిళా సైకాలజిస్టు హిమబిందు, డివిసి కౌన్సిలర్ రజనీ, సిబ్బంది పాల్గొన్నారు.

32వ వార్డులో బీజేపీ నాయకుల పర్యటన

దాసన్నపేట: పట్టణంలోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని బీజేపీ ఎస్సీమోర్చా నాయకుడు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పి.సంతోష్‌కుమార్, సత్తి అచ్చిరెడ్డిలు తెలిపారు. శనివారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా 32వ వార్డులోని బొంకులదిబ్బలో పర్యటించారు. బొంకుల దిబ్బనుంచి గూడ్స్ షెడ్ వరకు ఉన్న రోడ్డు మరమ్మతులు చేయాలన స్థానికులు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారం వచ్చిన తరువాత దళితవాడలో అనేక మార్పులు వచ్చాయని, ఇంకా కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ భారతదేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నామన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతి రోజూ వార్డుల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాకాప్రమీళారాణి, షకీల్ చాంద్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అశోక్‌ను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

జగన్‌కు మతిభ్రమించింది

● టీడీపీ శిక్షణ శిబిరంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం

విజయనగరం టౌన్: ప్రతిపక్షనేత జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రిపై అవాకులు చెవాకులు పేలుతున్నారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. శనివారం దుప్పాడలోని టీడీపీ శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమని తెలిపారు. జగన్ అధికారానికి దూరంగా ఉండడం వల్ల ఏం మాట్లాడుతున్నా తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇటువంటి వ్యక్తిని ఎందుకు ఎన్నుకున్నామని, పులివెందుల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. జగన్ అహంకారానికి నిదర్శనమని, ప్రతిపక్ష నేతగా అనర్హుడన్నారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న జగన్‌కు జైలేగతన్నారు. టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ కార్యక్రమాల ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ కాపులకు మాజీ మంత్రి ముద్రగడ ఏమి చేశారో చెప్పాలన్నారు. కాపులకు ఎవరి హయాంలో ఏమి జరిగిందో? చెప్పేందుకు టీడీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌కు వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీడీపీ నాయకులు

విజయనగరం టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై జగన్ విమర్శలను ఖండిస్తున్నామని టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు వేమలి చైతన్యబాబు చెప్పారు. శనివారం పార్టీ కార్యాలయంలో జగన్ వ్యాఖ్యలకు నిరసనగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైతన్యబాబు మాట్లాడుతూ, రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయిలో వున్న వ్యక్తిని జగన్ రోడ్డుమీద చంపాలని పిలుపునివ్వడం తగదన్నారు. ఆయన ఆరోగ్యం బాగున్నట్టు లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇటువంటి ప్రతిపక్ష నేత వుండడం దురదృష్టకరమన్నారు. మానవీయ విలువలు లేని జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో వుండడం అనవసరమని తెలిపారు.

వినతుల పరిష్కారానికే సదస్సులు

శృంగవరపుకోట: రైతుసేవలో రెవెన్యూశాఖ వినతులకు పరిష్కారం చూపుతున్నామని తహసీల్దార్ ఎం.అరుణకుమారి తెలిపారు. శనివారం ఎంపీపీ రెడ్డి వెంకన్న అధ్యక్షతన ఎస్.కోట మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల అధికార యంత్రాంగం శాఖాపరమైన ప్రగతిని వివరించారు. ఇంత వరకు అందిన 290 వినతుల్లో 187 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ఎస్.కోట సామాజిక ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలనందిస్తున్నామని ఇన్ చార్జి వైద్యాధికారి ఆర్.త్రినాథరావు తెలిపారు. ఆరు గ్రామా ల్లో శ్మశానవాటికలను నిర్మిస్తున్నామని, మరో శ్మశానవాటిక నిర్మాణం ప్రతిపాదన ఉందని ఉపాధి హామీ పథకం ఏపీవో బొత్స చినప్పయ్య అన్నారు. కార్యక్రమంలో కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జగదీష్, పంచా యతీరాజ్ శాఖ ఏఈ అప్పారావు, జడ్పీటీసీ సభ్యురాలు సుకూరు రామలక్ష్మి, వైస్ ఎంపీపీ నానాగిరి రమణాజీ, ఎంపీడీవో జె.మన్మథరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ యూనియన్ నిరసన

విజయనగరం టౌన్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ నిరసన కార్యక్రమం చేపట్టింది. శనివారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం స్పందించడం లేదన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీక్షేత్రమ్‌లో సహస్రదీపాలంకరణ

దాసన్న పేట: భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి సహస్రదీపాలంకరణ సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనర సింహాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు

ఉచితంగా జంధ్యాల పంపిణీ

విజయనగరం టౌన్: శ్రావణపౌర్ణమిని పురస్కరించుకుని జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కంటోన్మెంట్, బొంకుల దిబ్బ వద్ద ఉచితంగా జంధ్యాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు భరద్వాజ్ చక్రవర్తి, శంబర లక్ష్మీనరసింహ, టి.ప్రకాష్, విశ్వనాథం, పి.సూర్యశేఖర్ పాల్గొన్నారు. అలాగే ఉడా కాలనీ ఫేజ్-3లో ఆదివారం జంధ్యాలను అందజేయనున్నామని గాయిత్రీ బ్రాహ్మణ సంక్షేమ సంఘ అధ్యక్షుడు విజయరామకృష్ణ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కండి



బొడ్డవలసలో చెత్తను తీస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

డెంకాడ: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో యువత భాగస్వాములు కావాలని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఎల్ రాజు పిలుపునిచ్చారు. శనివారం చింతలవలస ఎంజీవీఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బొడ్డవలసలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రోడ్లతో పాటు పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామాలు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. బొడ్డవలస గ్రామాన్ని కళాశాల దత్తత తీసుకుందని తెలిపారు. గ్రామస్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, కల్యాణ్, కె.జె.జె. నాయుడు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, పాల్గొన్నారు.

నేడు ఉచిత సంతాన సాఫల్య ఆరోగ్య శిబిరం


మాట్లాడుతున్న సుధా పద్మశ్రీ

రింగురోడ్డు: సంతానం లేని దంపతుల కోసం సంతాన సాఫల్య మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం పట్టణంలోని సాయి ఎముకల ఆసుపత్రిలో నిర్వహించనున్నామని స్త్రీవ్యాధి, సంతాన సాఫల్య కేంద్రం ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పి.సుధాపద్మశ్రీ అన్నారు. శనివారం పట్టణంలోని మయూరా హోటల్‌లో ఆమె విలేఖరులతో మాట్లాడారు. దంపతుల మధ్య అవగాహన లేకపోవడం, చిన్నచిన్న లోపాల వల్ల సంతానానికి నోచుకోలేకపోతున్నారని తెలిపారు. ఇటువంటి దంపతులకు శిబిరంలో ఉచితంగా కౌన్సెలింగ్ చేస్తామన్నారు. ప్రతినెలా మొదటి ఆదివారం విశాఖ నుంచి వచ్చి సాయి ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సాయి ఎముకుల వైద్య నిపుణులు డాక్టర్ ఎ.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

కొత్తపేటలో తల్లిపాల వారోత్సవాలు

విజయనగరం టౌన్: రెండో వార్డులోని కొత్తపేట సాకేటివీధి స్కూల్‌లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. సీడీపీవో శ్రీదేవి తల్లిపాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మణికేశ్వరీతో పాటు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



జీ ప్లస్ త్రీ ఇళ్లకు కదలిక!

● 2,910మందితో తొలి జాబితా సిద్ధం ● 15లోగా వాటా చెల్లించేందుకు ఏర్పాట్లు

విజయనగరం టౌన్: అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జీ ప్లస్ త్రీ ఇళ్ల ప్రక్రియకు కదలిక వచ్చింది. 2015-16కి సంబంధించి విజయనగరం మున్సిపాలిటీకి 4,510ఇళ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. స్థలం, నిర్మాణం చేసే కంపెనీల ఎంపిక తదితర ప్రక్రియల వల్ల కొంతమేర ఆలస్యమైంది. దరఖాస్తుదారులు కూడా నిరాశకు గురయ్యారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఈప్రక్రియను వేగవంతం చేసింది. విజయనగరం పట్టణంలోని సారిపల్లి, కొండవెలగాడ రోడ్డులోవున్న సోనియానగర్‌లో ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇందుకు గాను ఎపిట్కో సంస్థకు కాంట్రాక్టును అప్పగించారు. గత నెలలోనే సారిపల్లి ప్రాంతంలో విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణలు భూమి పూజ చేశారు. ప్రస్తుతం సారిపల్లిలో భూమి చదును చేసే ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. తొలుత సారిపల్లిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, ఆ తరువాత కొండవెలగాడలోని సోనియానగర్‌లో ఈ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

తొలి జాబితా సిద్ధం

సారిపల్లిలో నిర్మించనున్న ఇళ్లకు సంబంధించి 2,910 మందితో తొలి జాబితా సిద్ధమైంది. వీరంతా ఈనెల 15లోగా తమ వాటాను కమిషనర్, విజయనగరం మున్సిపాలిటీ పేరున చెల్లించాల్సి ఉంటుంది. ఈ గడువును నెలాఖరు వరకూ పొడిగించాలన్న అభిప్రాయం లబ్ధిదారుల నుంచి వ్యక్తమవుతున్నది. 300 చదరపు అడుగులకు దరఖాస్తు చేసేవారు రూ.500లు, 365 అడుగులకు రూ. 50వేలు, 430చదరపు అడుగులకు రూ.లక్ష చెల్లించాల్సి వుంది. రూ.50వేలు, లక్ష రూపాయలను ఒకసారి కాని, నాలుగు సమాన వాయిదాల్లో చెల్లించాల్సివుంటుంది. ఇదీ కాక, ఇంటిని అప్పగించిన తరువాత ప్రతి నెలా నిర్దేశించిన మొత్తాన్ని లబ్ధిదారుడు చెల్లించాల్సి వుంటుంది. ప్రతి లబ్ధిదారుడికి రూ.2.50లక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా అందించనున్నాయి.

అధునాతన టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణం

● ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం టౌన్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నియోజకవర్గంలోని సారిపల్లి, సోనియానగర్‌లో జీప్లస్ త్రీ ఇళ్లు అధునాతన టెక్నాలజీతో నిర్మించనున్నామని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో మున్సిపాలిటీ, ఏపీడిట్కో సంస్థ సంయుక్తంగా పట్టణంలోని జీ ప్లస్ త్రీ కింద ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కేటాయించిందన్నారు. మూడు రకాలుగా ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ విజయనగరం పట్టణంలోని సారిపల్లి, కొండవెలగాడ రోడ్డులోని సోనియానగర్‌లో 2015-16 కింద 4,510 ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. మోనోలిథిక్ కాంక్రీట్ విధానంలో ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇవి 15నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. లబ్ధిదారులు 15లోగా తమ వాటా డబ్బును బ్యాంకు డీడీ రూపంలో నిర్ణయించిన దాని ప్రకారం చెల్లించాలని సూచించారు. సదస్సులో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గీత

నోట్ పుస్తకాల పంపిణీ

దాసన్న పేట: ఫ్రెండ్‌షిప్ డేను పురస్కరించుకుని శనివారం కాటవీధి మున్సిపల్ పాఠశాలలో 85 మంది విద్యార్థులకు యూత్ ఫర్ హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు గణేష్ కుమార్ నోట్‌పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్రులతో కలిసి యూత్ ఫర్ హెల్ప్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సంతోష్, గురజాడ, గుప్త, స్వామి, మురళీ, సురేష్, రాజు, శ్రీను, జీవన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే కామాక్షినగర్ మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పుస్తకాలు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిన్నింటి కళావతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సైలాడ త్రినాధ్, క్లబ్ 102 జిల్లా గవర్నర్ ఎర్రినాయుడు, పి.సత్యనారాయణ, డాక్టర్ వి.ఎస్.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

అధిష్ఠానం నిర్ణయం మేరకే ఎన్నికల పొత్తులు

దాసన్న పేట: అధిష్ఠానం నిర్ణయం మేరకు వచ్చే ఎన్నికల్లో టీడీపీతో పొత్తులు ఉంటాయని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సభ్యుడు గుండు రఘుబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 ఎన్నికల్లో టీడీపీతో ఎన్నికల పొత్తు ఉండదని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి హోదాలో పాకలపాటి సన్యాశిరాజు పేర్కొన్నట్లు పత్రికల్లో వచ్చిందన్నారు. సన్యాసిరాజు ప్రస్తుతం ఆ హోదాలో లేరని తెలిపారు.

ప్రతి మొక్కకూ జియోట్యాగింగ్

● నెలాఖరులోగా 5వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు ● హౌసింగ్ అర్బన్ డీఈ మోహనరావు

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గంలో ఐదు వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని హౌసింగ్ శాఖ అర్బన్ డీఈ మోహనరావు అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయంలో ఏఈ ప్రసన్నకుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేయనున్నామన్నారు. నెలాఖరులోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. విజయనగరం మండలంలోని 15గ్రామాలు, మున్సిపాలిటీలోని 40వార్డుల్లోని అందరికీ ఇళ్లు పథకం కింద నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రతిఇంటి ముందు రెండు మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నామన్నారు. నాటిన మొక్కలు సంరక్షించే బాధ్యత యజమానులదేనని తెలిపారు. విజయనగరం మున్సిపాలిటీలో నాలుగు వేల మొక్కలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే ఈ మొక్కలు నాటేందుకు వీటీఅగ్రహారం, వైఎస్సార్ నగర్, గాజులరేగ తదితర ప్రాంతాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం సక్రమంగా అమలయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: వశం
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: జబ్ హేరీ మీట్ సెజల్
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: మాయామాల్
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతక మణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద